




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 09 బుధవారం | జులై 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 294

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur








## పాక్‌కు చైనా సాయం

- 100కి పైగా ఉగ్రవాదులను ఏరిన భారత సైన్యం
- పాక్ దాడులకు గట్టిగా ఎదురుదెబ్బ - డ్రోన్లు, క్షిపణుల నాశనం
- చైనా నుంచి పాక్‌కు బలమైన సాంకేతిక మద్దతు
- శాటిలైట్‌లతో భారత ఆర్మీపై నిఘా - డ్రాగన్ దేశ భూమికపై ఆరోపణలు
- జేఎఫ్-17, జే-10సీ ఫైటర్ జెట్‌లతో దాడి - చైనాతో సంబంధం స్పష్టం
- వైరల్ వ్లాగర్లతో భారత్‌పై మానసిక యుద్ధం
- ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ నుంచి చైనా క్షిపణుల కొనుగోలు
- ఇండియన్ ఆర్మీ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ కీలక ఆరోపణలు

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రసంస్థలు, వాటి స్థావరాలపై భారీగా దాడులకు తెగబడింది భారత్. ఏకంగా 100కు పైగా టెర్రరిస్టులను లేపేసింది మన ఆర్మీ. ఆ తర్వాత ప్రతిదాడులకు దిగిన పాకిస్థాన్‌కు వణుకు పుట్టించింది. పాక్ డ్రోన్లు, క్షిపణులను గాల్లోనే కూల్చేసిన భారత బలగాలు.. శత్రుదేశ వైమానిక స్థావరాలు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసేశాయి. తిరిగి మన వైపు చూడాలంటే భయపడేలా చేశాయి. అయితే ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు చైనా సాయం చేయడం చర్చనీయాంశంగా మారింది. డ్రోన్లు, క్షిపణులు, రక్షణ వ్యవస్థ.. ఇలా చాలా విషయాల్లో పాక్‌కు అండగా నిలిచింది చైనా. కానీ ఇందులో తమ పాత్ర లేదంటూ బుకాయిస్తూ వస్తోంది డ్రాగన్ కంట్రీ. అయితే పాక్‌కు చైనా సాయం, ఆపరేషన్ సిందూర్ డ్రాగన్ కంట్రీ పాత్ర గురించి మొత్తం విషయాలను బయటపెట్టింది భారత్.

ఆపరేషన్ సిందూర్‌లో చైనా పాత్రపై పలు ప్రశ్నలు లేవనెత్తారు భారత ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్. పాకిస్థాన్‌కు చాలా విధాలుగా చైనా సాయం అందించిందని ఆయన అన్నారు. రియల్ టైమ్ డేటా, శాటిలైట్ సపోర్ట్‌ను డ్రాగన్ కంట్రీ అందించిందని చెప్పారు. భారత భద్రతా దళాలు ఎక్కడెక్కడ మోహరించాయి, వాళ్ల కదలికలతో పాటు క్షిపణుల సమాచారాన్ని కూడా ఎప్పటికప్పుడూ పాక్‌కు చైనా చేరవేస్తూ వచ్చిందని భారత్ ఆరోపిస్తోంది. ఇండియన్

## బ్రిక్స్ దేశాల ఒకే కరెన్సీ

- సభ్య దేశాల వర్తక, వాణిజ్యాలకు ఒకే కరెన్సీ ఉండాలని నిర్ణయం
- ప్రపంచ ఇంటర్‌బ్యాంక్ చెల్లింపు నెట్‌వర్క్ అయిన స్విఫ్ట్‌కి ప్రత్యామ్నాయ వ్యవస్థ
- ప్రపంచ వాణిజ్యంలో అమెరికన్ డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి మార్గం
- బ్రిక్స్ ఒకే కరెన్సీ భారతదేశానికి కొన్ని ప్రధాన సవాళ్లను కూడా తెచ్చే అవకాశం



2

**బ్రెజిల్-నవభూమి:** రియోడి జనీరోలో జరిగిన 17వ బ్రిక్స్ సమ్మిట్ సరికొత్త ఆలోచనలతో ముగిసింది. ఈ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో హైలెట్ ఏంటంటే, ఒకే కరెన్సీ. ఇది ప్రధానంగా ప్రపంచ ఇంటర్‌బ్యాంక్ చెల్లింపు నెట్‌వర్క్ అయిన స్విఫ్ట్‌కి ప్రత్యామ్నాయ వ్యవస్థను సృష్టిస్తుంది.

బ్రెజిల్‌లో తాజాగా జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో సభ్యదేశాల నేతలు ఒకే కరెన్సీ (చెల్లింపుల వ్యవస్థ)కు సంబంధించి మరో అడుగు ముందుకేశారు. సభ్య దేశాల వర్తక, వాణిజ్యాలకు ఒకే కరెన్సీ ఉండాలనే తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. 2015 లోనే ఈ ఐక్య కరెన్సీకి సంబంధించి మొదటగా ప్రతిపాదించారు. ఈ వ్యవస్థ, బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక లావాదేవీలను మరింత అందుబాటులోకి తీసుకురావడం, వేగంగా, సురక్షితంగా చెల్లింపులు చేయడానికి లక్ష్యంగా ఈ ఆలోచన చేశారు. మరోవైపు, ప్రపంచ వాణిజ్యంలో అమెరికన్ డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి ఇది ఒక మార్గంగా కూడా చెబుతున్నారు. అయితే, ఈ ప్రతిపాదనపై పురోగతి మాత్రం నెమ్మదిగా ఉంది.

కాగా, బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో జరిగిన 17వ బ్రిక్స్ సమ్మిట్ సరికొత్త ఆలోచనలతో ముగిసిందనే చెప్పాలి. ఈ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో హైలెట్ ఏంటంటే, ఒకే కరెన్సీ. బ్రిక్స్ దేశాల నాయకులు ఈ వ్యవస్థను అమలు చేయడంపై ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. ఇది ప్రధానంగా ప్రపంచ ఇంటర్‌బ్యాంక్ చెల్లింపు నెట్‌వర్క్ అయిన స్విఫ్ట్‌కి

### రాష్ట్రానికి చెందిన ఇద్దరికి కేంద్ర చేనేత, జౌళి శాఖ అవార్డులు



2

### సిగాచి ఇండస్ట్రీస్‌లో పేలుడు.. 44కు చేరిన మృతులు



2

### టార్చర్ చేసిన భార్య.. హుస్సేన్ సాగర్ లో దూకి ఆత్మహత్య చేసుకున్న భర్త!



2

### రాజకీయాలు వీడి.. మళ్లీ పాత ఉద్యోగంలోకి రిషి



2

## నీళ్లు బాబుకు.. నిధులు ఢిల్లీకి..

- నియామకాలు తొత్తులకు.. చేసిండు
- రైతు సంక్షేమం గురించి చర్చించేందుకు
- సీఎం ప్రెస్‌క్లబ్‌కు రావాలని కోరితే దిల్లీకి వెళ్లిండు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రైతు సంక్షేమంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమాజీగూడ ప్రెస్ క్లబ్ వద్దకు చేరుకుని విమర్శలతో నిప్పులు చెరిగారు. రైతు సంక్షేమంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమాజీగూడ ప్రెస్ క్లబ్ వద్దకు చేరుకుని విమర్శలతో నిప్పులు చెరిగారు. రైతులకు బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో ఎవరు ఎంత సంక్షేమం చేశారో చర్చ కోసం మంగళవారం ప్రెస్ క్లబ్‌కు రావాలంటూ రేవంత్‌ను కోరితే ఆయన ఢిల్లీకి పోయారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్, దానికిముందు పార్టీ కార్యాలయం బీఆర్ఎస్ భవన్ వద్ద కూడా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రెస్ క్లబ్ వద్ద ఉద్రికత్తలు నెలకొనే ప్రమాదం ఉండడంతో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. ప్రెక్ క్లబ్‌కు చేరుకున్నాక.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్న 600 మంది రైతుల ఆత్మశాంతికి బీఆర్ఎస్ నేతలు మౌనం పాటించారు. ఏడాదిన్నరగా సాగుతున్న అరాచక పాలనతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నోటికి వచ్చినట్లుగా 420 హామీలు, వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ.. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అంటూ డైలాగులు కొట్టి ఏడాదిన్నరగా 70 లక్షల మంది రైతులు, కోట్లాది కుటుంబాలను దగా చేసిందని మండిపడ్డారు.

## స్థానిక సమరానికి సై!

- జెంబో కార్యవర్గంతో కాంగ్రెస్ క్యాడర్‌లో ఇనుమడించిన ఉత్సాహం
- క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతంపై దృష్టి
- కష్టపడిన నేతలకు, కార్యకర్తలకు కార్యవర్గంలో చోటు
- దశాబ్దాలుగా కష్టపడిన నాయకులకు పార్టీలో గుర్తింపు
- సామాజిక న్యాయాన్ని పార్టీ పదవుల్లో అమలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పటిష్టమైన వ్యూహం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల జోష్ కనిపిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వానికి బాధ్యతలు అప్పగించి క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయానికి ఆ పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో వైస్-ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, జిల్లా ఇన్‌చార్జ్‌ల నియామకాలతో పార్టీలో కొత్త ఊపు సంతరించుకుంది. ఈ నియామకాలు కేవలం పదవుల భర్తీ కోసం మాత్రమే కాకుండా, పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడిన నాయకులకు గుర్తింపు

### కృష్ణా జలాలకు జలహారతి.. గంగమ్మ తల్లికి సారె

శ్రీశైలం రిజర్వాయర్‌ను సందర్శించిన సీఎం



2

### భారత్‌లో మీడియాపై సెన్సార్‌షిప్



2

'ఎక్స్ ఇండియా' సంచలన ఆరోపణ

## టీటీడీ ఏఈవోపై వేటు

- అన్యమత ప్రార్థనలకు హాజరవుతున్న టీటీడీ ఏఈవో..ఓ భక్తుడి ఫిర్యాదు
- టీటీడీ విజిలెన్స్ అధికారుల విచారణ



**తిరుపతి-నవభూమిబ్యూరో:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఏఈవో రాజశేఖర్ బాబుపై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన అన్యమత ప్రార్థనలకు హాజరవుతున్నాడని టీటీడీ నిర్ధారించింది. ఈ మేరకు రాజశేఖర్ బాబును విధుల నుంచి సస్పెండ్ చేసింది. రాజశేఖర్ బాబు గత కొంతకాలంగా పుత్తూరులో అన్యమత ప్రార్థనలకు హాజరవుతున్న విషయాన్ని ఓ భక్తుడు ఫొటోలు తీసి టీటీడీ దృష్టికి తీసుకువచ్చాడు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న టీటీడీ విజిలెన్స్ విభాగం విచారణ చేపట్టి, రాజశేఖర్ బాబు ప్రతి ఆదివారం నాడు అన్యమత ప్రార్థనా మందిరానికి హాజరవుతున్నట్టు గుర్తించింది. ఇది టీటీడీ నియమావళికి విరుద్ధం కావడంతో, ఆయనపై తాజాగా చర్యలు తీసుకున్నారు.

## కూటమి ఎమ్మెల్యేపై వైసీపీ నేత అనుచిత వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వ్యక్తిగత దూషణలు
- భగ్గుమన్న కూటమి శ్రేణులు
- ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడులు
- మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసిన మహిళలు
- ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలపై సీఎం సీరియస్

2



**నెల్లూరు-నవభూమిబ్యూరో**

కోవూరు నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. టీడీపీ మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. ఆయన వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆరోపిస్తూ మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రసన్నకుమార్ రెడ్డిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలంటూ మహిళా సంఘాల నేతలు నేడు రాష్ట్ర మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఓ పార్టీ సమావేశంలో ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు దిగారు. ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఈ ప్రసంగానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. రాజకీయాల్లో మహిళల పట్ల ఇలాంటి భాష వాడటం దారుణమని, ఇది మొత్తం మహిళా లోకాన్ని అవమానించడమేనని పలువురు మహిళా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఈ ధోరణికి అడ్డుకట్ట వేయాలని కోరుతూ #%YCPInsultsWomen% అనే హ్యాష్‌ట్యాగ్‌తో నెటిజన్లు తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో సోమవారం రాత్రి నెల్లూరులోని సావిత్రి నగర్‌లో ఉన్న ప్రసన్న కుమార్ రెడ్డి నివాసంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇంటి అద్దాలు, ఫర్నీచర్, కారు ధ్వంసమయ్యాయి. దాడి జరిగిన సమయంలో ప్రసన్న కుమార్ రెడ్డి ఇంట్లో లేరు. విషయం తెలుసుకున్న వైసీపీ నేతలు అనిల్ కుమార్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఆయన నివాసాన్ని సందర్శించి దాడిని ఖండించారు. ఈ దాడి వెనుక ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మద్దతుదారుల హస్తం ఉందని, వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని వారు ఆరోపించారు. మాటల యుద్ధంతో మొదలైన ఈ వివాదం దాడుల వరకు వెళ్లడంతో కోవూరులో రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి.

**సీఎం సీరియస్..**

ఇదిలాఉండగా.. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెతో పాటు తెలుగు మహిళలు కూడా నిరసన వ్యక్తం చేయడమే కాకుండా ర్యాలీగా వెళ్లి కొవ్వూరు పోలీసుల స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన

## మహిళలకు ఉచిత బస్సు విధి విధానాలు ఖరారు?

- నేడు ఏపీ మంత్రివర్గ భేటీ
- వేగం పుంజుకోనున్న అమరావతి నిర్మాణాలు
- నిర్ణీత గడువులోగా ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి
- సీఆర్డీఏ ఆమోదించిన తీర్మానాలు మంత్రివర్గం ముందుకు చర్చకు




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రాజధాని అమరావతిపై నిర్మాణ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రం లో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ముందడుగు వేయబోతోంది. నిర్మాణాలకు శ్రీకారం చుట్టబోతోంది. అమరావతిలో నిర్మాణాలు పునః ప్రారంభానికి నోచుకున్న నేపథ్యంలో.. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోగా ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకుని రావాలని భావిస్తోంది. దీనికి అనుగుణంగా అన్ని రకాల చర్యలు చేపట్టింది. ఈ పరిస్థితుల మధ్య బుధవారం రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. దీనికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించనున్నారు. రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి ఇటీవలే సీఆర్డీఏ ఆమోదించిన తీర్మానాలు మంత్రివర్గం ముందుకు చర్చకు రానున్నాయి. వాటిని మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడానికి అవసరమైన మార్గదర్శకాలు, విధి విధానాలపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏ జిల్లాకు చెందిన వాళ్లు ఆ జిల్లా పరిధిలో మాత్రమే ఉచితంగా ప్రయాణించేలా ఈ విధి విధానాలు ఉంటాయని సమాచారం. రాజధాని పరిధిలోని అమరావతి- 4, తుళ్లూరు మండలం పరిధిలోకి వచ్చే 3 గ్రామాల్లో అదనంగా 20,494 ఎకరాల మేర భూ సమీకరించాలని సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో నిర్ణయించిన విషయం తెలిసిందే.

# రాజకీయాలు వీడి.. మళ్లీ పాత ఉద్యోగంలోకి రిషి సునాక్!

నవ వార్త





**లండన్-నవభూమి:**బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ తన రాజకీయ జీవితానికి తాత్కాలికంగా విరామం పలికి, తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన పాత సంస్థ గూటికే తిరిగి చేరుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ అయిన గోల్డ్‌మన్ శాక్స్‌లో ఆయన సీనియర్ సలహాదారుగా నియమితులయ్యారు. 2024 జులైలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఘోర పరాజయం తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.
రిషి సునాక్ తన కెరీర్‌ను 2001లో ఇదే గోల్డ్‌మన్ శాక్స్‌లో ఒక జూనియర్ అనలిస్ట్‌గా ప్రారంభించారు. సుమారు రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ అదే సంస్థలో ఉన్నతస్థాయి బాధ్యతలు చేపట్టడం గమనార్హం. ఈ కొత్త పాత్రలో భాగంగా ఆయన అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక అంశాలపై సంస్థకు, దాని ఖాతాదారులకు వ్యూహాత్మక సలహాలు అందిస్తారు. ఈ నియామకంపై గోల్డ్‌మన్ శాక్స్ సీఈఓ డేవిడ్ సోలమన్ స్పందిస్తూ, "రిషిని మళ్లీ మా సంస్థలోకి ఆహ్వానిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఆయన అనుభవం మా ఖాతాదారులకు, సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుంది" అని ఫైనాన్షియల్ టైమ్స్‌కు తెలిపారు. 2024 ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రధాని పదవికి, పార్టీ నాయకత్వానికి రాజీనామా చేసిన సునాక్, అప్పటి నుంచి పెద్దగా ప్రజల్లోకి రాలేదు. ప్రస్తుతం రిచ్‌మండ్ ఎంపీగా కొనసాగుతున్నప్పటికీ, క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. భారత ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి అల్లుడైన సునాక్, ఈ పదవి ద్వారా తనకు అందే వేతనాన్ని పూర్తిగా తన చారిటీ సంస్థ అయిన 'రిచ్‌మండ్ ప్రాజెక్ట్'కే విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించడం విశేషం.

## రాష్ట్రానికి చెందిన ఇద్దరికి కేంద్ర చేనేత, జౌళి శాఖ అవార్డులు



**హైదరాబాద్-నవభూమి:**కేంద్ర చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జాతీయ చేనేత పురస్కారం -2024 కి తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత కార్మికులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 19 మంది చేనేత కార్మికులు ఎంపిక కాగా, అందులో తెలంగాణ నుంచి ఇద్దరికి పురస్కారాలు దక్కడం గర్వకారణమని మంత్రి అన్నారు.యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మదకు చేనేత వస్త్రాల మార్కెటింగ్ విభాగంలో 8 కోట్ల టర్నోవర్ చేసినందుకు.. సహజ సిద్ధ రంగులను ఉపయోగించి జీఐ ట్యాగ్ పొందిన తేలియా రుమాల్ డిజైన్‌తో పట్టుచీరను నేసిన గూడ పవన్‌కు జాతీయ చేనేత అవార్డుకు ఎంపికై చేనేత రంగంలో ఆదర్శంగా నిలిచారని మంత్రి తెలిపారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని.. అందులోభాగంగానే ఇటీవల చేనేత కార్మికుల కోసం రుణమాఫీ ప్రకటించి, 33 కోట్లు మంజూరు చేశామన్నారు. తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరగడం కోసం ప్రత్యేక లేబుల్‌ను ఏర్పాటు చేశామన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## సిగాచి ఇండస్ట్రీస్‌లో పేలుడు.. 44కు చేరిన మృతులు



**హైదరాబాద్-నవభూమి:** పాశమైలారం సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. వారం రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బీరంగూడ పనేషియా దవాఖానలో చికిత్స పొందుతున్న అఖిలేష్ అనే కార్మికుడు మంగళవారం ఉదయం మరణించారు. దీంతో మృతుల సంఖ్య 44కు చేరింది. మరోవైపు ధృవ హాస్పిటల్‌లో ఇప్పటివరకు నలుగురు కార్మికులు చనిపోయారు. కాగా, వివిధ దవాఖానల్లో 16 మంది కార్మికులు చికిత్స పొందుతున్నారు. మరో 8 మంది కార్మికుల జాడ ఇంకా తేలలేదు.జస్టిన్ ఒక్కసారి కనిపించిపోరా అంటూ అతడి తండ్రి రాందాస్ విలపిస్తున్నాడు. కుమారుడి జ్ఞాపకాలతో వారం రోజులుగా ఏడుస్తూనే ఉన్నాడు. మీరిచ్చే నష్టపరిహారం వద్దు.. నా జస్టిన్‌ను నాకివ్వండి అంటూ అధికారులను కోరుతున్నాడు. అతడి ఆవేదనను అర్థం చేసుకున్న అధికారులు ఓదార్చి పంపిస్తున్నారు తప్పా జస్టిన్‌ను మాత్రం వెతికి తేలేకపోతున్నారు. డ్యూటీ దొరికింది నాన్న అంటూ బండ్లగూడ నుంచి సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచికి వచ్చిన జస్టిన్ కేవలం రెండు రోజులు మాత్రమే విధులకు హాజరయ్యాడు. శనివారం డ్యూటీ చేశాడు, ఆదివారం సెలవు, సోమవారం విధులకు వచ్చి సిగాచిలో జరిగిన పేలుడులో గల్లంతయ్యాడు. అందరితో కలగొలుపుగా ఉంటూ ప్రేమాభిమానాలు చాటే జస్టిన్ కనిపించకపోవడంతో అతడి బంధువులతో పాటు మిత్రులు కూడా 50-60 మంది హెల్ప్‌డెస్క్ వద్ద పడిగాపులు పడుతున్నారు.

## ఫిష్ వెంకట్ కి ఆర్థికసాయం అందించిన హీరో విష్వక్సేన్




**హైదరాబాద్-నవభూమి:**ప్రముఖ నటుడు, కమెడియన్ ఫిష్ వెంకట్ తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆయన ఆరోగ్యం విషమించడంతో, బోడుప్పల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ కష్టకాలంలో యువ హీరో విష్వక్ సేన్ స్పందించి, ఆయన కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు.గత కొన్నేళ్లుగా ఫిష్ వెంకట్ డయాలసిస్‌పైనే ఆధారపడి జీవిస్తున్నారని, ప్రస్తుతం ఆయన రెండు కిడ్నీలు పూర్తిగా పనిచేయడం లేదని ఆయన కుమార్తె స్రవంతి తెలిపారు. వైద్యులు అత్యవసరంగా కిడ్నీ మార్పిడి చేయాలని సూచించారని, అయితే దాత కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ చికిత్సకు అయ్యే ఖర్చు తమకు భారంగా మారిందని, ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, ప్రభాస్ సాయం చేస్తున్నారంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదని వెంకట్ కుటుంబం స్పష్టం చేసింది. ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, ఈ విషయం తెలిస్తే ప్రభాస్ తప్పకుండా సాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమ పెద్దలు ముందుకొచ్చి తమను ఆదుకోవాలని వారు కన్నీటితో విజ్ఞప్తి చేస్తున్నారు.

## టార్చర్ చేసిన భార్య.. హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్న భర్త!

**హైదరాబాద్-నవభూమి:** జంబలకిడిపంబ సినిమా లాగా సీన్ రివర్స్ అయింది. మగవాళ్ళు ఆడవాళ్ళని హింసించడం పోయి, ఆడవాళ్లు మగవాళ్ళని హింసించే రోజులు వచ్చాయి. ఒకప్పుడు మగవాళ్ళ వేధింపులు తట్టుకోలేక ఆడవాళ్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కానీ ఇప్పుడు ఆడవాళ్ళ వేధింపులు తట్టుకోలేక మగవాళ్ళు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు, మగవాళ్ళ పైన దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. భార్య వేధింపులు.. హుస్సేన్ సాగర్‌లో దూకి భర్త సూసైడ్ తాజాగా భార్య వేధింపులకు మరొక నవ వరుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెళ్లి చేసుకుని పెట్టమని రెండు నెలలైనా గడవకముందే హుస్సేన్ సాగర్ లోకి దూకి సూసైడ్ చేసుకున్నాడు. హైదరాబాద్లోని లేక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన తాలూకా వివరాలకు వెళితే, "అరుణాచలానికి ప్రత్యేక రైళ్లు- ఏపీలో హాల్ట్ స్టేషన్లు.. " అనారోగ్యాన్ని దాచి పెట్టి వివాహం.. ఆపై గొడవ మృతుని బంధువులు చెప్పిన వివరాల ప్రకారం సంతోష్ అనే యువకుడు మే నెల 9వ తేదీన రామంతపూర్ కు చెందిన శారద అనే యువతని వివాహం చేసుకున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న శారదను, ఆ విషయం చెప్పకుండానే ఆమె కుటుంబ సభ్యులు సంతోష్ కిచ్చి వివాహం చేశారు. ఇక సంతోష్ ఇంటికి వచ్చిన దగ్గరనుంచి ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండడం గమనించి కుటుంబసభ్యులు శారద కుటుంబాన్ని నిలదీశారు. భార్యాభర్తల మధ్య గొడవలు, భర్తకు వేధింపులు ఇక అప్పటినుండి సంతోష్ కు శారద, ఆమె మేనమామలు, ఆమె కుటుంబ సభ్యుల నుంచి వేధింపులు మొదలయ్యాయి. మానసికంగా సంతోష్ వేధించడం మొదలుపెట్టిన వారు చేస్తున్న టార్చర్ తట్టుకోలేక సంతోష్ సూసైడ్ చేసుకున్నాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## అంబేద్కర్ వర్సిటీలో కొత్త ప్రోగ్రాం.. చదువుతో పాటే నెలనెలా జీతం..




**హైదరాబాద్-నవభూమి:**అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులకు అద్భుతమైన అవకాశాన్ని కల్పించింది. చదువుకుంటూనే ఉద్యోగం చేస్తూ ప్రతి నెలా జీతం (స్టైపెండ్) పొందేందుకు వీలు కల్పించే ఒక వినూత్న కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా.. ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవచ్చు.
హైదరాబాద్‌లోని విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో సోమవారం రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అంబేద్కర్ విశ్వవిద్యాలయం మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి, రాసి ఎగ్జిక్యూటివ్ హెడ్ జేమ్స్ రాఫెల్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. రాసితో ఎంఓయూ కుదుర్చుకున్న మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం తమదేనని తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించడానికి ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని ఆయన వివరించారు.స్టైపెండ్ ఆధారిత అప్రెంటిస్‌షిప్ (ప్రోగ్రాం ) ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ చక్రపాణి కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం, ఉత్సాహవంతులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రోగ్రాంలో చేరడం ద్వారా విద్యార్థులు నెలకు కనీసంగా రూ. 7,000 నుండి గరిష్ఠంగా రూ. 24,000లకు మించి సంపాదించుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు సైతం అర్హులేనని, అలాగే ఈ ప్రోగ్రాంలో చేరేందుకు 18 నుండి 28 ఏళ్ల వయస్సు గలవారు అర్హులని తెలిపారు. త్వరలో విశ్వవిద్యాలయ వెబ్‌పోర్టల్‌లో పూర్తి వివరాలు తెలియజేస్తామని, రాసితో కలిసి ఉమ్మడి ప్రవేశ నోటిఫికేషన్ విడుదల చేస్తామని పేర్కొన్నారు.జేమ్స్ రాఫెల్ మాట్లాడుతూ.. ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి, వారు చదువుతున్నప్పుడే ఆర్థికంగా సాయపడేలా స్టైపెండ్ అందిస్తామని తెలిపారు. ఈ వినూత్న పథకం విద్యార్థులకు విద్యను కొనసాగించడంలో ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వాస్తవ ప్రపంచంలో పని అనుభవాన్ని, అవసరమైన నైపుణ్యాలను పొందడానికి సహాయపడుతుంది. ఇది వారి భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుంది. తెలంగాణలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ కార్యక్రమం ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది.

## 25 ఏళ్లుగా కడుపులోనే పావలా కాయిన్..



**హైదరాబాద్-నవభూమి:**హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో వైద్యులు అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. మూడేళ్ల వయసులో పావలా కాయిన్‌ను మింగిన 28 ఏళ్ల యువతి.. 25 సంవత్సరాల తర్వాత తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ గాంధీ ఆస్పత్రికి చేరుకోవడంతో ఈ సర్జరీ చేశారు. స్కానింగ్‌లో పేగుల్లో రింగ్ లాంటి వస్తువు ఉన్నట్లు గుర్తించిన వైద్యులు, సోమవారం (జులై 7) మూడున్నర గంటల పాటు తీవ్రంగా శ్రమించి ఆమె కడుపులోంచి పావలా కాయిన్‌తో పాటు ఒక స్టోన్‌ను సైతం బయటకు తీశారు.బాధిత యువతి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన బాధిత యువతి మూడేళ్ల వయసులో తల్లి ఇచ్చిన పావలా కాయిన్‌ను మిగింది. ఆడుకుంటూ అనుకోకుండా కాయిన్‌ను మింగేసింది. అప్పట్లో ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో ఇప్పటి వరకు ఆసుపత్రికి వెళ్లలేదు. ఆ కాయిన్ ఆమె జీర్ణ వ్యవస్థలో సురక్షితంగా ఉన్నట్లు భావించారు. అయితే ఇటీవల పోలీస్ ఉద్యోగం సాధించేందుకు ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం వ్యాయామాలు చేస్తుండగా.. కాయిన్ పేగులపై ఒత్తిడి చేయడంతో తీవ్రమైన నొప్పి మొదలైంది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను గాంధీ ఆస్పత్రిలో చేర్చారు. గాంధీ ఆస్పత్రిలోని సర్జరీ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ పూర్ణయ్య ఆధ్వర్యంలో డాక్టర్లు రాజేష్ కొంగర, ఇర్షాద్, అభినవ్ చారిలతో కూడిన బృందం ఈ క్లిష్టమైన సర్జరీని నిర్వహించింది.
డాక్టర్ రాజేష్ కొంగర మాట్లాడుతూ.. కాయిన్, స్టోన్ రెండూ చిన్నపేగు, పెద్దపేగు కలిసే చోట ఇరుక్కుపోవడంతో పేగులు మడతపడి నొప్పి వచ్చిందని అన్నారు. ఇది సాధారణంగా జరిగే విషయం కాదని.. చాలా అరుదైన కేసని అని వివరించారు. ఈ సర్జరీ అత్యంత నైపుణ్యంతో చేయాల్సి వచ్చిందని చెప్పారు. ఆ ప్రాంతంలో పేగులు చాలా సున్నితంగా ఉంటాయని పేర్కొన్నారు. యువతి ప్రస్తుతం కోలుకుంటోందని, వారంలో డిశ్చార్జ్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ సంఘటన ప్రజలకు ఒక హెచ్చరికగా నిలుస్తుంది. చిన్నపిల్లలు ఏమైనా మింగితే వెంటనే వైద్యులను సంప్రదించడం ఎంత ముఖ్యమో ఇది స్పష్టం చేస్తుంది.

## స్థానిక సమరానికి సై!



**(1వపేజీ తరువాయి)**ఇవ్వడం, సామాజిక న్యాయాన్ని పార్టీ పదవుల్లో అమలు చేసి చూపడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి జరిగినట్టు టీపీసీసీ వర్గాలు చెబుతున్నాయి. టీపీసీసీలో కొత్త ఆరంభం గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా సీట్లు పెంచుకున్న కాంగ్రెస్ తదుపరి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృషిసారించింది. అందులో భాగంగా ముందుగా టీపీసీసీ కొత్త కార్యవర్గ కూర్పును ప్రకటించింది. 27 మంది వైస్-ప్రెసిడెంట్లు, 69 మంది జనరల్ సెక్రటరీలతో జంబో కమిటీని ఏఐసీసీ ప్రకటించింది. ఈ నియామకాల్లో సామాజిక న్యాయం ఒక కీలక అంశంగా ఉంది. 70 శాతం మందిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నుంచి ఎంపిక చేసింది. పార్టీలో సీనియర్లతోపాటు యువకులకు కూడా అందలమెక్కించింది. మరోవైపు జూలై 7న ఉమ్మడి జిల్లాల వారీగా 10 మంది నేతలను ఇంచార్జ్‌లుగా నియమించారు. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని సమర్థవంతంగా నడిపించే బాధ్యతను పార్టీ వీరికి అప్పగించింది.
**సామాజిక న్యాయ సమరభేరి కీలక పరిణామం:** ఇక ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా పీఏసీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి, పదవుల భర్తీపై కీలక ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జ్‌ల నియామకం జరిగినట్టు తెలుస్తోంది. ఇక గ్రామ స్థాయి అధ్యక్షులతో జరిగిన సామాజిక న్యాయ సమరభేరి కాంగ్రెస్‌లో కొత్త జోష్ నింపినట్టు తెలుస్తోంది. గతంలో ఎన్నడ లేని విధంగా గ్రామ స్థాయి అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి అని, పార్టీ క్షేత్ర స్థాయి నాయకత్వానికి అధినాయకత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసిన వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత తనదే అని ముఖ్యమంత్రి రేవంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపింది. జూలై 4న జరిగిన సామాజిక న్యాయ సమరభేరి తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులకు కీలక పరిణామంగా నేతలు అభివర్ణిస్తున్నారు.

## భారత్‌లో మీడియాపై సెన్సార్‌షిప్

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత ప్రభుత్వం మీడియా సంస్థల 'ఎక్స్' ఖాతాలను స్తంభింపజేయడం ద్వారా మీడియాపై సెన్సార్‌షిప్‌కు పాల్పడుతోందని ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ఎక్స్ ఆందోళన వ్యక్తం చేసింది. దీన్ని ఎదుర్కొనేందుకు తాము ఇప్పటికే భారతదేశంలో అవకాశమున్న అన్ని చట్టపరమైన మార్గాలను పరిశీలిస్తున్నామని తెలిపింది. ఎక్స్ ఖాతాదారులతో పోలిస్తే తమకు ప్రభుత్వ ఆదేశాలను కోర్టులలో సవాలు చేసే విషయంలో పరిమితులు ఉన్నాయని తెలిపింది. కాబట్టి బాధితులే కోర్టులను ఆశ్రయించాలని పిలుపునిచ్చింది. భారతదేశ సెన్సార్‌షిప్ విధానాలపై కొన్నేళ్లుగా ప్రభుత్వానికి, ఎక్స్‌కు మధ్య వివాదం నడుస్తోంది. ప్రభుత్వ సెన్సార్‌షిప్ విధానాలను సవాలుచేస్తూ ఇప్పటికే ఎక్స్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. దానిపై తీర్పు వెలువడక ముందే తాజాగా ప్రముఖ వార్తాసంస్థ రాయిటర్స్ ఎక్స్ హ్యాండిల్స్ రెండింటిని ఆపేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో మరోసారి వివాదం రాజుకుంది. భారత ప్రభుత్వం విజ్ఞప్తి మేరకే వాటిని ఇక్కడి ప్రజలకు అందుబాటులో లేకుండా ఆపేశామని ఎక్స్ ఇండియా విభాగం ప్రకటించింది. రాయిటర్స్ ఎక్స్ ఖాతాలు జూలై3వ తేదీ సాయంత్రం నుంచి 6తేదీ సోమవారం సాయంత్రం వరకు భారత్‌లో పని చేయలేదు. ఐటీ చట్టం 69(ఎ) నిబంధన కింద 2,355 ఎక్స్ ఖాతాలను గంట సేపట్లో బ్లాక్ చేయాలని భారత ప్రభుత్వం తమను ఆదేశించిందని, అందులో రాయిటర్స్, రాయిటర్స్ వరల్డ్ ఎక్స్ ఖాతాలు కూడా ఉన్నాయని ఎక్స్ తెలిపింది. ప్రభుత్వ ఆదేశంలో ఎలాంటి కారణాలను చూపలేదని చెప్పింది. అయితే, సాంకేతిక కారణాల వల్లే రాయిటర్స్ ఖాతాలు బ్లాక్ అయ్యాయని, వాటిని బ్లాక్ చేసే ఉద్దేశం లేదని, సమస్య పరిష్కారం కోసం ఎక్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని గత ఆదివారం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఎక్స్ ఇండియా విభాగం స్పందించింది. ఇది సాంకేతిక సమస్య కాదని, రాయిటర్స్ రెండు ఖాతాలే కాకుండా వాటితో పాటు మొత్తం 2,355 ఖాతాలను బ్లాక్ చేయమని ఆదేశాలు రావడం వల్లే తాము చేయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చింది. అయితే, ఎక్స్ ఆరోపణలపై భారత ప్రభుత్వం ఖండించింది. జూలై 3న ఎక్స్ ఖాతాలను బ్లాక్ చేయాలని తాము ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని చెప్పింది.

## బ్రిక్స్ దేశాల ఒకే కరెన్సీ

**(1వపేజీ తరువాయి)**ప్రత్యామ్నాయ వ్యవస్థను సృష్టిస్తుంది.ఈ తాజా పరిణామం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుండి టారిఫ్ సుంకాల బెదిరింపుల నుంచే రాజుకున్నట్టు కనిపిస్తోంది. నాయకుల సామూహిక ప్రకటనలో, 'బ్రిక్స్ క్రాస్-బోర్డర్ చెల్లింపుల చొరవపై చర్చను కొనసాగించడానికి, బ్రిక్స్ చెల్లింపుల టాస్క్ ఫోర్స్ సాధ్యమైన మార్గాలను గుర్తించడంలో సాధించిన పురోగతిని మేము సముచితంగా గుర్తించాం' అని ఉంది.కాగా, భారత్ ఇప్పటికే యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా లావాదేవీలు చేసుకునేందుకు అనేక దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలను కూడా కుదుర్చుకుంటున్న సంగతి తెలిసిందే. ఇక, బ్రిక్స్ దేశాలు ఒకే కరెన్సీ వాడడం వల్ల ప్రయోజనాల విషయానికొస్తే, ఇది విదేశీ వాణిజ్యాన్ని సులభతరం చేస్తుంది. చిన్న మధ్యతరహా పరిశ్రమలకు కరెన్సీ మార్పిడి రేటు అనే పెద్ద సమస్య తొలగిపోవడం వల్ల వాణిజ్య వ్యయాలు తగ్గే అవకాశం ఉంటుంది. తద్వారా, చిన్న, మధ్య తరహా సంస్థలు కొత్త మార్కెట్లు కనుగొని తమ వ్యాపారాన్ని విస్తరించుకోవచ్చు.
డాలర్‌పై ఆధారపడ్డాన్ని తగ్గించడం. బ్రిక్స్ ఒకే కరెన్సీ ద్వారా, డాలర్ వినియోగాన్ని తగ్గించి, భారతదేశ విదేశీ మారక నిల్వలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకునే వీలుంటుంది. ఇది భారతదేశానికి బ్రిక్స్ దేశాల్లో ప్రధాన పాత్రను కల్పిస్తుంది. ఈ పరిణామం ఆర్థిక సమన్వయానికి బలాన్నిస్తుంది.
అయితే, బ్రిక్స్ ఒకే కరెన్సీ భారతదేశానికి కొన్ని ప్రధాన సవాళ్లను కూడా తెచ్చే అవకాశం ఉంది. భారత రిజర్వ్ బ్యాంకు ద్రవ్య పరపతి విధానాన్ని ప్రత్యేక ఆర్థిక అవసరాలకు అనుగుణంగా రూపొందిస్తుంది. బ్రిక్స్ ఒకే కరెన్సీ స్వీకరించడంతో భారతదేశం ఆ విధానానికి మారాల్సి రావడం వల్ల, ద్రవ్యోల్బణ నియంత్రణ, ఆర్థిక లక్ష్యాల సాధనలో కొంతమేర సమస్యలు తలెత్తే అవకాశం లేకపోలేదు.అంతేకాదు, భారతదేశ ఆర్థిక వైవిధ్యం బ్రిక్స్ దేశాల మధ్య ఉన్న అసమానతలకు కారణం కావచ్చు. చెప్పాలంటే, చైనా ఆర్థిక వ్యవస్థ భారతదేశానికి అయిదు రెట్లు ఎక్కువ. ఈ తేడాలు బ్రిక్స్ ఒకే కరెన్సీ స్థిరత్వానికి కొంత ఇబ్బందికరంగా మారొచ్చు. యూరో జోన్ సంక్షోభ పాఠాలు బ్రిక్స్ ఒకే కరెన్సీ విషయంలో అప్రమత్తత అవసరమని సూచిస్తాయి. దీంతోపాటు చైనాతో సరిహద్దు వివాదాలు, రష్యాపై ఉన్న అంతర్జాతీయ ఆంక్షలు కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

## నీళ్లు బాబుకు.. నిధులు ఢిల్లీకి..

**(1వపేజీ తరువాయి)**ఎన్నికల ప్రచారంలో బాండ్ పేపర్ రాసిచ్చి గెలిచాక ఒక్క హామీని కూడా నెరవేర్చని రేవంత్.. లేస్తే అరుపులు, కేవలు, బూతులు మాట్లాడతారని విమర్శించారు. రేవంత్ పాలనలో నీళ్లు ఆయన గురువు చంద్రబాబుకు, నిధులు కాంగ్రెస్ అధిష్ఠానం ఉన్న ఢిల్లీకి, నియామకాలు ఆయన తొత్తులకు దక్కాయని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రైతాంగం, యువతకు ఎవరేం చేశారో తేల్చుకుందామని తాను రేవంత్ కు సవాల్ విసిరానని.. బేసిక్ నాలెడ్జ్ లేని సీఎంకు 72 గంటల సమయం ఇచ్చానని, ఎక్కడకు అంటే అక్కడకు వస్తానని చెప్పానని తెలిపారు. రేవంత్ కు రచ్చ చేయడమే వచ్చుని.. చర్చ చేయడం రాదని తేలిందని కేటీఆర్ అన్నారు. సీఎం రాలేకపోతే.. డిప్యూటీ సీఎం, వ్యవసాయ మంత్రి గానీ, ఇతర మంత్రులను కానీ పంపుతారని భావించామని.. కానీ ,ఆయన ఢిల్లీకి పోయిండని చెప్పారు.

## కూటమి ఎమ్మెల్యేపై వైసీపీ నేత అనుచిత వ్యాఖ్యలు

**(1వపేజీ తరువాయి)**వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ఆయనపై తగిన చర్యలు తీసుకోవాల్సిందేనని పోలీసు ఉన్నతాదికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఇక ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, అచ్చెం నాయుడు, సవిత ఇతర మంత్రులు సైతం ప్రసన్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిని, చెల్లిని బయటకు పంపిన జగన్‌ను చూసి ఆ పార్టీ నేతలు ఆదర్శంగా తీసుకొని బూతులు మాట్లాడితే చూస్తూ ఊరుకునేందుకు ఇది జగన్ జమానా కాదని, కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు.


## పాక్‌కు చైనా సాయం

**(1వపేజీ తరువాయి)**మిలిటరీ బేసెస్‌పై నిఘా కోసం ప్రత్యేకంగా 5 శాటిలైట్లను మోహరించిందని చెబుతోంది. భారత వాయు సేన, ఆర్మీ కదలికలను గమనిస్తూ ఫొటోలు, రాడార్ డేటాను పాక్‌కు డ్రాగన్ కంట్రీ చేరవేసిందని ఇండియా అంటోంది.
క్షిపణుల విషయానికొస్తే.. కేజే-500 ఏయిడబ్ల్యూ అండ్ సీ ఎయిర్‌క్రాఫ్ట్‌ను చైనా నుంచి కొనుగోలు చేసినట్లు స్వయంగా పాకిస్థాన్ కన్ఫర్మ్ చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ క్షిపణిని పాక్ కొనుగోలు చేయడంతో భారత్‌పై ఆ దేశాన్ని చైనా మళ్లీ రెచ్చగొడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌పై దాడుల కోసం పాక్ ఉయోగించిన జే10సీ, జేఎఫ్17 ఫైటర్ జెట్స్‌తో పాటు హెచ్‌క్యూ9 ఎల్‌వై80 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్, వింగ్ లూంగ్ డ్రోన్స్, సీఎం401 హైపర్‌సోనిక్ మిసైల్స్ కూడా చైనావేనని భారత్ చెబుతోంది. దీంతో పాటు యుద్ధంలో ఇండియా ఓడిందంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేందుకు, భారత్‌పై విద్వేషాన్ని రెచ్చగొట్టేందుకు పాక్‌కు కావాల్సిన సాయాన్ని చైనీస్ వ్లాగర్స్ అందించారని ఆరోపిస్తోంది.

## కృష్ణా జలాలకు జలహారతి.. గంగమ్మ తల్లికి సారె

**నంద్యాల-నవభూమి:** నదీ జలాలే రాష్ట్రానికి సంపద, అభివృద్ధి అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. నంద్యాల జిల్లా శ్రీశైలంలో మంగళవారం ఆయన పర్యటించారు. శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి కృష్ణా జలాలను దిగువకు విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. 'గోదావరి నుంచి ఏటా సముద్రంలోకి రెండు వేల టీఎంసీలు కలుస్తున్నాయి. అందులో 200 టీఎంసీలు చొప్పున ఏపీ, తెలంగాణ వాడుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలూ సుభిక్షమవుతాయి. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలి. గోదావరి నీరు బనకచర్ల వరకు వస్తే కరువు అనే మాటే ఉండదు. రెండు తెలుగు రాష్ట్రాలూ కరువు కాటకాలకు దూరంగా ఉండాలన్నదే నా తపన" అని తెలిపారు. ముందుగా శ్రీశైల మల్లికార్జున స్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. సాక్షి గణపతిని దర్శించుకున్న అనంతరం... ప్రధాన ఆలయం వద్దకు ముఖ్యమంత్రి రాగానే అధికారులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించి శ్రీశైల మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారులు, అర్చకులు సీఎంను ఘనంగా సత్కరించి, ఆలయ జ్ఞాపికను అందజేశారు. అనంతరం చంద్రబాబు రోడ్డు మార్గం ద్వారా సున్నిపెంట చేరుకున్నారు. అక్కడ జలాశయంలో కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చి, గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. అనంతరం శ్రీశైలం డ్యాం నాలుగు గేట్లను ఎత్తి కృష్ణా జలాలను దిగువన సాగర్‌కు విడుదల చేశారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే తన సంకల్పమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరాన్ని ఇప్పటికే పూర్తి చేసి తెలుగుజాతికి అంకితం చేసేవాళ్లమని తెలిపారు.
శ్రీశైలం గేట్లు ఎత్తిన అనంతరం సీఎం సున్నిపెంటలోని ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు. అక్కడ స్థానికులు, రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రిజర్వాయర్లు ఆధునిక దేవాలయాలని అన్నారు. '2014-19 మధ్య సాగునీటి రంగానికే రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క సీమకే రూ.12,500 కోట్లు ఖర్చు చేశాం. కానీ దురదృష్టవశాత్తు గత ఐదేళ్లు ఒక పార్టీ పాలించింది. దదాని పేరును నా నోటి నుంచి పలికేందుకు కూడా ఇష్టం లేదు. ఐదేళ్లలో కేవలం రూ.2వేల కోట్లు ఖర్చు చేసి సాగునీటి రంగాన్ని నాశనం చేసింది" అని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. 'వ్యవసాయానికి ప్రధానమైన సాగునీటి కోసం ఎంతో కృషి చేస్తున్నాం. నిజానికి జలాలే మన సంపద.. మన అభివృద్ధి. వాటితోనే మన రైతుల కష్టాలు పూర్తిగా తీరతాయి. రూ.3,590 కోట్లతో హంద్రీనీవా విస్తరణ, లైనింగ్ పనులు వేగవంతం చేశాం. గోదావరితో రాయలసీమకు సాగునీరు వస్తోంది. ప్రస్తుతం కృష్ణా డెల్టాకు కూడా గోదావరి ద్వారా నీళ్లు ఇస్తున్నాం. ఈనెల 15లోగా అనంతపురం జిల్లాలోని జీడిపల్లి, పీఏబీఆర్‌తో పాటు ఈనెల 30లోపు కుప్పం, మదనపల్లెకు కూడా నీటిని తీసుకెళ్తాం. రాయలసీమను అన్ని విధాలుగా అభివృద్ధిపరచి ప్రపంచంలో నెంబర్ వన్ వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. హార్టికల్చర్ హబ్‌గాను..ఇండస్ట్రియల్ కారిడార్‌గాను మార్చేస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు. తాను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. "సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎం, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. విభజన తరువాత రెండో సారి సీఎం అయ్యాను. నన్ను బలమైన శక్తిగా మార్చిన తెలుగు ప్రజలకు జీవితాతం కృతజ్ఞుడనై ఉంటాను. 2027నాటికి పోలవరం పూర్తిచేస్తాం. రాయలసీమ అభివృద్ధికి నా వద్ద బ్లూప్రింట్ ఉందన్నారు.

## ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీహార్ సీఎం కీలక ప్రకటన.. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు





**పట్నా-నవభూమి:** బీహార్‌లో ఎన్నికల వేడి మొదలైంది. ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో నితీశ్ కుమార్ వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారం నిలుపుకోవాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక ప్రకటన చేశారు.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామనిప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు.ఇక ఇప్పటికే రాష్ట్రంలోని మహిళలకు సామాజిక పెన్షన్‌ను నితీశ్ ప్రభుత్వం పెంచిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి సర్కారు పెన్షన్ల పెంపు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.400గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.1100 లకు పెంచారు. పెరిగిన పెన్షన్ జూలై నెల నుంచే అమలులోకి వచ్చింది. అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో జూలై 10న పెన్షన్ డబ్బులు పడుతాయని తాను హామీ ఇస్తున్నానని గత నెల సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేస్తూ.. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ప్రకటించారు.



## అర్ధరాత్రి విలయం.. 67 మంది ప్రాణాలు కాపాడిన శునకం



**సిమ్లా-నవభూమి:** భారీ వర్షాలు, విరిగి పడుతున్న కొండచరియలు, ఆకస్మిక వరదలతో హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ అతలాకు తలమవుతోంది. ఈ ప్రకృతి విపత్తులో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఎంతోమంది ప్రజలు ఇళ్లని, అయిన వారిని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ విపత్తు నుంచి 20 కుటుంబాలు ఓ కుక్క అరుపుతో ప్రాణాలతో బయటపడిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే.. ఈ ప్రకృతి విపత్తుకు మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే. జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మండి జిల్లాలోని ధరంపూర్ ప్రాంతంలో గల సియాతి గ్రామంలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ సమయంలో అంతా గాఢ నిద్రలో ఉన్నారు. ఆ సమయంలో ఓ కుక్క ఎన్నడూ లేనివిధంగా విపరీతంగా అరవడం మొదలు పెట్టింది. దీంతో నరేంద్ర అనే వ్యక్తి లేచి బయటకి వచ్చి చూడగా భారీ వర్షానికి తోడు కొండచరియలు విరిగిపడుతుండటాన్ని గమనించారు.దీంతో వెంటనే ఇంటి నుంచి బయటకు వచ్చి గ్రామంలోని వారందరినీ నిద్రలేపారు. సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలంటూ సూచించారు. దాదాపు 20 కుటుంబాలకు చెందిన 67 మంది గ్రామాన్ని వీడి సురక్షిత ప్రాంతానికి వెళ్లారు. ఆ కొద్దిసేపటికే వారి కళ్లముందే గ్రామం మొత్తం శిథిలమైంది. భారీగా కొండచరియలు విరిగిపడి గ్రామంలోని ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. దీంతో వారంతా సమీపంలోని ఓ ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు.'మా ఇంటి రెండో అంతస్తులో నిద్రపోతున్న ఓ కుక్క ఉన్నట్టుండి గట్టిగట్టిగా అరవడం మొదలుపెట్టింది. ఆ అరుపులకు నాకు మెలుకువ వచ్చి బయటకు వచ్చా. అక్కడ గోడకు పగుళ్లు వచ్చి నీరంతా లోపలికి ప్రవేశిస్తోంది. నేను వెంటనే కుక్కను తీసుకుని కిందికు వెళ్లా. ఇంట్లో వాళ్లని, గ్రామస్థులను నిద్రలేపి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోమని చెప్పా. ఇంతలో గ్రామంపైకి కొండచరిలు విరిగిపడ్డాయి. ఇళ్లన్నీ వాటి కింద శిథిలమయ్యాయి' అని నరేంద్ర తమకు ఎదురైన భయానక అనుభవాన్ని మీడియాకు తెలిపారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏఏఐబి ప్రాథమిక నివేదిక



**అహ్మదాబాద్-నవభూమి:** జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో మంగళవారం పౌర విమానయాన శాఖ కు, సంబంధిత ఇతర అథారిటీలకు తన ప్రాథమిక నివేదిక ను అందజేసింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత వర్గాలు వెల్లడించాయి.

తాము ఇప్పటివరకు జరిపిన విచారణ వివరాలను, కనిపెట్టిన అంశాలను ఏఏఐబీ తన ప్రాథమిక నివేదికలో పొందుపర్చినట్లు తెలిసింది. అయితే ఈ నివేదికలో ఏముందనే విషయం ఇంతవరకు బహిర్గతం కాలేదు. ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు వెల్లడించిన ప్రకారం.. ఫ్లైట్ డాటా, సిబ్బంది చర్యలు, వాతావరణ పరిస్థితులు, మెకానికల్ పర్ఫార్మెన్స్ తదితర అంశాలకు సంబంధించిన కీలక పరిశీలనలను నివేదికలో పొందుపర్చినట్లు తెలుస్తోంది.అయితే ప్రమాదంపై ఏఏఐబీ ఇంకా లోతుగా దర్యాప్తు చేయనుంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణం ఏమిటో గుర్తించి, ఇకపై అలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను సూచించేందుకు కృషి చేయనుంది. కాగా గత నెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన తర్వాత సెకన్లలోనే బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 241 మంది ప్రయాణికులతోపాటు హాస్టల్‌లో ఉన్న 38 మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. కేవలం ఒక్క వ్యక్తి మాత్రమే స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు.

## ప్రైవేట్ వీడియోతో బ్లాక్‌మెయిల్.. 3 కోట్లు కోల్పోయిన సీఏ.. ముంబైలో ఆత్మహత్య



**ముంబై-నవభూమి:** ముంబైలోని సాంటాక్రజ్‌లో ఉన్న 32 ఏళ్ల వ్యక్తిని అతని స్నేహితులు బ్లాక్ మెయిల్(చేశారు. ఓ ప్రైవేటు వీడియోతో అతన్ని బెదిరించి .. అతని ఖాతాలో ఉన్న సొమ్మును డ్రా చేసుకున్నారు. ఈ ఘటనతో మానసిక ఆందోళనకు లోనైన రాజ్ లీలా మోరే ఆత్మహత్య చేసుకున్నాడు. అతను చార్టెడ్ అకౌంటెంట్ ఉద్యోగం చేస్తున్నాడు. సీఏ రాజ్ లీలా మృతి పట్ల వకోలా పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాజ్ వద్ద నుంచి మూడు పేజీల సూసైడ్ నోట్ రికవరీ చేశారు.తన ఆత్మహత్యకు రాహుల్ పర్వాని, సాబా ఖురేషి కారణమని రాజ్ నోట్‌లో పేర్కొన్నాడు. కంపెనీ అకౌంట్ నుంచి డబ్బులు చోరీ చేసేలా వత్తిడి చేసినట్లు చెప్పాడు. తన స్వంత సేవింగ్స్‌ను కూడా బ్రేక్ చేసేలా ఆ ఇద్దరూ ప్రవర్తించారని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. బెదిరింపులు, ఆత్మహత్యకు ప్రేరేపణ వంటి అభియోగాలు ఆ ఇద్దరిపై బుక్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. స్టాక్ మార్కెట్‌లో రాజ్ భారీగా ఇన్వెస్ట్ చేసిన విషయాన్ని ఆ ఇద్దరికీ తెలుసు. అతనికి మంచి ఉద్యోగం ఉంది. భారీగా జీతం కూడా వస్తోంది. ప్రైవేటు వీడియోను సర్క్యులేట్ చేస్తానని బెదిరిస్తూ ఆ ఇద్దరూ రాజ్ మోరేను బ్లాక్‌మెయిల్ చేశారు. కంపెనీకి చెందిన అకౌంట్లలో ఉన్న డబ్బును.. తమ పర్సనల్ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేయించారు. రాజ్ వద్ద నుంచి అతని లగ్జరీ కారును కూడా బలవంతంగా తీసుకెళ్లారు.సూసైడ్ నోట్‌లో తన తల్లికి సారీ చెప్పాడతను. మంచి కొడుకగా ఉండలేకపోయినట్లు తెలిపాడు. వచ్చే జన్మలో నా లాంటి కొడుకును నీకు ఇవ్వొద్దు అని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పాడు. పూనం ఆంటీ మా అమ్మను మంచి చూసుకో, వేర్వేరు అకౌంట్లలో పాలసీలు ఉన్నాయని, ఆ డబ్బును అమ్మకు ఇవ్వమని తన నోట్‌లో అతను పేర్కొన్నాడు. తన ఆత్మహత్యకు రాహుల్ పర్వాని, సాబా ఖురేషి కారణమన్నాడు. నిందితులు ఇద్దరు సుమారు మూడు కోట్ల వరకు బాధితుడి నుంచి అక్రమ రీతిలో కాజేసినట్లు పోలీసులు తెలిపారు

# బీజేపీ నేత హత్య కేసులో కీలక పరిణామం.. నిందితుడు ఎన్‌కౌంటర్





**పట్నా-నవభూమి:** నాలుగు రోజుల క్రితం బిహార్‌లో ప్రముఖ వ్యాపారవేత్త, బీజేపీ నాయకుడు గోపాల్ ఖేమ్కా హత్యకు గురయ్యాడు. ఈ సంఘటనతో బిహార్ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. జులై 4న గోపాల్ ఖేమ్కా హెూటల్ నుంచి బయటకు వస్తుండగా దుండుగులు జరిపిన కాల్పుల్లో ఆయన కన్ను మూశారు. మరికొన్ని నెలల్లో బిహార్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ హత్య రాజకీయ దుమారం రేపింది. ఇప్పటికే పోలీసులు ఈ కేసులో కీలక అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఇలా ఉండగా తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గోపాల్ ఖేమ్కా హత్య కేసులో కీలక నిందితుడైన వికాస్ అలియాస్ రాజా పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు.గోపాల్ ఖేమ్కా హత్య కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం.. ఈ కేసుకలో కీలక నిందితుడైన వికాస్ కోసం గాలింపు చర్యలు చేపట్టింది. పట్నాలోని ఒక ప్రాంతంలో పోలీసులు సోదాలు చేస్తుండగా.. నిందితుడు వికాస్ పోలీసులపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు కూడా ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో వికాస్ అక్కడికక్కడే మరణించాడని పోలీసులు తెలిపారు. వికాస్‌కు అక్రమ ఆయుధాల తయారీ, అమ్మకాలతో సంబంధాలున్నా యని పోలీసులు అనుమానిస్తున్నారు.గోపాల్ ఖేమ్కా బిహార్‌లోని పురాతన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఒకటైన మగధ హాస్పిటల్ యజమాని. ఆయనను పట్నాలోని గాంధీ మైదాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణంగా హత్య చేశారు. రాంగులాం చౌక్ పనాష్ హెూటల్ దగ్గర శుక్రవారం రాత్రి 11.40 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఖేమ్కా హెూటల్ నుంచి బయటకు వస్తుండగా దుండగులు అతి దగ్గర నుంచి కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన గోపాల్ అక్కడికక్కడే చనిపోయారు. మూడు సంవత్సరాల క్రితం ఖేమ్కా కుమారుడు కూడా హత్యకు గురయ్యాడు.

ఈ హత్య బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాహుల్ గాంధీ మాట్లాడుతూ నితీశ్ కుమార్ పాలనలో బిహార్ నేరాల రాజధానిగా మారిందంటూ విమర్శలు చేశారు. ఆర్జేడీ చీఫ్ తేజస్వి యాదవ్ కూడా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో వ్యాపారవేత్తలకు, ప్రజలకు రక్షణ లేకుండా పోయింది. హత్యలు, దోపిడీలు సర్వసాధారణంగా మారాయంటూ మండిపడ్డారు. ఇదిలా ఉంటే ఖేమ్కా హత్యకు పాల్పడిన వారిలో ఓ నిందితుడు అతడి అంత్యక్రియలకు హాజరై దొరికిపోయాడు. సీసీటీవీ కెమెరాల్లోని రికార్డైన దృశ్యాల ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించారు. ఇతడు పట్నాలోని పున్‌పున్ ప్రాంతానికి చెందిన రోషన్ కుమార్‌గా గుర్తించారు.

## స్కూల్ వ్యాన్‌ను ఢీకొన్న రైలు.. ఇద్దరు విద్యార్థుల మృతి



**కడలూరు-నవభూమి:** వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు ప్రారంభం అయ్యి సుమారు నెల రోజుల కావొస్తుంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో రోడ్ల మీద స్కూల్ బస్సులు, వ్యాన్లే దర్శనం ఇస్తుంటాయి. ఇక ఈ మధ్య కాలంలో స్కూలుకు వెళ్లి వస్తూ.. ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. నాలుగు రోజుల క్రితం ఏపీలో పాఠశాలకు వెళ్లిన మొదటి రోజే.. స్కూల్ వ్యాన్ కింద పడి ఓ చిన్నారి నలిగిపోయింది. హైదరాబాద్‌లో మరో చోట తల్లితో కలిసి స్కూటీ మీద స్కూల్‌కి వెళ్తున్న చిన్నారి దాని మీద నుంచి కింద పడ్డాడు. ఆ వెనకే వచ్చిన టిప్పర్.. విద్యార్థి మీద నుంచి వెళ్లడంతో కన్ను మూసిన సంగతి తెలిసిందే. ఈ విషాదాలను మరవకముందే.. మరో దారుణం వెలుగు లోకి వచ్చింది. స్కూల్ బస్సును రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు కన్నుమూశారు. ఆ వివరాలు..తమిళనాడులో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కడలూరు జిల్లా చెమ్మంగుప్పంలో మంగళ వారం ఉదయం ఈ దారుణం వెలుగు చూసింది. విద్యార్థులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ స్కూల్ వ్యాన్‌ను రైలు ఢీకొట్టింది. రైలు వెళ్లే సమయానికి గేటు వేయకపోవడంతో ఈ దారుణం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. రైలు వస్తున్న సమాచారం తెలిసి కూడా.. గేటు కీపర్ రైల్వే గేటు మూయకుండానే నిద్రలోకి జారుకున్నాడు.

రైల్వే గేటు మూయలేదు కాబట్టి.. ట్రైన్ రావడం లేదమో అని భావించిన స్కూల్ వ్యాన్ డ్రైవర్ రైలు పట్టాలు దాటే ప్రయత్నంలో ఉన్నాడు. ఇంతలో అనుకోకుండా రైలు వచ్చేసింది. స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టి ఈడ్చుకుపోయింది. దీంతో దారుణం చోటు చేసుకుంది. ఇక గేట్ కీపర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని భావించిన స్థానికులు.. అతడిని చితకబాదారు. ఇక ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రాథమిక నివేదికల ప్రకారం 10 మందికి పైగా విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో స్కూల్ వ్యాన్ నుజ్జునుజ్జయ్యింది.ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన స్థానికులు ఈఘటనపై అధికారులకు సమాచారం అందించారు. యాక్సిడెంట్ గురించి తెలుసుకున్న సహాయక సిబ్బంది.. వెంటనే ఘటన స్థలానికి చేరుకోని గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సహాయక చర్యలు చేపట్టారు. కాగా, ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు.కేసు నమోదు చేసిన పోలీసులు.. రైల్వే గేట్ కీపర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. చిరునవ్వులతో ఇంటి నుంచి బడికి బయలుదేరిన చిన్నారులు.. నిమిషాల వ్యవధిలోనే శవాలుగా మారడంతో తల్లిదండ్రులు గుండెలు పగిలేలా ఏడుస్తున్నారు.

## ఒక్క గోడకు పెయింట్ వేయడానికి 168 మంది కార్మికులు.. బిల్లు రూ.1.07 లక్షలు







**బ్యోహర్-నవభూమి:** మన దగ్గర ప్రభుత్వ వ్యవస్థల్లో ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో.. ప్రభుత్వ ఖజానాను ఎలా లూటీ చేస్తారో కళ్లకు కట్టినట్లు నిరూపించే సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఒక ప్రభుత్వ పాఠశాల గోడకు పెయింట్ వెయ్యడానికి ఏకంగా లక్ష రూపాయలు ఖర్చు చేశారు అధికారులు. మరి అంత ఖరీదైన పెయింట్ వేశారా అంటే కాదు. ఎన్ని లీటర్ల పెయింట్ వేశారంటే కేవలం నాలుగు లీటర్లు మాత్రమే. గోడకు పెయింట్ వేయడం కోసం 168 మంది కార్మికులు, 65 మంది తాపీ మేస్త్రీలు పనిలోకి వచ్చారని తెలిపారు. ఇక మరో పాఠశాలలో కిటికీలు, తలుపులకు రంగు వేయడానికి ఏకంగా రెండు లక్షల రూపాయలుకు పైగా చెల్లించారు. ఇందుకు సంబంధించిన బిల్లులు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ వింత సంఘటన మధ్యప్రదేశ్‌లో వెలుగు చూసింది. రాష్ట్రంలోని బ్యోహర్ జిల్లాలోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో పెయింటింగ్ పనులకు సంబంధించిన బిల్లులు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. సకందీ పాఠశాలలో ఒక గోడకు రంగు వేయడానికి రూ.1.07 లక్షలు, నిపనియా గ్రామంలోని పాఠశాలలో కిటికీలు, తలుపులకు రంగు వేయడానికి రూ.2.3 లక్షలు చెల్లించినట్లు తెలియడంతో దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.సకందీ ప్రభుత్వ పాఠశాలలో గోడకు రంగు వేయడానికి 168 మంది కార్మికులు, 65 మంది తాపీ మేస్త్రీలు పనిచేశారు. దీనికి కేవలం నాలుగు లీటర్ల పెయింట్ మాత్రమే ఉపయోగించారు. కానీ, బిల్లు మాత్రం రూ.1.07 లక్షలు చేశారు. అలానే నిపనియా గ్రామంలోని మరో ప్రభుత్వ పాఠశాలలో 10 కిటికీలు, నాలుగు తలుపులకు రంగు వేయడానికి ఏకంగా 275 మంది కార్మికులు, 150 మంది తాపీ మేస్త్రీలు పని చేశారని అధికారులు బిల్లులు పెట్టారు. ఇందుకు 20 లీటర్ల పెయింట్ వాడారు. దీనికి రూ.2.3 లక్షలు చెల్లించారు.సుధాకర్ కన్‌స్ట్రక్షన్ అనే నిర్మాణ సంస్థ ఈ పనులు చేపట్టింది. బిల్లును 2025 మే 5న క్రియేట్ చేశారు. కానీ, స్కూలు ప్రిన్సిపాల్ మాత్రం నెల రోజుల ముందుగానే, అంటే ఏప్రిల్ వీటిని 4న వెరిఫై చేశారు. బిల్లులకు చట్టపరంగా ఆమోదం పొందాలంటే పనులకు ముందు, తరువాత తీసిన ఫోటోలు జతచేయాలి. కానీ, ఈ రెండు పాఠశాలల బిల్లులకు ఒక్క ఫోటో కూడా జత చేయలేదు. అయినా బిల్లులు ఆమోదం పొందాయి. దీనితో ఈ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ రెండు బిల్లలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పెద్ద ఎత్తున సెటైర్లు వేస్తున్నారు నెటిజనులు. ఇది మ్యాథమెటిక్స్, మ్యాన్‌పవర్ కలిసి సాధించిన అద్భుతం.. దీన్ని చూస్తే మీ కళ్లు బైర్లు కమ్మాల్సిందే. ఒక ప్రభుత్వ పాఠశాల గోడకు పెయింట్ వేయడానికి లక్షల రూపాయలు ఖర్చు చేశారు.. ఇది మన ప్రభుత్వ అధికారులు పని తీరు అంటూ ట్రోల్ చేయసాగారు. ఈ వ్యవహారంపై జిల్లా ఎడ్యుకేషన్ అధికారి ఫూల్ సింగ్ స్పందించారు. దీనిపై విచారణ జరుపుతున్నామని, నిజానిజాలు నిర్ధారణ కాగానే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ఎదురుగా 16 అడుగుల పొడవైన కింగ్ కోబ్రా..

## లేడీ ఫారెస్ట్ ఆఫీసర్ ఏం చేసిందంటే?



**తిరువనంతపురం-నవభూమి:** ఎదురుగా చిన్న పాము పిల్ల కనిపిస్తే భయపడిపోతాం. అలాంటింది ఒకటి రెండు కాదు ఏకంగా 16 అడుగుల పొడవైన భారీ సర్పాన్ని చూస్తే పై ప్రాణాలు పైకే పోతాయి. ఆ ఊహే ఎంతో భయంకరంగా ఉంటుంది. కానీ, ఒక మహిళా ఫారెస్ట్ అధికారిణి ధైర్యంతో అందరినీ ఆశ్చర్యపరిచారు. భారీ సర్పాన్ని ఎంతో ఒడుపుగా పట్టుకుని ఔరా అనిపించారు. కేవలం ఒక స్టిక్, సంచితోనే ఆ పామును పట్టుకుని శెభాష్ అనిపించుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కేరళ రాజధాని తిరువనంతపురంలో జరిగిన ఈ ఘటన ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. రోషిణి అనే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ 18 అడుగుల కింగ్ కోబ్రాను ఎంతో సులువుగా పట్టుకున్నారు. సాధారణంగా పాము కనిపిస్తేనే భయపడిపోతాం. అలాంటిది విషపూరితమైన కింగ్ కోబ్రాను ఆమె ఏమాత్రం భయపడకుండా పట్టుకున్నారు. తిరువనంతపురంలోని పెప్పర ప్రాంతంలో నివాసాల మధ్య ఉన్న కాలువలో స్థానికులు కోబ్రాను చూశారు. వెంటనే వాళ్లు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. పరుథిపల్లి రేంజ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రోషిణి తన బృందం కలిసి అక్కడికి చేరుకున్నారు. ఆమె ఎంతో తెలివిగా పామును పట్టుకున్నారు. ఒక కర్ర సహాయంతో దాన్ని చాకచక్యంగా పట్టుకుని సంచిలో వేశారు. ఈ దృశ్యాన్ని స్థానికులు రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో అది వైరల్ అయింది.చేతిలో వంకరగా ఉన్న స్టిక్, మరోవైపు ఓ పెద్ద బ్యాగ్ ఈ రెండింటితోనే ఆమె కింగ్ కోబ్రాను బంధించారు. ఒక సమయంలో పాము బ్యాగ్‌లో పెట్టే క్రమంలో ఆమె నోటి నుంచి 'ప్లీజ్' అనే పదం వినిపించింది. కోబ్రా మొదటగా తిరగబడుతూ పారిపోయే ప్రయత్నం చేసినా, ఆమె ధైర్యంగా, నెమ్మదిగా దానిని సంచిలోకి దూర్చారు. ఈ మొత్తం ప్రక్రియను ఆమె ఆరు నిమిషాల్లో పూర్తి చేయగలగడం ప్రశంసనీయం. రోషిణి ధైర్యానికి నెటిజన్లు సెల్యూట్ చేస్తున్నారు. గతంలో కూడా రోషిణి 500లకు పైగా పాములను పట్టుకున్నారని తెలిసింది. ఇంత పెద్ద కింగ్ కోబ్రాను ఆమె పట్టుకోవడం ఇదే మొదటిసారి. ఎనిమిదేళ్ల కిందట కేరళ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో రోషిణి చేరారు."ఎదురుగా ఓ చిన్న పాము కన్పిస్తే ఒళ్లంతా చెమటలు పట్టేస్తాయి. భయంతో అక్కడినుంచి పరిగెట్టేస్తాం. అలాంటిది ప్రపంచంలోనే అత్యంత విషపూరితమైన కింగ్ కోబ్రా ఎదురు పడితే.. ఇంకేముంది పైప్రాణాలు పైనే పోతాయ్.. కానీ రోషిణి మాత్రం చాలా ధైర్యంగా వ్యవహరించారు" అని నెటిజన్లు కొనియాడుతున్నారు.

## టేకాఫ్ అయిన కాసేపటికే విమానం అత్యవసర ల్యాండింగ్.. ఎందుకంటే..!




**ఇండోర్-నవభూమి:** మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ లోని దేవీ అహల్యాబాయ్ హెూల్కర్ విమానాశ్రయం నుంచి రాయ్‌పూర్ కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కాసేపటికే తిరిగొచ్చి ల్యాండయ్యింది. మంగళవారం ఉదయం 6.30 గంటలకు విమానం ఇండోర్ నుంచి బయలుదేరింది. ఉదయం 6.54 గంటలకు విమానంలో సాంకేతిక లోపానికి సంకేతంగా అలారమ్ మోగింది.అప్పటికే విమానం సగానికిపైగా ప్రయాణం పూర్తి చేసుకుంది. అయినా పైలట్ ప్రయాణికుల సేఫ్టీ కోసం విమానాన్ని వెనక్కి మళ్లించాడు. తిరిగి ఇండోర్ విమానాశ్రయంలో సేఫ్‌గా ల్యాండ్ చేశాడు. అనంతరం ఇండిగో యాజమాన్యం ఫ్లైట్‌ను రద్దుచేసింది. ప్రయాణికుల టికెట్ చార్జీలను రీఫండ్ చేసింది. అనంతరం ఇండిగో ఇంజినీర్‌లు విమానాన్ని తనిఖీ చేయగా ఏ లోపం లేదని తేలింది. టెక్నికల్ ఇష్యూవల్ల ఫాల్స్ అలారమ్ మోగినట్లు ఇంజినీర్స్ నిర్ధారించారు.

## నిఫా వైరస్ వ్యాప్తితో కేరళలో అలర్ట్.. లక్షణాలు, చికిత్స?




**కోజికోడ్-నవభూమి:** కేరళలో ప్రమాదకర నిఫా వైరస్ తిరిగి ఆందోళన కలిగిస్తున్నది. ఈ వ్యాధి సోకి ఒక టీనేజర్ ఈ నెల 1న కోజీకోడ్‌లోని ఒక ప్రైవేట్ దవాఖానలో మరణించగా, మలప్పురానికి చెందిన 18 ఏండ్ల యువతి, పాలక్కాడ్‌కు చెందిన 39 ఏండ్ల మహిళకు ఈ వైరస్ సోకింది. ఈ వైరస్ వ్యాప్తితో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.

వైరస్ బయపడిన కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో ఆరోగ్య శాఖ నిఘా పెంచింది. దాదాపు 400 మందికిపైగా కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నట్లు గుర్తించింది. వైరస్ ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు చేపట్టింది. కాంటాక్ట్ ట్రేసింగ్, రోగ లక్షణాల గుర్తింపుతోపాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రాంతంలో 26 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఎలా వ్యాపిస్తుంది..దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారినపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ముఖ్యంగా తుంపర్లు, ముక్కు నుంచి, నోటి నుంచి వచ్చే ద్రవాల ద్వారా సోకుతుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఈ వైరస్ కొందరిలో మెదడువాపుకు కారణమవుతుంది. ఒకసారి ఈ వైరస్ ఒంట్లోకి ప్రవేశించాక సాధారణంగా సగటున తొమ్మిది రోజుల్లో లేదా 4 నుంచి 15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి.

వైరస్ సోకిన వారికి జ్వరం, తలనొప్పి, దగ్గు, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉండటం, అలసట లాంటి లక్షణాలు ఉంటాయి. వైరస్ సోకిన వారిలో దాదాపు 75% మంది మరణించే అవకాశముంది. దీనికి ప్రత్యేకమైన చికిత్సగానీ, ఔషధాలుగానీ లేవు. కాబట్టి మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం.

## దలైలామాకు బర్త్‌డే విషెస్ చెప్పిన మోదీ..

### దౌత్యపరమైన నిరసన వ్యక్తం చేసిన చైనా



**న్యూఢిల్లీ-నవభూమి:** టిబెట్‌కు చెందిన ఆధ్యాత్మిక బౌద్ధ మత గురువు దలైలామా ఆదివారం 90వ పుట్టిన రోజు జరుపుకున్న విషయం తెలిసిందే. మెక్‌లియోగంజ్‌లో ఆ వేడుకలు జరిగాయి. ఈ నేపథ్యంలో దలైలామాకు ప్రధాని మోదీ బర్త్‌డే విషెస్ చెప్పారు. అయితే భారత ప్రధాని స్పందన పట్ల డ్రాగన్ దేశం చైనా అసహనం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీ విషస్‌ను ఖండిస్తూ దౌత్యపరమైన నిరసన వ్యక్తం చేసింది. గడిచిన నాలుగు రోజుల్లో టిబెట్ అంశంపై మూడు సార్లు చైనా తన నిరసన వ్యక్తం చేసింది. చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ ఓ ప్రకటన జారీ చేశారు. జిజాంగ్(టిబెట్)తో ఉన్న సున్నితమైన సమస్యల పట్ల భారత్ పూర్తి అవగాహనతో మెలగాలని విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. దలైలామా చైనా వ్యతిరేకి అని, వేర్పాటువాది అని ఆరోపించారు. భారత్ వ్యవహరించిన తీరు పట్ల తమ నిరసన వ్యక్తం చేసినట్లు మావో వెల్లడించారు.దలైలామా ఎంపిక అంశంలో సంప్రదాయ విధానం పాటిస్తామని, ఆ వ్యవస్థలో చైనా జోక్యం అవసరం లేదని ప్రస్తుతం గురువు పేర్కొన్న విషయం తెలిసిందే. దలైలామా వ్యాఖ్యలతో చైనా ఆవేశానికి లోనైంది. భారత్ మాత్రం చైనా వైఖరిని కొట్టిపారేసింది. ఎన్నో ఏళ్ల నుంచి దలైలామాకు తాము బర్త్‌డే విషెస్ చెబుతున్నామని ఇండియా పేర్కొన్నది. ఇదేమీ కొత్త కాదు అని తెలిపింది.

## రహస్య కెమెరాతో.. అనంత పద్మనాభస్వామి ఆలయంలోకి ప్రవేశించేందుకు యత్నించిన భక్తుడు



**తిరువనంతపురం-నవభూమి:** కేరళలోని ప్రఖ్యాత అనంత పద్మనాభస్వామి ఆలయంలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. భద్రత దృష్ట్యా పద్మనాభస్వామి ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా రహస్య కెమెరాతో ఓ వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించేందుకు యత్నించాడు. గమనించిన అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్‌కు చెందిన 66 ఏళ్ల సురేంద్ర షా అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి తిరువనంతపురం జిల్లాలోని ప్రఖ్యాత అనంత పద్మనాభస్వామి ఆలయ సందర్శనకు వెళ్లారు. ఆదివారం సాయంత్రం సమయంలో స్వామివారి దర్శనం కోసం వెళ్లారు. ఆ సమయంలో సురేంద్ర షా రహస్య కెమెరా అమర్చిన స్మార్ట్ గ్లాసెస్ )తో ఆలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద అతని అద్దాల నుంచి కాంతి రావడాన్ని భద్రతా సిబ్బంది గుర్తించింది. దీంతో అతడిని ప్రవేశ ద్వారం వద్దే ఆపి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో స్మార్ట్ గ్లాసెస్‌లో కెమెరాను గుర్తించారు. దీంతో పోలీసులు అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సురేంద్రను అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం విడిచిపెట్టారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎన్నికల కమిషన్ యూటర్న్

ఎన్నికల సంఘం అనే రాజ్యాంగ సంస్థ చేపట్టిన ప్రతి కార్యాచరణ ప్రజాస్వామ్య ధర్మాలకు విధేయంగా ఉండాలని భావించడం సహజం. ప్రజల నమ్మకాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత గల కేంద్ర సంస్థగా ఎన్నికల సంఘం పాత్రను నిర్వచించుకునే సందర్భంలో బీహార్‌లో ప్రారంభించిన "తీక్షణ ఓటర్ల జాబితా పునఃపరిశీలన" పేరుతో చేపట్టిన ప్రక్రియ అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది కేవలం ఓటర్ల జాబితా సవరణ మాత్రమేనా? లేదా, దాని వెనక మరొక మౌలిక ప్రయోజనం దాగి ఉందా? అన్నది ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. 2003లో చివరిసారిగా బీహార్ రాష్ట్రంలో ఓటర్ల జాబితా సమూలంగా సవరించబడిన తర్వాత, అనూహ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమీపంలోనే 'తీక్షణ పునఃపరిశీలన' పేరుతో ప్రారంభమైన ఈ ప్రక్రియ అసలు ఎన్నికల స్వేచ్ఛను దెబ్బతీయనుందేమో అన్న ఆందోళనలను కలిగిస్తోంది. 1952లో మొట్టమొదటి సాధారణ ఎన్నికల నుంచే దేశంలో ఓటర్ల జాబితా సవరణ ఒక సహజ ప్రక్రియగా కొనసాగుతూ వచ్చింది. ప్రతి ఎన్నికల ముందు మామూలు స్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల చేరిక, చనిపోయిన వారి తొలగింపు వంటి సాధారణ చర్యలు చేపడతారు. అయితే 'తీక్షణ' అనే పదాన్ని కమిషన్ ఉపయోగించడం, అది సాధారణ ప్రచార విధానాలకు భిన్నంగా ఉండడం అనేక కొత్త సందేహాలకు ఊతమిస్తోంది. 1987లోని ఓటర్ల నిబంధనలలో 'తీక్షణమైన' అనే పదాన్ని చేర్చినా కూడా, ఇప్పటివరకు దేశం మొత్తం మీద దీన్ని ఇలా విస్తృతంగా ప్రయోగించడం ఇదే మొదటిసారి కావొచ్చు. బీహార్ ప్రజల మధ్య ఈ ప్రక్రియపై పెరిగిన అనిశ్చితి ఓ కీలక కారణం కమిషన్ ప్రారంభంలో జారీ చేసిన ప్రకటనలో విదేశీ అక్రమ వలసదారుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయన్న వాదన. ఈ వాదనను నమ్మదగ్గ ఆధారాలతో సమర్థించలేకపోవడమే కాకుండా, దేశవ్యాప్తంగా అలాంటి పేర్ల గణన, ప్రామాణికత ఎక్కడా స్పష్టంగా పేర్కొనబడలేదు. ఇది నిర్దిష్ట రాజకీయ, వర్గీయ ప్రయోజనాల కోసం తీసుకున్న చర్యగా అనుమానించడానికి గల కారణమై కనిపిస్తోంది. మిగతా రాష్ట్రాల్లో లేకుండా బీహార్‌లో మాత్రమే దీన్ని అమలు చేయాలన్న ఆలోచన వెనుక ఉన్న ఉద్దేశం ఏంటన్నదే నైతిక ప్రశ్నగా మారుతోంది. కమిషన్ సూచించిన ప్రక్రియ ప్రకారం, ఓటర్లకు తమ తల్లిదండ్రుల జనన తేదీలు, పుట్టిన ప్రదేశాలు, పౌరసత్వానికి సంబంధించిన ఆధారాల రూపంలో పత్రాలు సమర్పించాల్సిన అవసరం ఏర్పడింది. ఇది సాధారణ ఓటర్లకు, ముఖ్యంగా గ్రామీణ, అక్షరాస్యత లోపించిన, పేదల వర్గానికి నిస్సందేహంగా భారంగా మారింది. బీఎల్వోలు (బూత్ లెవెల్ ఆఫీసర్లు) సామాన్య ప్రజల ఇంటికి వెళ్లి పత్రాలు సేకరించే విధానాన్ని పాటించగలరా? తగిన శిక్షణ లేకుండా, తగిన సమయం లేకుండా వారిని ఈ విధంగా పంపించటం ద్వారా అసలు సిసలైన ఓటర్లను వడపోసి తొలగించే ప్రయత్నమేనా అనే అనుమానం తలెత్తకమానదు. ఇక్కడ మరొక కీలక అంశం కనిపిస్తోంది %-% బీహార్‌లో వలసల తీవ్రత. ఈ రాష్ట్రం నుంచి అనేకమంది శ్రామికులు దేశవ్యాప్తంగా వలస వెళ్లడం సహజం. అయితే ఇప్పుడు ఓటు నమోదు చేసుకునే సమయంలో వారు అబాధితంగా ఉండేలా చేయడం చాలా కష్టం. ముఖ్యంగా తిరిగి తమ పూర్వగ్రామాలకు వచ్చి అవసరమైన పత్రాలు సమర్పించడం చాలా మంది యువతకు సాధ్యం కాదు. వారి పేర్లు ఓటర్ల జాబితాలో లేకపోతే, వారు తమ ప్రాథమిక హక్కును కోల్పోవడం సహజమే. ఇది వారిపై విధించిన పౌరసత్వ పరీక్షలే కాని, ప్రజాస్వామ్యంలో సమానత్వ హక్కును పరిరక్షించే యత్నాలు కాదని చెబుతున్నారు న్యాయవాదులు, పౌర హక్కుల ఉద్యమకారులు. కమిషన్ మొదట్లో తీసుకున్న గట్టిపట్టు ప్రకటనలపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తడంతో, ఇప్పుడు కొంత మృదువైన వైఖరి ప్రదర్శిస్తూ "పత్రాలు లేకపోయినా సరే, బీఎల్‌వోలకు వివరాలు చెప్పినట్లయితే చాలు" అనే మార్గదర్శకాలు ప్రకటించాల్సి వచ్చింది. దీన్ని ఆవశ్యకమైన "యూటర్న్"గా పరిగణించాల్సిందే. ఇది కమిషన్‌కి ఎదురైన ప్రతిస్పందన, కోర్టుల్లోకి వెళ్ళిన పిటిషన్ల వలన తీసుకోవలసివచ్చిన వెనకడుగు. జూలై 10న సుప్రీంకోర్టులో విచారణకు రావలసిన కేసుల ప్రభావం ఈ యూటర్న్ వెనక ఉన్నదన్నది స్పష్టంగా కనిపిస్తుంది. అంటే, కమిషన్ ఏకపక్షంగా ముందుకు సాగాలన్న ధోరణి కోర్టుల చట్టపరమైన పర్యవేక్షణకు తట్టుకోలేక పోయింది. అయితే, ఈ ప్రక్రియలోని అసలైన సమస్య ఇది ఒకసారి వెనకడుగు వేసినట్లు కన్పించినా, దీని వెనక గల వ్యూహాత్మక ప్రయత్నాన్ని విస్మరించరాదు. పౌరసత్వాన్ని ఓటు హక్కుకు ముందుగా అడ్డుగా నిలబెడతే, అది రాజ్యాంగ ఉల్లంఘనగా పరిగణించ బడుతుంది. ఓటు హక్కు ఓ వ్యక్తి పౌరసత్వానికి సంబంధించిన హక్కు కాదు అది ఓ ప్రాథమిక ప్రజాస్వామిక హక్కు. ఒక రాష్ట్రంలో నివసిస్తున్న, 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు ఉందని రాజ్యాంగం చెబుతోంది. అయితే పౌరసత్వం నిరూపణకు ఆధారాలు అడుగుతూ ఓటు హక్కు వినియోగాన్ని నిరోధించడమంటే అది ప్రజాస్వామిక విలువలను ప్రశ్నించడమే. ఇలాంటి చర్యల ప్రభా వం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. ఎందుకంటే ఇది ఒక రాష్ట్రంలో మొదలైనా, దాని అభ్యాసాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలన్న ప్రయత్నాలు ఇప్పటికే గతంలో చాలా సందర్భాల్లో కనిపించాయి. పౌరసత్వ రిజిస్ట్రీ ను అస్సాంలో ఎలా అమలు చేసి, దాని తాలుకూ ఎన్నో కుటుంబాలు ఎలా చీలిపోయాయో అందరికీ గుర్తుండే ఉంటుంది. బీహార్ లాంటి సామాజికంగా వెనుకబడిన రాష్ట్రంలో ఇప్పుడు అదే తరహా వ్యూహం ప్రారంభమవుతోందన్న అనుమానాలు వాస్తవంగా మారుతున్నాయి. పౌరసత్వ నిరూపణ పేరుతో ఓటర్లను తొలగించడం, ప్రత్యేకించి మైనారిటీ వర్గాల, వలసదారుల, నిరుపేద వర్గాల ఓటర్లను లక్ష్యంగా చేసుకోవడం ఈ ప్రక్రియ వెనక రాజకీయ ప్రయోజనాల సంకేతంగా అనిపిస్తోంది. ఇక్కడ మరో తీవ్రమైన అంశం కమిషన్ స్వతంత్రతపై నమ్మకం తగ్గిపోతున్న సందర్భంలోనే ఈ చర్యలు జరిగాయి. ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వరకూ నిర్ణయాలు ప్రభుత్వ భద్రతా వ్యవస్థల, పాలక వర్గాల సూచ నలతో ఉంటున్నాయన్న అనుమానాలు ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో, పౌర హక్కుల వేదికల్లో వ్యక్తమయ్యాయి. 'ఇన్వెస్టిగేటివ్ రివిజన్' పేరుతో ఓటర్ల జాబితాను వడపోసే ప్రక్రియకే ఇది మారింది. దీని వల్ల ప్రజల ఓటు హక్కు ప్రమాదంలో పడితే, రేపటి ఎన్నికల ఫలితాలు అసలైన ప్రజా అభిప్రాయాన్ని ప్రతిబింబించకపోవచ్చు. ఈ మొత్తం ప్రక్రియపై పౌర సమాజం, రాజకీయ పక్షాలు, న్యాయవాద సంఘాలు తీవ్ర స్పందన వ్యక్తం చేస్తున్నాయి. ఓటు హక్కు కేవలం ఓటింగ్‌కి పరిమితం కాదు. అది సమానత్వానికి, ప్రజాస్వామ్య స్థిరత్వానికి, పాలనా పారదర్శకతకు ప్రతీక. అలాంటి ఓటు హక్కును ఈ తరహా నీతిసూత్రాలు లేని చర్యల ద్వారా అణిచివేయడం అనైతికమయ్యే ? కాదు రాజ్యాంగ విరుద్ధ చర్యకూ కారణమవుతుంది. పౌరసత్వ నిరూపణ పేరుతో ప్రజల స్వేచ్ఛపై నిఘా పెట్టే ప్రయత్నాలను తిరస్కరించాల్సిన అవసరం ఉంది. ఈ తరహా కమిషన్ చర్యలు దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాద సూచికలు. నిష్పక్షపాతతకు ప్రతీకగా ఉండాల్సిన సంస్థ రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్నదన్న భావన పెరుగుతోందంటే, అది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే కాదు సంస్థల విలుప్తికి కూడా దారి తీస్తుంది. ప్రజాస్వామ్యంలో సంస్థలపై ప్రజల నమ్మకం దెబ్బతింటే అది అధికారపు దుర్వినియోగానికి ప్రధాన అవకాశాన్ని కల్పిస్తుంది.

## "భారతదేశ డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ పితామహుడు"



1988లో మద్రాసు ఆసుపత్రిలో జరిగిన శిశువుల మార్పిడి కేసు యావత్ దేశాన్ని కలచివేసింది. కన్నబిడ్డలు ఎవరనే గందరగోళంలో ఎటూ పాలుపోని ఆ తల్లిదండ్రులకు న్యాయం, స్పష్టత అవసరం. అప్పుడే ఒక కొత్త శాస్త్రీయ పద్ధతి ఆశాకిరణంగా వెలిసింది. అదే డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్. ఈ అద్భుత సాంకేతికత కేవలం ఆ కుటుంబానికి పరిష్కారాన్ని చూపడమే కాదు. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసు ఛేదనలో కూడా కీలక పాత్ర పోషించి చరిత్రను మలుపు తిప్పింది. ఈ విప్లవాత్మక ఆవిష్కరణను మన దేశానికి పరిచయం చేసి అభివృద్ధి చేసిన మహనీయుడు ఒకరున్నారు. ఆయనే "భారత డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ పితామహుడు"గా కీర్తి ప్రతిష్టలు పొందిన డాక్టర్ లాల్జీ సింగ్. భారత విజ్ఞాన శాస్త్ర చరిత్రలో ఒక ఉజ్వల నక్షత్రంలా ప్రకాశించిన డాక్టర్ లాల్జీ సింగ్ కేవలం ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదు. అసాధారణ దూరదృష్టి కలిగిన మార్గదర్శకుడు. భారతదేశంలో ఫోరెన్సిక్ సైన్స్, వన్యప్రాణుల సంరక్షణ, మానవ జనాభా జన్యుశాస్త్ర రంగాల స్వరూపాన్ని సమూలంగా మార్చివేశారు. సమాజ శ్రేయస్సు కోసం అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలనే ఆయన అకుంఠిత దీక్ష, నిరంతర కృషి, అచంచలమైన నిబద్ధత దేశంపై చెరగని ముద్ర వేశాయి. ఆయన ఆశయాల ప్రతిధ్వనులు నేటికీ అనేక రంగాలలో వినిపిస్తూ, మనకు స్ఫూర్తినిస్తున్నాయి.

**సామాన్య ఆరంభాల నుండి అసాధారణ శాస్త్రీయ శిఖరాల వైపు:**

ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో ఒక సామాన్య గ్రామంలో 1947 జూలై 5న డాక్టర్ లాల్జీ సింగ్ జన్మించారు. ఆయన జీవిత ప్రయాణం పట్టుదల, అపారమైన మేధస్సుకు నిదర్శనం. గ్రామీణ వాతావరణంలో ప్రాథమిక విద్యనభ్యసించినప్పటికీ ఆయనలోని శాస్త్రీయ జిజ్ఞాస ఏ మాత్రం తగ్గలేదు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి బి.ఎస్సీ, ఎం.ఎస్సీ డిగ్రీలు సాధించి 1974లో యు.కె లోని ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌లో పీహెచ్‌డీ పూర్తిచేసి జన్యుశాస్త్రంలో అత్యున్నత నైపుణ్యాన్ని పొందారు. యు.ఎస్.ఏ లోని కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పోస్ట్ డాక్టోరల్ పరిశోధన చేస్తున్నప్పుడు, పాములలో అత్యంత సంరక్షించబడిన బికెఎమ్ (బ్యాండెడ్ క్రైట్ మైనర్) శ్రేణి గురించి ఆయన చేసిన అద్భుతమైన ఆవిష్కరణ తదనంతరం డీఎన్ఏ ఫింగర్‌ప్రింట్ సాంకేతికత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది.

**డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ – అద్భుతమైన గుర్తింపు సాంకేతికత:**



'డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్' అనేది ప్రతి మనిషిలో ఉండే ప్రత్యేకమైన డీఎన్ఏ నమూనాలను గుర్తించే ఒక విప్లవాత్మక సాంకేతికత. మన వేలిముద్రలు ఎలా ఒకరికొకరు భిన్నంగా ఉంటాయో, అలాగే మన డీఎన్ఏ నిర్మాణం కూడా ఎవరికీ వారికే ప్రత్యేకంగా ఉంటుంది. మన డీఎన్ఏలో దాదాపు 99.9 శాతం ఒకేలా ఉన్నప్పటికీ మిగిలిన 0.1 శాతం భాగం మాత్రం వ్యక్తికి వ్యక్తికి భిన్నంగా ఉంటుంది. ఈ 0.1 శాతంలో ఉండే పునరావృతమయ్యే శ్రేణులు అనే ప్రత్యేక ప్రాంతాలను గుర్తించి, వాటి నమూనాలను విశ్లేషించడం ద్వారా ఈ పద్ధతి పనిచేస్తుంది.

**బహుళ ఉపయోగాలు:**

నేర పరిశోధనలలో నేరం జరిగిన చోట లభించిన రక్తం, జుట్టు వంటి నమూనాలతో అనుమానితుల డీఎన్ఏను పోల్చడంబీ పితృత్వ వివాదాలలో బిడ్డకు అసలు తండ్రి ఎవరో నిస్సందేహంగా నిర్ధారించడంబీ విపత్తులలో గుర్తుపట్టలేని మృతదేహాలను ఖచ్చితంగా గుర్తించడంబీ వన్యప్రాణుల సంరక్షణలో, అక్రమ వేటను, జంతువుల అవయవాల అక్రమ రవాణాను అరికట్టడంబీ వివిధ మానవ సమూహాల మధ్య మూలాలు, వలస నమూనాలు, జన్యు సంబంధాలను అర్థం చేసుకోవడం లాంటి ఈ సాంకేతికత మన దేశంలో విస్తృతంగా అందుబాటులోకి వచ్చి, న్యాయవ్యవస్థకు, సమాజానికి అమూల్యమైన సేవలను అందిస్తోంది. ఇది కేవలం ఒక శాస్త్రీయ పద్ధతి మాత్రమే కాదు, న్యాయం, స్పష్టత, రక్షణకు శక్తివంతమైన సాధనంగా మారింది.

**మన దేశంలో 'డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ ' ఆవిర్భావం:**

1987లో విదేశాల నుండి మాతృభూమికి తిరిగి వచ్చిన డాక్టర్ లాల్జీ సింగ్ హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ)లో చేరారు. అప్పట్లో పరిమిత వనరులు, కొత్తగా అభివృద్ధి చెందుతున్న శాస్త్రీయ మౌలిక సదుపాయాల మధ్య తన అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని ప్రారంభించారు. అప్పటికి 'డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్' ప్రపంచవ్యాప్తంగా ఒక అత్యాధునిక సాంకేతికత. మన దేశంలో దీని లభ్యత లేదు. అటువంటి పరిస్థితులలో డాక్టర్ సింగ్ తనకున్న అపారమైన నైపుణ్యాన్ని ఉపయోగించి పునరావృతమయ్యే డీఎన్ఏ శ్రేణుల ఆధారంగా పూర్తిగా దేశీయ పద్ధతిని అభివృద్ధి చేశారు. ఇది ఒక అద్భుతమైన విజయం! ముఖ్యంగా అప్పటికి విస్తృతంగా ఉపయోగంలో ఉన్న ఆర్ఎఫ్ఎల్‌పి (రిస్ట్రిక్షన్ ఫ్రాగ్మెంట్ లెంగ్త్ పాలిమార్ఫిజం) పద్ధతికి పెద్ద మొత్తంలో పాడవని డీఎన్ఏ అవసరమయ్యేది. ఫోరెన్సిక్ నమూనాలలో ఇది ఎప్పుడూ ఒక పెద్ద సవాలే. డాక్టర్ సింగ్ భారతీయ నిర్దిష్ట శాటిలైట్ డీఎన్ఏ నుండి ప్రోబ్‌లను అభివృద్ధి చేయడానికి ఎంతో శ్రద్ధగా కృషి చేశారు. ఇది భారత జనాభా ప్రత్యేక జన్యు వైవిధ్యానికి ఈ సాంకేతికతను మరింత అనుకూలంగా, ప్రభావవంతంగా మార్చింది. డాక్టర్ సింగ్ కృషి ఫలితాలు దాదాపు తక్షణమే స్పష్టమయ్యాయి. అనూహ్యమైన మార్పులను తెచ్చాయి. అనేక కీలకమైన కేసులను పరిష్కరించడంలో సహాయపడి, దేశవ్యాప్తంగా ఆయన గుర్తింపు పొందారు. మొదటి ప్రధాన విజయం 1988లో మద్రాసు ఆసుపత్రిలో జరిగిన సంచలనాత్మక "బేబీ స్వాప్" కేసుతో వచ్చింది. ఆయన అందించిన డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ ఆధారాలు, మార్పిడి చేయబడిన శిశువు నిజమైన తల్లిదండ్రులను గుర్తించడంలో నిస్సందేహంగా సఫలమయ్యాయి. ఈ కేసు మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ సాంకేతికత, తద్వారా డాక్టర్ లాల్జీ సింగ్ దేశవ్యాప్తంగా సుపరిచితులయ్యారు. తదనంతరం అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ దర్యాప్తులు, పితృత్వ వివాదాలు, విపత్తు బాధితుల గుర్తింపు, వలస కేసులలో ఆయన నైపుణ్యం అనివార్యమైంది. ఆయన అందించిన శాస్త్రీయ సమాచారం తిరుగులేని ఆధారాలను అందించి, సంక్లిష్టమైన న్యాయ పోరాటాలలో నిష్పక్షపాత మధ్యవర్తిగా పనిచేసింది. భారత న్యాయవ్యవస్థ డాక్టర్ సింగ్ నిశితమైన పనితీరు, స్పష్టమైన వివరణల కారణంగా డీఎన్ఏ ఆధారాల శక్తి, విశ్వసనీయతను త్వరగా గుర్తించింది.

**ఆయన అందించిన సేవలు**

ఫోరెన్సిక్ సైన్స్‌కు డాక్టర్ లాల్జీ సింగ్ చేసిన కృషి విస్తృతంగా గుర్తింపు పొందింది. అయితే ఆయన దృష్టి కేవలం కోర్టు గదులకే పరిమితం కాలేదు. వన్యప్రాణి ఫోరెన్సిక్స్‌లో ఈ సాంకేతికతను అనువర్తింపజేయడంలో ఆయన మార్గదర్శకత్వం వహించారు. ఈ ప్రయోజనం కోసం సీసీఎంబీలో ఒక ప్రత్యేక ప్రయోగశాలను స్థాపించారు. స్వాధీనం చేసుకున్న నమూనాల నుండి జాతులు, వ్యక్తులను ఖచ్చితంగా గుర్తించడం ద్వారా వేటను, అక్రమ వన్యప్రాణి వ్యాపారాన్ని ఎదుర్కోవడంలో ఇది అత్యంత కీలకమైనది. భారతదేశ గొప్ప జీవవైవిధ్యాన్ని రక్షించడంలో ఈ ప్రయోగశాల కీలక పాత్ర పోషించింది. డాక్టర్ సింగ్ భారతీయ జనాభా జన్యు వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడంలో లోతైన ఆసక్తిని కనబరిచారు. ఆయన పరిశోధన భారతదేశంలోని వివిధ జాతి సమూహాల మధ్య మూలం, వలస నమూనాలు, జన్యు సంబంధాలపై విలువైన అంతర్దృష్టులను అందించింది. వ్యాధుల జన్యు ప్రాతిపదికను అర్థం చేసుకోవడానికి, లక్ష్యంగా చేసుకున్న ఆరోగ్య సంరక్షణ విధానాలను అభివృద్ధి చేయడానికి ఇది చాలా ముఖ్యమైనది. సీసీఎంబీ డైరెక్టర్‌గా 2009 నుండి 2012 వరకు పనిచేసిన డాక్టర్ సింగ్ దానిని ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా తీర్చిదిద్దారు. శాస్త్రీయ శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించారు, యువ పరిశోధకులను ప్రోత్సహించారు, పరిశోధనా కార్యకలాపాల పరిధిని విస్తరించారు. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ (సీడీఎఫ్‌డీ) స్థాపనలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. ఇది డీఎన్ఏ ఆధారిత సాంకేతికతలకు అంకితమైన ఒక స్వతంత్ర సంస్థ. దాని మొదటి డైరెక్టర్‌గా పనిచేసి, భారతదేశంలో డీఎన్ఏ ఫింగరప్రింటింగ్ సేవలు, పరిశోధనలకు ప్రాప్యతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో ఇది కీలక అడుగు వేశారు.

**తరతరాలకు మార్గదర్శకం:**

2017 డిసెంబర్ 10న డాక్టర్ లాల్జీ సింగ్ పరమపదించారు. ఆయన మరణం భారతీయ శాస్త్రీయ సమాజంలో ఒక శూన్యతను మిగిల్చినా ఆయన వారసత్వం మాత్రం వృద్ధి చెందుతూనే ఉంది. ఆయన స్థాపించిన సంస్థలు ఇప్పుడు భారతదేశ ఫోరెన్సిక్ జీవ పరిశోధనా మౌలిక సదుపాయాలకు మూలస్తంభాలుగా ఉన్నాయి. ఒక వ్యక్తి శాస్త్రీయ మేధస్సు, అచంచలమైన నిబద్ధత ఒక దేశం మొత్తానికి ఎలా లోతైన, శాశ్వతమైన సానుకూల మార్పులను తీసుకురాగలవో ఆయన జీవితం ఒక శక్తివంతమైన జ్ఞాపకం. ఆయన స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది.


జనక మోహన రావు దుంగ
8247045230


## సామ్రాజ్యవాదానికి చివరి గడియలు



అమెరికా సామ్రాజ్యవాదులు తమ తొత్తు నెతన్యాహు ఫాసిస్టు ప్రభుత్వాన్ని రంగంలోకి దింపటమే కాకుండా, యుద్ధం ఆరంభమైన పదవ రోజున ఇరాన్‌పై ప్రత్యక్షంగా బంకర్ విధ్వంసక బాంబు దాడులు జరిపి, అణు ఇంధన పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను ధ్వంసం చేశారు. ఇది ఇరాన్ సార్వభౌమాధికారాన్నీ, ఐరాస నిబంధనావళినీ, అంతర్జాతీయ చట్టాన్నీ ఉల్లంఘించడమే. అమెరికా దాడులకు ఇరాన్ గట్టిగా బదులివ్వడంతో డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్%-%ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటించక తప్పలేదు. ఇరాన్ అణ్వాయుధాల తయారీకి సిద్ధమవుతున్నదనే అమెరికా ప్రకటనలు దొంగ ప్రచారమే. రసాయనిక ఆయుధాలున్నాయనే సాకు చూపి ఇరాక్‌పై అమెరికా అక్రమంగా దాడి చేసిన విషయం ప్రజలు మరచిపోలేదు.

అమెరికా నేతృత్వంలోని పాశ్చాత్య సామ్రాజ్యవాదులు తమ ఆధిపత్యాన్ని ఇరాన్ సవాల్ చేసినందుకే ఇజ్రాయెల్ జియోనిస్టు, జాత్యహంకార పాలకుల్ని ఉసిగొల్పి దారుణ మారణకాండకు పాల్పడ్డారు. సిరియాలో అస్సాద్ ప్రభుత్వాన్ని కూలదోసి తమ అనుకూల టెర్రరిస్టు ముఠాను అధికారంలోకి తీసుకువచ్చారు. సిరియా, లెబనాన్, యెమెన్ భూభాగాలను దురాక్రమించారు. గాజాలో నెత్తురుటేరులు పారుతున్నాయి. వేల సంఖ్యలో మరణాలు, లక్షల సంఖ్యలో క్షతగాత్రులు, ఇంకా అనేకమంది శరణార్థులు ఇదీ నేటి పశ్చిమాసియా రణరంగ దృశ్యం. ఇక, ఉక్రెయిన్%-%రష్యా యుద్ధరంగానికి వస్తే, నాటో సేనలు రష్యా వైపుగా విస్తరించబోవు అనే హామీని సామ్రాజ్యవాదులే ఉల్లంఘించారు. ఉక్రెయిన్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వాన్ని కుట్రపూరితంగా కూలదోశారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో నాజీ ఫాసిస్టులతో చేతులు కలిపిన బండేరాకు అనుచరులుగా వ్యవహరించిన వారిని అధికారంలోకి తీసుకువచ్చారు. అక్కడ మైనారిటీగా ఉన్న రష్యా జాతి ప్రజల మీద క్రూరమైన దాడులు చేసి వేలాది మందిని హతమార్చారు. రష్యా దేశమే దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కోవలసి రాగా, దీనిని నివారించాలనే లక్ష్యంతో, అది సైనిక చర్యకు పాల్పడింది. మూడు సంవత్సరాలుగా అక్కడ యుద్ధం కొనసాగుతూనే ఉంది. అంతేగాక తూర్పు ఆసియా, పశ్చిమ పసిఫిక్ ప్రాంతాలకు యుద్ధరంగాన్ని విస్తరింపజేసి, ఉత్తర కొరియా, చైనాలను లక్ష్యాలుగా చేసుకుని అణు యుద్ధాన్ని సైతం ఎగదోయాలని వ్యూహాలు రచిస్తున్నారు. అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాదులు ఒక పథకం ప్రకారం కొనసాగిస్తున్న ఈ యుద్ధాలన్నింటి లక్ష్యం. దోపిడీని, ప్రపంచాధిపత్యాన్నీ నిలుపుకోవడమే. ఆయుధ పోటీ, అణ్వస్త్రవ్యాప్తి, యుద్ధ ఉద్రిక్తతలు నిత్యకృత్యమయ్యాయి. రష్యా, చైనాల నుంచి ప్రమాదం ఉందనే పేరుతో సామ్రాజ్యవాద దేశాలు సైనిక వ్యయాన్ని భారీగా పెంచేశాయి. నాటో దేశాల మిలటరీ బడ్జెట్ జీడీపీలో రెండు నుంచి ఐదు శాతానికి పెరగనుంది. ఉక్రెయిన్%-%రష్యా యుద్ధంలో ప్రాణనష్టం, పాలస్తీనా ప్రజల హత్యాకాండ, స్థానిక యుద్ధాలలో సంభవిస్తున్న విధ్వంసం... ఇవన్నీ గత ప్రపంచ యుద్ధాల నాటి పరిస్థితులను తలపిస్తున్నాయి. మూడవ ప్రపంచ యుద్ధ ప్రమాదం తీవ్రమవుతోంది. మొదటి ప్రపంచ యుద్ధం సామ్రాజ్యవాదుల మధ్య యుద్ధంగా కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం సామ్రాజ్యవాదుల మధ్య యుద్ధంగా ఆరంభమయినా ఫాసిస్టు హిట్లరు నేతృత్వంలోని జర్మనీ, సోవియెట్ యూనియన్‌పై దాడి జరపడంతో ఫాసిస్టు వ్యతిరేక యుద్ధంగా పరిణమించింది. ఇప్పుడు మూడవ ప్రపంచ యుద్ధం సామ్రాజ్యవాద వ్యతిరేక యుద్ధంగా పెంపొందుతోంది. అమెరికా, యూరోపియన్ యూనియన్, నాటో సామ్రాజ్యవాద దేశాలన్నీ ఒక కూటమిగా సమీకృతమవుతుంటే, సోషలిస్టు వారసత్వం కలిగిన పెట్టుబడిదారీ దేశం రష్యా, చైనా, ఉత్తర కొరియా, ఇరాన్, వియత్నాం, లావోస్, క్యూబా వంటి దేశాలు సామ్రాజ్యవాద వ్యతిరేక ఫ్రంట్‌గా ఏర్పడడానికి సిద్ధమవుతున్నాయి. ఫాసిస్టు వ్యతిరేక ఫ్రంట్‌లు అంతిమంగా సామ్రాజ్యవాద వ్యతిరేక లక్ష్యాలనే నెరవేరుస్తాయి. రష్యా, చైనా దేశాల్ని సోషల్ సామ్రాజ్యవాద దేశాలుగా పేర్కొనటం గానీ, రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని సామ్రాజ్యవాదుల మధ్య యుద్ధంగా పరిగణించడం పూర్తి అవాస్తవికం. సామ్రాజ్యవాద దోపిడీని ప్రతిఘటిస్తున్న దేశాలు తమ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలని బలంగా ఆకాంక్షిస్తున్నాయి. రష్యాపై ఆంక్షలు విధించి, దానిని ఆర్థికంగా కృంగదీయాలనే ప్రయత్నాలు విఫలమయ్యాయి. పాశ్చాత్య దేశాలకు బలమైన ఆర్థిక శక్తిగా చైనా ఎదిగింది. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా గణనీయంగా పెరిగింది. లాటిన్ అమెరికా దేశాలలో వామపక్ష శక్తుల విజయపరంపర కొనసాగుతోంది. ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్య పోరాటాలు బలోపేతమవుతున్నాయి. యూరప్ ప్రజలు ప్రపంచ శాంతి, సుస్థిరతల కోసం ఉద్యమిస్తున్నారు. ట్రంప్ నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ అమెరికా ప్రజలు వీధుల్లో ప్రదర్శనలు చేస్తున్నారు. భారత పాలకవర్గాలు అనుసరిస్తున్న ఇజ్రాయెల్, అమెరికా అనుకూల విదేశాంగ విధానం పట్ల ఇంటా బయటా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## భక్తి

## మూఢం ఎందుకు వస్తుంది



హిందువులు ఏ పనులు ముహూర్తాలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. సాధారణంగా ముహూర్తాలు గ్రహాల బలం మీద ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా శుభకార్యాలను తలపెట్టాలన్నా... గురు, శుక్ర గ్రహాల బలాల ఆధారంగా పండితులు ముహూర్తాలు నిర్ణయిస్తారు. ఈ రెండు గ్రహాలు తమ భ్రమణంలో బలహీనంగా మారినప్పుడు బలమైన ముహూర్తాలు ఉండవు. శుభకార్యాలు నిర్వహించడానికి బలమైన ముహూర్తాలు లేని రోజులను 'మూఢం' (మౌఢ్యమి) అంటారు. మరికాస్త వివరంగా చెప్పాలంటే... నవగ్రహాలలో అత్యంత శక్తిమంతమైన, స్వయం ప్రకాశకత్వం కలిగిన గ్రహం సూర్యుడు. అందుకే సూర్యగ్రహాన్ని గ్రహాలన్నిటికీ రాజు అంటారు. సూర్యుడికి అత్యంత సమీపంలో ఏ గ్రహమైన వస్తే... ఆ గ్రహం తన శక్తిని కోల్పోతుంది. గ్రహాల భ్రమణంలో గురుగ్రహం సూర్యునికి దగ్గరకు వస్తే 'గురు మూఢం' అని, శుక్ర గ్రహం దగ్గరికి వస్తే 'శుక్ర మూఢం' అని వ్యవహరిస్తారు. ఈ సమయంలో గురు, శుక్ర గ్రహాలు తమ బలాన్ని కోల్పోతాయి. ఈ ఏడాది జూన్ 10 నుంచి జూలై ఎనిమిది వరకూ సూర్యుడికి దగ్గరగా గురు గ్రహం ఉండడంతో ఆ కాలాన్ని 'గురుమూఢం'గా పరిగణించడం జరిగింది. ఈ ఏడాది నవంబర్ 30 నుంచి వచ్చేఏడాది ఫిబ్రవరి 13వ తేదీ వరకు సూర్యుడికి శుక్రుడు దగ్గరగా ఉంటాడు. ఆ కాలాన్ని 'శుక్రమూఢం' అంటారు.

**చేయకూడనివి, చేయదగ్గవి...**

ఈ రెండు సమయాల్లో వివాహాది శుభకార్యాలు, వాటికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం, పిల్లలకు పుట్టువెంటుకలు తీయించడం, చెవులు కుట్టించడం, కొత్త వ్యాపారాలు ప్రారంభించడం, కొత్త వాహనాల కొనుగోలు, శంకుస్థాపనలు, వ్రతాలు, విగ్రహ ప్రతిష్టలు, చెరువులు తవ్వడం లాంటి పనులు చేయకూడదని, దానివల్ల దుష్ఫలితాలు ఎదురవుతాయని పూర్వులు చెప్పారు. కాగా చిన్న పిల్లలకు అన్నప్రాశన, దూరప్రయాణాలు, ఇళ్ళకు చిన్న మరమ్మతులు, భూముల క్రయవిక్రయాలు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు, విదేశీ యానాలు, కొత్త ఉద్యోగాల్లో చేరడం, నూతన వస్త్రాల కొనుగోలు, పుణ్యక్షేత్ర సందర్శనం, దేవాలయాల్లో అన్నదానాలు, గృహాల్లో సీమంతాలు, ఇతర దైవ, పితృకార్యాలు, నవగ్రహ శాంతులు, హోమాలు తదితరాలు చేయవచ్చునని సూచించారు.

సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశికి ప్రవేశించే కాలంలో (సంక్రమణంలో)

సూర్యుడు రాశి మార్చే సమయానికి ముందు, కొన్ని గంటలు లేదా కొన్ని రోజులు మూఢం కాలంగా పరిగణిస్తారు.

ఉదా: మేషం నుండి వృషభ రాశికి సూర్యుడు ప్రవేశించే సమయంలో.

చంద్రమా నక్షత్ర మార్పులోనూ ప్రత్యేక మూఢాలు ఉంటాయి:

ఉదా: అశ్విని మూఢం, భరణి మూఢం వంటివి.



## మహారాష్ట్రలో భాషా వివాదం.. థానేలో ఎంఎన్ఎస్ నేత అరెస్టు



**ముంబై-నవభూమి:** మహారాష్ట్రలో మళ్లీ భాషా వివాదం రాజుకున్నది. థానేలో జరిగిన ఘటనకు నిరసనగా ఇవాళ రాజ్‌థాక్రేకు చెందిన ఎంఎన్ఎస్ పార్టీ ఆందోళన నిర్వహించింది. షాపు ఓనర్లు ఇచ్చిన నిరసన పిలుపుకు వ్యతిరేకంగా ఎంఎన్ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీకి పర్మిషన్ లేకపోవడంతో.. స్థానిక నేత అవినాశ్ జాదవ్‌ను అరెస్టు చేశారు. మహారాష్ట్ర ఏకీకరణ సమితి ఇచ్చిన ర్యాలీ పిలుపును పోలీసులు అడ్డుకున్నారు. మీరా బయాందేర్ ఏరియాలో జరగనున్న ర్యాలీ నేపథ్యంలో నేతల్ని అరెస్టు చేశారు. థానేతో పాటు పాల్గర్ ప్రాంతాల్లో ఎంఎన్ఎస్ నేతలను అదుపులోకి తీసుకుంటున్నారు. ఇవాళ తెల్లవారుజామున 3.30 నిమిషాలకు అవినాశ్ జాదవ్‌ను అరెస్టు చేశారు. అతని అరెస్టుకు చెందిన వీడియోను ఎంఎన్ఎస్ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది.మీరా భయాందర్‌లో ర్యాలీ నిర్వహించేందుకు ఎంఎన్ఎస్ మోర్చాకు అనుమతి ఇచ్చినట్లు మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ తెలిపారు. కానీ ర్యాలీ రూటును మార్చాలని ఆ పార్టీ పట్టుపట్టిందని ఆరోపించారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే వ్యాఖ్యల వల్ల కూడా మహారాష్ట్ర భాషా వివాదం మరింత ఆందోళనకరంగా మారిందన్నారు.జూలై ఒకటో తేదీన భయాందర్ ఏరియాలో ఓ ఫుడ్‌స్టార్ ఓనర్‌పై ఎంఎన్ఎస్ కార్యకర్తలు చేయి చేసుకున్నారు. మరాఠీ మాట్లానందుకు అతన్ని కొట్టారు. ఆ దాడికి చెందిన వీడియో వైరల్ అయ్యింది. దాడి చేసిన వారిలో ఎంఎన్ఎస్ కార్యకర్తలు ఉన్నట్లు గుర్తించారు. మీరా రోడ్డులో ఉన్న జోధ్‌పూర్ స్వీట్ షాపులో ఓ ఉద్యోగి హిందీ మాట్లాడడంతో వివాదం చెలరేగింది.

## విచిత్ర ఘటన.. తేనెటీగల కారణంగా గంట ఆలస్యమైన ఇండిగో విమానం



**సూరత్-నవభూమి:** ఇప్పటికే వరుస ప్రమాదాలు, సాంకేతిక సమస్యలు, బాంబు బెదిరింపులతో భయాందోళనకు గురవుతున్న విమాన ప్రయాణికులకు తాజాగా ఓ విచిత్ర అనుభవం ఎదురైంది. తేనెటీగల కారణంగా విమానం దాదాపు గంట ఆలస్యమైంది. ఇండిగో ఎయిర్‌బస్ A-320 విమానం సోమవారం సాయంత్రం సూరత్ నుంచి జైపూర్ వెళ్లాల్సి ఉంది. విమానం సాయంత్రం 4:20 గంటలకు సూరత్‌లో బయల్దేరాల్సి ఉంది. దీంతో ప్రయాణికులంతా విమానంలో ఎక్కి కూర్చున్నారు. ఇక గ్రౌండ్ సిబ్బంది ప్రయాణికుల లగేజ్‌ని విమానంలోకి ఎక్కిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడ తేనెటీగలు కనిపించాయి. లగేజ్ లోడ్ చేసే డోర్ దగ్గర తేనెటీగల గుంపు ఒక్కసారిగా పైకి లేచింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది విమానం టేకాఫ్‌ను ఆపేశారు. సిబ్బంది వాటిని చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. తొలుత దానికి పొగ పెట్టారు. అయినా ఫలితం లేకపోవడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది రన్‌వే వద్ద ఆగి ఉన్న విమానం వద్దకు చేరుకొని తేనెటీగలు ఉన్న లగేజ్ డోర్‌పై నీళ్లు చల్లడంతో అవి ఎగిరిపోయాయి. ఈ కారణంగా విమానం దాదాపు గంట ఆలస్యంగా బయల్దేరి వెళ్లింది.

## గుజరాత్ రాజధాని ముంబై.. కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై విపక్షాల ఫైర్



**ముంబై-నవభూమి:** మహారాష్ట్రలో అధికార కూటమిని వరుస వివాదాలు చుట్టుముడుతున్నాయి. హిందీని తప్పనిచేస్తూ ఎన్డీఏ ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలు వివాదాస్పదం అవడంతో వాటిని ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. శివసేన (షిండే) అధ్యక్షుడు లోక్‌నాథ్ షిండే గతవారం జై గుజరాత్ అనడంతో విపక్షాలకు టార్గెట్ అయ్యారు. దీంతో సీఎం ఫడ్నవీస్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. తాజాగా ఆ పార్టీ ఎంపీ, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్ జాదవ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి విపక్షాలకు అస్త్రాలుగా మారాయి. ముంబైని గుజరాత్ రాజధానిగా పేర్కొనడంతో ప్రతిపక్షాలు ఆయనపై ఫైర్ అవుతున్నాయి.రెండు రోజుల క్రితం ధరాశివ్ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతాప్ జాదవ్.. షిండే వ్యాఖ్యలపై స్పందించారు. రాజకీయాల్లో ఇలాంటి అంశాలపై చర్చ అవసరం లేదు. గుజరాత్ మన పొరుగు రాష్ట్రం. అది పాకిస్థాన్‌లో లేదు. సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం సమయంలో గుజరాత్ రాజధానిగా ముంబై ఉన్నది అని చెప్పారు.దీంతో జాదవ్ వ్యాఖ్యలు మహారాష్ట్రలో మరోసారి రాజకీయ దుమారాన్ని సృష్టించాయి. శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది జాదత్ తీరును తప్పుబట్టారు. ఆయన కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు. 50 పెట్టెల కోసం తన సొంత పార్టీ నాయకత్వాన్ని మోసం చేసిన వ్యక్తి. ఇతడు మహారాష్ట్రకు చెందిన జై గుజరాత్ పార్టీలో సభ్యుడు. తన యజమానులను సంతోషపెట్టేందుకు కొత్తగా చరిత్రను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, గతవారం అమితా షా ముఖ్యఅతిథిగా హాజరైన ఓ సభలో పాల్గొన్న మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే.. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రిని పొగడ్తలో ముంచెత్తారు. జై హింద్, జై మహారాష్ట్ర, జై గుజరాత్ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. దీనిపై విపక్షాలు మండిపడ్డాయి. షిండే అధికార దాహంతో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశాయి. అయితే షిండే వ్యాఖ్యలను సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమర్థించారు. జై గుజరాత్ అన్నంత మాత్రాన.. షిండే మహారాష్ట్ర కంటే గుజరాత్‌ను ఎక్కువగా ప్రేమిస్తున్నాడని కాదని చెప్పారు.

## హౌతీలపై ఇజ్రాయెల్ దాడులు



**దుబాయ్-వభూమి:** ఇరాన్ మద్దతుతో ఎర్ర సముద్రంలో విధ్వంసాలకు పాల్పడుతున్న తిరుగుబాటు దళం హౌతీ స్థావరాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) ఆదివారం సాయంత్రం నుంచి ముప్పేట దాడులు జరిపింది. ఆదివారం ఉదయం ఎర్రసముద్రంలో లిబేరియన్ జెండా ఉన్న ఓ వాణిజ్య నౌకపై హౌతీలు దాడి చేయడంతో.. ఇజ్రాయెల్ తన చర్యలను ప్రారంభించింది.

దక్షిణ యెమన్‌లోని హౌతీల స్థావరాలైన హెూడెదా, రాస్‌ఈసా, సలిఫ్ బందరా, రాస్ కానాటిబ్ పవర్ ప్లాంట్‌లపై సోమవారం కూడా గగనతల దాడులు కొనసాగాయి. ఈ దాడుల్లో 'గెలాక్సీ లీడర్' నౌకను ధ్వంసం చేసినట్లు ప్రకటించింది. 2023లో భారత్‌కు వస్తున్న ఆ నౌకను హౌతీలు అపహరించారు. దాన్ని ఇజ్రాయెల్‌కు చెందిన నౌకగా భావించి, అపహరించినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి.

## హిమాచల్‌లో వరదలకు నీట మునిగిన బ్యాంకు




**మండి-నవభూమి:** హిమాచల్ ప్రదేశ్‌లో వరదలకు ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. వరద ఉద్ధృతికి బ్యాంకులోని విలువైన వస్తువులన్నీ పాడైపోయి ఉంటాయని.. శిథిలాలు, బురద తొలగించిన తర్వాతే నష్టాన్ని అంచనా వేయగలుగుతామని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. మండి జిల్లాలోని థునాగ్ పట్టణంలో ఉన్న హిమాచల్ రాష్ట్ర సహకార బ్యాంకులో సమీప పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, ఖాతాదారులు తమ డబ్బును డిపాజిట్ చేస్తుంటారు. నగలు, విలువైన పత్రాలను దాచుకున్నారు.

కొన్ని రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలతో మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలోనే సహకార బ్యాంకు భవనం వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. దీంతో ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల కొట్టుకుపోయిన విలువైన వస్తువులు చోరీ కాకుండా కొంతమంది స్థానికులు బ్యాంకు వద్దే కాపలా ఉండటం గమనార్హం.

# జన, కుల గణనపై కేంద్రం సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత దేశ చరిత్రలో తొలిసారి జనగణన ప్రక్రియ సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న రాబోయే జనగణనలో మొట్ట మొదటి సారిగా కేంద్ర ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని అమలు చేయనుంది. ఈ విప్లవాత్మక మార్పుతో పౌరులు తమ వివరాలను ఇంటి నుంచే ప్రత్యేక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇది జనగణన ప్రక్రియను మరింత సులభతరం చేయడమే కాకుండా పారదర్శకతను కూడా పెంచనుంది.కొత్త డిజిటల్ జనగణన ప్రక్రియ మొత్తంగా రెండు దశల్లో పూర్తి కానుంది. ముందుగా గృహ జాబితా గృహ గణన కార్యక్రమం జరుగుతుంది. ఈ దశలో నివాసాల స్థితి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఆస్తి వివరాలు వంటి కీలక సమాచారాన్ని సేకరిస్తారు. ఇది పూర్తయిన తర్వాత సాధారణ జనగణన ప్రక్రియను మొదలు పెడతారు. అయితే సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెబుతూ.. ఈసారి జనగణన నిర్వహించబోయే అధికారులు (ఎన్యూమరేటర్లు) మొబైల్ అప్లికేషన్లను వినియోగించనున్నారు.అధికారులు అంతా తమ సెల్‌ఫోన్‌లలో ఈ అప్లికేషన్‌ను ఉపయోగించి పౌరుల సమగ్ర వివరాలను నిక్షిప్తం చేస్తారు. ఈ డిజిటల్ పరివర్తన జనగణన ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించడానికి, వేగవంతం చేయడానికి, అలాగే పౌరులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించబడింది. ఈ డిజిటల్ విధానం వల్ల సమాచార సేకరణలో తప్పులు దొర్లే అవకాశం కూడా గణనీయంగా తగ్గుతుంది. అంతేకాకుండా డేటా విశ్లేషణ, నివేదికల తయారీ వేగంగా జరుగుతుంది.పౌరులే తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉండటంతో.. మరింత కచ్చితమైన సమాచారం లభ్యం అవుతుంది. వనరుల వినియోగం కూడా సమర్థవంతంగా మారుతుంది. భారత దేశం వంటి విశాలమైన, విభిన్న జనాభా కలిగిన దేశంలో జనగణన ఒక భారీ కార్యక్రమం. ఈ ప్రక్రియను ఆధునిక సాంకేతికతతో అనుసంధానించడం ద్వారా మెరుగైన ప్రణాళికలు రూపొందించడానికి, పౌరులకు సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అందించడానికి ప్రభుత్వానికి సహాయ పడుతుంది. ఈ కొత్త డిజిటల్ జనగణన దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

**జనగణనలోనే కులగణన..** భవిష్యత్తులో చేయబోయే జనాభా లెక్కింపులో కుల గణనను కూడా చేర్చాలని ఇటీవలే ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్ర కమిటీలో నిర్ణయించారు. ఈ విషయాన్ని నేరుగా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. త్వరలోనే జనాభా లెక్కలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. అయితే అందులోనే కుల గణనను కూడా చేర్చబోతున్నట్లు స్పష్టం చేశారు. అయితే జనాభా లెక్కల్లో కులాల వివరాలు సేకరించడం వల్ల చాలా ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. ఏ కులంలో ఎంత మంది ఉన్నారో తెలుస్తుందన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతాయన్నారు. కులాల మధ్య సమానత్వం కూడా వస్తుందని స్పష్టం చేశారు

## మహిళను కారుతో ఢీకొట్టిన ఎంఎన్ఎస్ నేత కుమారుడు



**ముంబై- నవభూమి:** మహారాష్ట్రలో మరాఠీయేతరులపై దాడులు జరుగుతున్న సమయంలో.. మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు జావేద్ షేక్ కుమారుడు రాహిల్ షేక్ వివాదంలో చిక్కుకున్నారు. రాహిల్ మద్యం మత్తులో ఒక మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వీడియో వైరల్ అవుతోంది. తన తండ్రి చాలా పలుకుబడి కలిగిన వ్యక్తి అని రాహిల్ ఆ మహిళను బెదిరించినట్టు ఆరోపణలు వచ్చాయి. దీంతో కేసు నమోదుచేసిన పోలీసులు రాహిల్‌ను అరెస్టు చేశారు. మహిళలను అవమానించడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ సంఘటన %వీడీూ%ను ఇరకాటంలోకి నెట్టింది.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో శివసేన నేత సంజయ్ నిరుపమ్ విమర్శలు గుప్పించారు. మరాఠీ సంస్కృతిని కాపాడతామని చెప్పే వారి నిజ స్వరూపం ఇదేనంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరాఠీయేతరులపై ముంబయిలో దాడుల నేపథ్యంలో ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది. 'మద్యం మత్తులో ఏం చేస్తున్నాడో కూడా తెలియని స్థితిలో ఒక ఎంఎన్ఎస్ నేత కొడుకు మరాఠీ మహిళను దుర్భాషలాడాడు.. ఇది చాలదన్నట్టు తన తండ్రి రాజకీయ పలుకుబడిని ప్రదర్శించే ప్రయత్నం చేశాడు' అని నిరుపమ్ విమర్శించారు. మరాఠీల ఆత్మగౌరవాన్ని కాపాడతామని చెప్పే వీళ్ళు రౌడీయిజం చేస్తున్నారని ఆయన విమర్శించారు. "మరాఠీల ఆత్మగౌరవానికి పరిరక్షకులమని చెప్పుకునే వారి నిజస్వరూపం ఇదీ. వీళ్ల భాష పేరిట రౌడీయిజం తప్ప మరేమీ చేయట్లేదు. ఎమ్ఎన్ఎస్ క్షేత్ర స్థాయి పరిస్థితి ఇది' అని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం మరాఠీకి వ్యతిరేకం కాదని, తామే భాషను ప్రోత్సహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదంపై స్పందించింది. ఈ ఘటనను సమర్థించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు నేత అవినాశ్ జాదవ్ తెలిపారు. 'ఈ చర్యలను పార్టీ అస్సలు సమర్థించదు' అని ఆయన స్పష్టం చేశారు. హిందీ బోధన విషయంలో మహారాష్ట్రలో రాజకీయ వివాదం నెలకున్న సంగతి తెలిసిందే.మరోవైపు, నెయిల్ ఆర్టిస్ట్ అయిన రాజశ్రీ మెహ్రా మాట్లాడుతూ.. ఏం చేస్తున్నాడో అతడికి తెలివి లేదు కానీ.. తండ్రి అధికారం మాత్రం గుర్తుపెట్టుకున్నాడని చెప్పారు. "మొదట్లో అనుకోకుండా గుద్దినట్టే అనిపించింది. కానీ తర్వాత ఇంకొకసారి కారును ఢీకొట్టాడు... నేను ఓ చిన్న లేన్‌లోకి వెళ్లాను, అక్కడ కేవలం ఒక కారు వెళ్లే మార్గం మాత్రమే ఉంది... అదే సమయంలో అతను మళ్లీ లక్ష్యంగా చేసుకున్నాడు... పూర్తిగా మద్యం మత్తులో ఉన్నాడు. అతడి ఒంటి మీద ప్యాంటు తప్ప మరేం లేదు. తన తండ్రి ఎంత శక్తిమంతుడో మాత్రం మర్చిపోలేదు. పోలీసుల మాట వినలేదు, కార్ కీలు ఇవ్వలేదు" అని అన్నారు.

## ఉద్యోగం పేరుతో రూ.200 మోసం.. 35 ఏళ్లుగా పరారీలో



**ఉడిపి-నవభూమి:** 'ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది' అనే నానుడిని నిజం అయింది. ముఖ్యంగా ఉద్యోగం ఇప్పిస్తానంటూ చెప్పి ఓ యువకుడి వద్ద నుంచి రూ.200 తీసుకున్నాడో వ్యక్తి. ఆ తర్వాత ఊరే వదిలి పెట్టి పారిపోయాడు. దాదాపు 35 ఏళ్ల పాటు అతడికి కనిపించకుండా తిరిగాడు. పుట్టిన ఊరుని, కన్నవాళ్లందరినీ వదిలి కళ్లకు కనిపించకుండా పోయాడు. ఎవరు ఎంత వెతికినా అతడి జాడ దొరక్కపోయేసరికి అతడికేమైనా అయిందేమోనన్నుకున్నారు. కానీ ఇటీవలే ఆయన ఆచూకీ లభించగా.. పోలీసులు వెంటనే వెళ్లి అతడిని అదుపులోకి తీసుకున్నారు. కేవలం 200 రూపాయల కేసులో నిందితుడిని 35 ఏళ్లకు పట్టుకోవడంతో.. అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.కర్ణాటకలోని ఉడిపి జిల్లా బైందూర్ లోని మయ్యడికి చెందిన బీకే రామ చంద్రరావు 1990లో ఓ వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానంటూ మాయ మాటలు చెప్పాడు. అందుకు రూ.200 ఖర్చు అవుతాయని.. ఆ డబ్బు తనకు ఇస్తే సర్కారు నౌకరి వచ్చినట్లేనని పేర్కొన్నాడు. దీంతో సదరు వ్యక్తి డబ్బులు ఇవ్వగా.. రామ చంద్రరావు కనిపించకుండా పోయాడు. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు అతడి జాడ దొరకలేదు. చాలా రోజుల పాటు అతడి కోసం కుటుంబ సభ్యులు సహా డబ్బులు ఇచ్చిన వ్యక్తి కూడా వెతకగా.. ఎంతకూ లాభం లేకపోయింది. దీంతో అతడు పోలీసులను ఆశ్రయించాడు. ఇలా ఈ కేసు కాస్తా కోర్టుకు వెళ్లింది.అయితే 1997లో రామ చంద్రారావు కోర్టు విచారణకు హాజరు కాకపోవడంతో అతనిపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఇక అప్పటి నుండి రామచంద్ర రావు పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నాడు. ముఖ్యంగా తన ఆచూకీని ఎప్పటికప్పుడు మార్చుకుంటూ.. పోలీసుల అదుపులోకి రాకుండా తప్పించుకుంటూ వచ్చాడు. అయితే 34 సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా ఈ కేసును పోలీసులు వదిలి పెట్టలేదు. రామచంద్ర రావును పట్టుకోవడానికి సిర్సి రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులు నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తూనే వచ్చారు. ఈక్రమంలోనే అతడిని 35 ఏళ్లకు బెంగళూరులోని బాలేపేట ప్రాంతంలో గుర్తించి అరెస్టు చేశారు.

ఈ అరెస్టు వెనుక పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది విశేష కృషి ఉంది. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. నారాయణ, అదనపు ఎస్పీలు కృష్ణమూర్తి జే, ఎం. జగదీష్, డీఎస్పీ గీతా పాటిల్, పీఎస్ఐలు మంజునాథ్ ఎం, సంతోష్‌కుమార్ ఎం, అశోక్ రాథోడ్ వంటి పలువురు అధికారులు ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్నారు. వారి పట్టుదల, సమన్వయం కారణంగానే మూడు దశాబ్దాల పాత కేసులో నిందితుడిని పట్టుకోవడం సాధ్యమైంది. అరెస్టు అనంతరం బీకే రామచంద్ర రావును కోర్టు ముందు హాజరు పరిచారు. కేవలం 200 రూపాయలకే ఇన్నాళ్లూ పోలీసులు అతడిని పట్టుకునేందుకు తీవ్రంగా కృషి చేయడం చూసిన ప్రజలంతా ముక్కున వేలేస్కుంటున్నారు. తెగ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. నిందితుడు ఎవరో తెలుసుకోవాలని ఉబలాట పడుతున్నారు.

### నేషనల్ పార్క్ అడవి ప్రాంతం చుట్టూ
## 25 వేల కేంద్ర బలగాలు.. కారణమిదేనా..!



**బస్తర్-నవభూమి:** వచ్చే ఏడాది మార్చికల్లా నక్సలిజాన్ని అంతం చేస్తామని కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా మావోయిస్టుల ఏరివేతకు ఆపరేషన్ కగార్ ప్రారంభించగా.. ప్రస్తుతం అది కొనసాగుతోంది. ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో 25 వేల బలగాలను మోహరించిందని.. మావోయిస్టు పార్టీ అగ్రనేత గణపతితో,హిడ్మాతో పాటు మరో అగ్ర నేతను టార్గెట్ చేశాయనే వార్తలు సంచలనం సృష్టిస్తున్నాయి. అలానే సోమవారం మధ్యాహ్నం జరిగిన స్వల్ప ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు నేత సోంది కన్నా మృతి చెందారు. అనంతరం పోలీసు బలగాలు కుంబింగ్‌ను కొనసాగిస్తున్నాయి.ఈ నేపథ్యంలో బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందర్ రాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లొంగి పోతారా.. లేదంటే ఎన్‌కౌంటరై పోతారా అంటూ మావోయిస్టులకు ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉంటే ఛత్తీస్‌గఢ్‌లోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతాన్ని 25,000 మంది కేంద్ర భద్రతా బలగాలు చుట్టుముట్టాయని సమాచారం. మావోయిస్టు పార్టీ అగ్రనేతలు మాడవి హిడ్మా, దేవాను లక్ష్యంగా చేసుకుని బలగాలు కూంబింగ్ చేస్తున్నాయని తెలుస్తోంది.పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర బలగాల చర్యలను ఖండించింది. మాడవి హిడ్మ, దేవాను లక్ష్యంగా చేసుకుని అడవిని చుట్టుముట్టడం సరికాదని తెలిపింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటి వరకు 560 మందిని ఎన్‌కౌంటర్ల పేరుతో చంపారని, ఇది రాజ్యాంగ ఉల్లంఘన అని పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆరోపించింది.

వెంటనే 25 వేల మంది కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేసింది. మావోయిస్టులను సజీవంగా పట్టుకుంటే కోర్టులో హాజరుపరచాలని కూడా కోరింది. రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తూ పెసా, అటవీ చట్టాలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించింది. ఎవరైనా మావోయిస్టులు పట్టుబడితే వారిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని, వారికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టవద్దని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేసింది. మావోయిస్టులు సజీవంగా పట్టుబడి ఉంటే వెంటనే కోర్టులో హాజరుపరచాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది.

## రాముడు మావాడే.. శివుడూ మావాడే



**ఖాట్మండు-నవభూమి:** నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి శ్రీరాముడి జన్మస్థలంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు నేపాలీ గడ్డ పైనే పుట్టాడని అన్నారు. రాముడే కాకుండా, శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది కాదని, వాల్మీకి రామాయణంలోనే ఉందని చెప్పారు. ఖాట్మండులో సీపీఎన్-యూఎంఎల్ పర్యాటక, పౌర విమానయాన శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వాల్మీకి రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని, ఈ విషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించాల్సి పని లేదని అన్నారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ఓలి ప్రశ్నించారు. రాముడు పుట్టింది ఇక్కడే, ఆయన పుట్టిన స్థలం కూడా ఇక్కడే ఉందని చెప్పారు. రాముడు ఎందరికో దైవం అయినప్పటికీ దీనిని నేపాల్ చురుకుగా ప్రచారం చేయలేకపోయిందని అన్నారు. 'దీనిపై మాట్లాడేందుకు మనం సంకోచించాం. తగినంతగా ప్రచారం చేయలేకపోయాం. ఏదేమైనా రాముడిని ఆరాధించే వారికి ఆయన పుట్టిన స్థలం చాలా పవిత్రమైనది' అని నేపాల్ ప్రధాని అన్నారు. హిందూ పురాణాల్లో పేర్కొనే శివుడు, విశ్రామిత్రుడు కూడా నేపాల్ నుంచి వచ్చిన వారేనని ఆయన చెప్పారు. ఇది తానేదో చెబుతున్నది కాదని, విశ్వామిత్రుడు చతరాలో పుట్టినట్టు వాల్మీకి రామాయణం చెబుతోందని అన్నారు.

కాగా, నేపాల్ ప్రధాని ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. 2020 జూలైలో ఆయన నిజమైన అయోధ్య నేపాల్‌లోని చిత్వాన్ జిల్లా థోరిలో ఉంది అన్నారు. రామ జన్మభూమి నేపాల్‌లో ఉందని, చారిత్రక ప్రాంతాలను ఎక్కడెక్కడో ఉన్నట్టు చెప్పేవన్నీ కట్టుకథలేనని అన్నారు. వాల్మీకి ఆశ్రమం, వాల్మీకి నివసించింది కూడా నేపాల్‌లోనేనని, రిడీ ప్రాంతంలోనే దశరథ మహారాజు పుత్రకామేష్టి యాగం చేశారని అన్నారు. 'రాముడు ఇండియన్ కాదు, అయోధ్య నేపాల్‌లో ఉంది' అని ఓలీ ప్రకటించారు. రామాయణంపై విస్తృతమైన భౌగోళిక, సాంస్కృతిక అధ్యయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఓలి వ్యాఖ్యలపై గతంలోనూ సొంత పార్టీ నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి.

## క్షుద్రపూజల నెపంతో బిహార్‌లో ఐదుగురి హత్య



**పూర్ణియా-నవభూమి:** క్షుద్రపూజలు చేస్తున్నారనే నెపంతో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని గ్రామస్థులు హత్య చేశారు. అనంతరం మృతదేహాలకు నిప్పంటించారు. ఈ ఘటన పూర్ణియా జిల్లాలోని టెట్‌గామా గ్రామం లో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కుమారులలో ఒకరు ఇటీవల చనిపోగా, మరొకరు అనారోగ్యానికి గురయ్యారు.వీరికి గ్రామానికి చెందిన సీతాదేవి అనే మహిళ క్షుద్రపూజలు చేసిందనే అనుమానంతో 50 మంది గ్రామస్థులు అర్ధరాత్రి ఆమె ఇంటిపై దాడి చేశారు. ఈ దాడిలో సదరు మహిళ సహా ఆమె కుటుంబసభ్యులు ఐదుగురు మృతిచెందారు. అనంతరం గ్రామస్థులు ఆ మృతదేహాలకు నిప్పంటించారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటివరకు ఇద్దరిని అరెస్టు చేశారు.

## కుమార్తెలకు అనారోగ్య సమస్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:** అరుదైన జన్యువ్యాధితో బాధపడుతున్న తన ఇద్దరు కుమార్తెలకున్న ప్రత్యేక అవసరాల దృష్ట్యానే.. అధికారిక బంగ్లాను ఖాళీ చేయాలేదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. గతేడాది నవంబరులో రిటైరైన చంద్రచూడ్ ఇప్పటికీ సీజేఐ అధికారిక నివాసంలోనే ఉంటున్నారని, ఆయనను ఖాళీ చేయించాలని కేంద్రప్రభుత్వానికి సుప్రీంకోర్టు పాలనా విభాగం లేఖ రాసిన విషయం తెలిసిందే. దీనిపై చంద్రచూడ్ వివిధ మీడియా సంస్థలతో మాట్లాడుతూ.. తాను, తన భార్య కల్పన.. ప్రియాంక, మహి అనే ఇద్దరు బాలికలను గతంలో దత్తత తీసుకున్నామని, వారిరువురూ నెమలిన్ మయోపతి అనే అరుదైన జన్యువ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు.ఈ వ్యాధి వల్ల బాలికలిద్దరికీ కండరాలు, నాడీ, శ్వాస సంబంధమైన సమస్యలు తలెత్తుతుంటాయని.. ఈ వ్యాధికి ప్రస్తుతం చికిత్స లేదన్నారు. వారి ప్రత్యేక అవసరాల దృష్ట్యా.. అధికారిక నివాసంలో పలు మార్పులు చేశామని, రిటైర్మెంట్ తర్వాత అటువంటి ఇల్లు కోసం వెదికితే ఢిల్లీలో దొరకలేదన్నారు. పదవీ విరమణ తర్వాత తనకు ప్రభుత్వం కేటాయించిన భవంతిలో గత రెండేళ్లుగా ఎవరూ ఉండటం లేదని, ఆ భవనంలో మరమ్మతులు జరుగుతున్నాయని, అవి పూర్తి కాగానే దాంట్లోకి వెళ్తామన్నారు. కాగా, జస్టిస్ చంద్రచూడ్‌కు ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 | హైదరాబాద్ | బుధవారం | 09 । జులై । 2025







## రీసైకిల్డ్ ప్లాస్టిక్‌తో ప్రమాదం...

ప్లాస్టిక్ వాడడం మంచిది కాదని అందరికీ తెలుసు. అయినా ప్లాస్టిక్ వాడకం తగ్గడం లేదు. ఈ వస్తువుల వాడకం తీవ్రస్థాయికి చేరడంతో ప్లాస్టిక్ ఉత్పత్తిని తగ్గించడం కోసం రీసైక్లింగ్ విధానాన్ని వాడుకలోకి తీసుకొచ్చారు. అయితే ప్లాస్టిక్‌లోని 80 రకాల రసాయన సమ్మేళనాలు, విష పదార్థాలు రీసైకిల్ ప్రక్రియలో మరింత విషపూరితంగా మారి ఆ ఉత్పత్తులలోకి చేరతాయనే ఒక అధ్యయనం, జోర్నల్ ఆఫ్ హజార్డస్ మెటీరియల్స్‌లో తాజాగా ప్రచురితమైంది. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ ఉత్పత్తులు ఆ విష రసాయనాలను నీటిలోకి విడుదల చేస్తున్నాయనీ, ఆ రసాయనాలు ఊబకాయాన్నీ, క్యాన్సర్ల ముప్పునూ పెంచుతాయనీ పరిశోధకులు పేర్కొంటున్నారు. అలాగే హార్మోన్ల స్రావాలను తీవ్రంగా ప్రభావితం చేయడంతో పాటు పిల్లల్లో ఎదుగుదలను నిరోధించడం, శరీరం శక్తిని ఖర్చు చేసే వేగాన్ని దెబ్బ తీయడం, పునరుత్పత్తి వ్యవస్థను నిర్వీర్యం చేయడం లాంటి ముప్పులను పెంచుతాయని పరిశోధకులు కొన్ని ప్రయోగాల ద్వారా కనిపెట్టడం జరిగింది. ఇందుకోసం వారు ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి సేకరించిన రీసైకిల్డ్ ప్లాస్టిక్ పెల్లెట్స్‌ను 48 గంటల పాటు నీళ్లలో నానబెట్టారు. ఆ తర్వాత జెబ్రాఫిష్ లార్వేను ఐదు రోజుల పాటు ఆ నీళ్లకు బహిర్గతం చేశారు. ఈ ప్రయోగంలో, ఆ లార్వేలోని లిపిడ్ మెటబాలిజం, అంతఃస్రావ గ్రంథుల పనితీరుల్లో అవకతవకలు చోటు చేసుకోవడాన్ని వాళ్లు గమనించడం జరిగింది. కాబట్టి ప్లాస్టిక్, రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ వాడకానికి వీలైనంత దూరంగా ఉండడం ఉత్తమం.

# పట్టు చీరలు ఇలా పదిలం...

**పట్టుచీరని ఒకసారి కట్టుకుని విడిచిన తరవాత దానికి బాగా గాలి తగిలేలా ఆరేయాలి. తేమ, చల్లదనం లేకుండా పొడిగా ఆరిన తరవాతనే మడత పెట్టి భద్రపరచాలి. నాలుగైదుసార్లు కట్టుకున్న తరవాత చీరని డ్రైక్లీనింగ్ చేయించవచ్చు. దీనివల్ల పట్టు చీర మెరుపు పోకుండా ఉంటుంది.**



చీర మీద చిన్న మరకలు లేదా మురికి అంటితే అక్కడ మాత్రమే..... నీళ్లతో తడిపిన దూదితో తుడవాలి. కొద్దిగా గ్లిజరిన్ రాసి పలుచని బట్టతో తుడిచినా మరకలు పోతాయి.
పట్టు చీరని శుభ్రం చేయాలనుకుంటే మొదటిసారి మాత్రం డ్రైక్లీనింగ్ చేయించాలి. తరవాత తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నీళ్లలో ముంచి ఉతకవచ్చు. నీళ్లలో కొద్ది మోతాదులో బేబీ షాంపూని మాత్రమే కలపాలి. డిటర్జెంట్, సర్ఫ్ కలపకూడదు. చీరని నీళ్లలో ఎక్కువసేపు నాననివ్వకూడదు. చేతులతో గట్టిగా పిండకూడదు.
చీర కొనను నీళ్లలో ముంచి వేళ్లతో పిండి రంగు పోతున్నదీ లేనిదీ పరిశీలించాలి. రంగు వదులుతున్నట్లయితే ఒక బకెట్ నీళ్లలో పది చుక్కల నిమ్మరసం కలిపి అందులో చీర ముంచి వెంటనే తీసి నీడలో ఆరవేయాలి.
చీరని ఇస్త్రీ చేసేముందు దానిపై కొన్ని నీటి చుక్కలు చల్లితే ముడతలు తొంతరగా పోతాయి. పట్టుచీరని నేరుగా ఇస్త్రీ చేయకూడదు. చీరపై నూలు దుపట్టా లేదా పరిశుభ్రమైన తువాలు పరిచి దానిమీద ఇస్త్రీ చేయాలి. దీనివల్ల ఇస్త్రీ పెట్టె వేడికి జరీ నల్లబడకుండా ఉంటుంది.
పట్టుచీరని చక్కగా మడతపెట్టి సన్నని నూలు వస్త్రం లేదా తెల్లని కాగితంలో చుట్టి అలమరాలో పెట్టుకోవాలి. కనీసం మూడు నెలలకు ఒకసారైనా చీర మడతలను మార్చాలి. లేకుంటే మడతలపై చిరుగులు వస్తాయి.
పట్టుచీరలను అలమరాలో సర్దిన తరవాత వాటి మధ్యలో కలరా ఉండలు లేదంటే ఫ్యాబ్రిక్ ఫ్రెషనర్స్‌ను ఉంచాలి. దీనివల్ల పురుగులు చేరకుండా ఉంటాయి. గంధపు చెక్కను పలుచని గుడ్డలో చుట్టి పెడితే చీరలకు తేమ చేరకుండా ఉంటుంది. వాటికి మంచి సువాసన కూడా పడుతుంది.
పట్టుచీర మీద దగ్గరనుంచి పెర్ఫ్యూమ్‌ని స్ప్రే చేయకూడదు. దానిలోని రసాయనాల వల్ల జరీ పోగులు పాడయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఒక అడుగు దూరంలో ఉండి స్ప్రే చేయడం మంచిది.

# ఆరోగ్యానికి భరోసానిచ్చే అరటిపండు
## కొందరికి చేటుచేస్తుందని తెలుసా?



అనేక పోషకాలతో నిండిన అరటిపండు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఎనర్జీ బూస్టర్‌గానూ పనిచేస్తుంది. దీనిని రోజూ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండు పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బి6, ఫాస్పరస్ వంటి విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. జీర్ణశక్తిని బలోపేతం చేయడంతోపాటు ఎముకల బలానికీ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ ముందు ఉంటుంది. బరువుతోపాటు రక్తంలో చక్కెరనూ నియంత్రణలో ఉంచుతుంది. అయితే.. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న అరటిపండు.. కొందరికి అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది.
అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా బాధితులూ.. అరటిపండుకు దూరంగా ఉంటేనే మంచిది. అలాంటివారు అరటిపండు తింటే.. అలర్జీ రియాక్షన్స్ ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది.
మలబద్ధకం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా అరటిపండును మితంగానే తీసుకోవాలి. ఎక్కువగా తింటే.. మలబద్ధకం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా కడుపునొప్పి, గ్యాస్ సమస్యలు, కడుపుబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశమూ ఉంది.
కిడ్నీ సమస్యలతో బాధపడేవారు అరటిపండును ఎక్కువగా తినకూడదు. ఇందులో పొటాషియం అధికంగా లభిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే.. మూత్రపిండాలకు పొటాషియాన్ని విసర్జించడం కష్టమైపోతుంది.
అరటిపండులో ఉండే పొటాషియం.. బీపీ బాధితులకు చేటు చేస్తుంది. అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు ఈ పండును తినకుంటేనే మంచిది.
అధిక బరువుతో బాధపడేవారు, బరువు తగ్గుదామని అనుకునేవారు కూడా అరటిపండును ఎక్కువగా తినకూడదు. అరటిపండులో ఫ్రక్టోజ్ ఎక్కువ. దీంతో.. రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. అవి కొవ్వుగా మారి.. మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది.
అరటిపండులో చక్కెర శాతం ఎక్కువ. అందువల్ల.. మధుమేహ రోగులకు ఇది అంతగా మేలు చేయదు. కాబట్టి, డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు దీన్ని పక్కనపెట్టడమే మంచిది.

# మీ ఆభరణాలు నల్లగా మారాయా..



చాలా మంది అమ్మాయిలు ఆభరణాలను ధరించడానికి ఇష్టపడతారు. ఫంక్షన్ ఏదైనా సరే తాము ధరించే ఆభరణాలతో స్పెషల్‌గా కనిపించాలని ఎన్ని షాప్స్ అయినా సరే తిరిగి నచ్చిన వాటిని తీసుకుంటారు. అయితే, ఎంతో ఇష్టంగా ఆభరణాలు కొన్నప్పటికి కొంతకాలానికి అవి నల్లగా మారిపోతాయి. ఇది ఇబ్బందికి కారణం అవుతుంది. అయితే, మీ ఆభరణాలు కూడా నల్లగా మారాయా? మీరు చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని సులభమైన చిట్కాలతో మీ ఆభరణాలను కొత్తగా కనిపించేలా చేయవచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**బేకింగ్ సోడా..**
ఆభరణాలు కొత్తవిగా కనిపించడానికి మీరు బేకింగ్ సోడా ఉపయోగించవచ్చు. దీని కోసం, మీరు ఒక చిన్న గిన్నెలో బేకింగ్ సోడా తీసుకొని దానిలో కొంచెం నీరు వేసి పేస్ట్‌లా సిద్ధం చేసుకోవాలి. పాత టూత్ బ్రష్ లేదా మెత్తని గుడ్డ సహాయంతో, ఈ పేస్ట్‌ను అప్లై చేసి ఆభరణాలపై సున్నితంగా రుద్దాలి. కొంత సమయం తర్వాత ఆభరణాలను శుభ్రమైన నీటితో కడగాలి.

**వెనిగర్..**
వెనిగర్, నీటిని సమాన పరిమాణంలో తీసుకొని పేస్ట్ సిద్ధం చేయాలి. ఈ పేస్ట్‌ను పాత టూత్ బ్రష్‌పై అప్లై చేసి ఆభరణాలపై 5 నుంచి 10 నిమిషాల పాటు రుద్దాలి. దీని తర్వాత మీరు శుభ్రమైన నీటితో వాటిని కడగాలి. నీటితో కడిగిన తర్వాత, శుభ్రమైన గుడ్డ సహాయంతో ఆభరణాలను తుడవండి. సరిగ్గా శుభ్రం చేసినప్పుడు తేడాను మీరే చూడవచ్చు.

**టూత్‌పేస్ట్..**
పాత టూత్ బ్రష్‌పై కొద్దిగా టూత్‌పేస్ట్ రాసి ఆభరణాలపై సున్నితంగా రుద్దండి. కొంత సమయం తర్వాత ఆభరణాలను నీటితో కడగాలి. తర్వాత శుభ్రమైన గుడ్డ తీసుకొని నగలను తుడవండి.

**డిష్ వాష్ లిక్విడ్**
ఆభరణాలు కొత్తవిగా కనిపించడానికి మీరు డిష్ వాష్ లిక్విడ్ కూడా ఉపయోగించవచ్చు. దీని కోసం, మీరు డిష్ వాష్ లిక్విడ్‌లో మెత్తని గుడ్డను ముంచి ఆభరణాలపై తేలికగా రుద్దాలి. ఇలా చేయడం వల్ల ఆభరణాల నలుపు పోయి కొత్తదనం వస్తుంది.

**ఈ విషయాలను గుర్తుంచుకోండి**
ఆభరణాలను శుభ్రపరిచేటప్పుడు మీరు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ తడిగా ఉన్న బ్రష్‌ని ఉపయోగించడం, కఠినమైన రసాయనాలను నివారించడం, మృదువైన వస్త్రాన్ని ఉపయోగించడం, ఆభరణాలను ఎక్కువగా రుద్దడం వంటివి చేయవద్దు. పై చిట్కాల సహాయంతో, మీరు ఆభరణాల నల్లదనాన్ని సులభంగా తొలగించి, కొత్తదిగా చేసుకోవచ్చు.

# టీ జాలీని ఇలా శుభ్రం చేయాలి!



ఒక గిన్నెలో ఒక గ్లాసు వేడినీళ్లు పోయాలి. ఇందులో రెండు చెంచాల వెనిగర్ లేదా బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. ఈ నీళ్లలో టీ జాలీని మునిగేలా ఉంచాలి. అరగంట తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే జాలీ పూర్తిగా శుభ్రమవుతుంది.
టీ జాలీని ముందుగా నిమ్మచెక్కతో రుద్దాలి. పది నిమిషాల తరవాత పాత్రలు కడిగే లిక్విడ్ సోప్ పట్టించి తోమితే జాలీ తెల్లగా మెరుస్తుంది.
ఒక గిన్నెలో కొన్ని వేడి నీళ్లు పోయాలి. ఒక చెంచా బేకింగ్ పౌడర్, ఒక చెంచాడు పాత్రలు కడిగే లిక్విడ్ సోప్ వేసి బాగా కలపాలి. ఈ నీళ్లలో జాలీని ముంచి పదిహేను నిమిషాలు నానబెట్టాలి. తరవాత బ్రష్‌తో రుద్ది కడిగితే జాలీ కొత్తదానిలా మెరుస్తుంది.
టీ వడబోసిన తరవాత వెంటనే జాలీని పంపు నీళ్ల ధార కింద పెట్టి శుభ్రం చేయాలి. దీనివల్ల జాలీ ఎక్కువకాలం మన్నుతుంది.స్టవ్‌ను వెలిగించి బర్నర్ మీద జాలీని ఉంచి వేడి చేయాలి. దీనివల్ల జాలీలో ఇరుక్కున్న టీ పొడి అవశేషాలన్నీ కాలి రాలిపోతాయి. చల్లారిన తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగితే జాలీ శుభ్రపడుతుంది.ఒక గిన్నెలో రెండు చెంచాల బేకింగ్ పౌడర్ వేసి ఒక చెంచా నీళ్లు చిలకరిస్తూ బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జాలీ అంతటా పట్టించాలి. టూత్ బ్రష్‌తో రుద్ది ఆరనివ్వాలి. తరవాత జాలీ మీద రెండు చెంచాల వెనిగర్‌ను చల్లాలి. అయిదు నిమిషాల తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే జాలీ తెల్లగా మెరుస్తుంది.

# సాగర సమరానికి సై



ఆస్తా పూనియా... భారత నావికాదళంలో తొలి మహిళా ఫైటర్ పైలెట్‌గా చరిత్ర సృష్టించిన ఆమె త్రివిధ దళాల్లో విస్తరిస్తున్న నవ నారీ శక్తికి ప్రతీక. శ్రమించే తత్వం, కష్టపడే గుణం ఉంటే ఏదీ అసాధ్యం కాదంటున్న ఆస్తా ఎందరో యువతులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.
అది ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ నగరంలో ఒక మధ్యతరగతి కాలనీ. తమ ఇంటికి కాస్త ఎత్తులో దూసుకువెళ్తున్న విమానం శబ్దం ఎప్పుడు వినిపించినా చిన్నారి ఆస్తా పరుగులు పెడుతూ బయటికి వచ్చేది. విమానాలను అబ్బురంగా చూసేది. "ఏదో ఒక రోజు నేను అలాంటి విమానం నడుపుతాను" అని అమ్మకు, నాన్నకు చెప్పేది. ఆ కలను నిజం చేసుకోవడమే కాదు... దేశంలో తొలి మహిళా ఫైటర్ పైలెట్‌గా చరిత్రకెక్కింది. "ఇది చెప్పుకున్నంత సులువుగా జరిగిపోలేదు. తన కలను నిజం చేసుకోవడానికి ఆమె పడ్డ కష్టం ఎంతో ఉంది. చదువులో, ఆటల్లో తను ఎప్పుడూ ఫస్ట్. ఏ పనినైనా పూర్తి ఏకాగ్రతతో చేస్తుంది" అంటారు ఆమె కుటుంబ సభ్యులు.
ఆస్తాది సైనిక నేపథ్యం ఉన్న కుటుంబం కాదు. ఆమె ఇంజనీర్ కావాలని తల్లిదండ్రులు కోరుకున్నారు. వారి ఆలోచనలను గౌరవిస్తూ ఆమె బీటెక్ చేసింది. అదే సమయంలో... పైలెట్ కావాలనే తన కోరికను మరచిపోలేదు. బీటెక్ పూర్తి కాగానే.... 'షార్ట్ సర్వీస్ కమిషన్' (ఎస్‌సిసి) ద్వారా భారత నావికాదళంలో చేరింది. "నేవల్ ఏవియేషన్‌కు సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరం. దానికి నా ఇంజనీరింగ్ పునాది ఉపకరించింది" అని చెబుతుంది ఆస్తా. మొదట కేరళలోని ఎజిమలలో ఉన్న ప్రతిష్ఠాత్మకమైన 'ఇండియన్ నేవల్ అకాడమీ' (ఐఎన్ఎ)లో శిక్షణ పొందింది. ఆ తరువాత హైదరాబాద్‌లోని దుండిగల్ 'ఎయిర్ ఫోర్స్ అకాడమీ'లో ప్రాథమిక వైమానిక శిక్షణ తీసుకుంది. సైనిక విమానాలు నడపడంలో తొలి పాఠాలు అక్కడే నేర్చుకుంది. ఆ తరువాత విశాఖపట్నంలోని 'ఐఎన్ఎస డేగా'లో హాక్ అడ్వాన్స్‌డ్ జెట్ ట్రైనర్ (ఎజెటి) మీద అడ్వాన్స్‌డ్ ఫ్లయింగ్, ఆ తరువాత ఫైటర్ ఫైటర్ పైలెట్‌గా ఎదురయ్యే సవాళ్ళకు సిద్ధం కావడం కోసం అవసరమైన 'సెకెండ్ బేసిక్ హాక్ కన్వర్షన్ కోర్సు'లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. క్వాలిఫైడ్ నేవల్ ఏవియేటర్‌కు గుర్తింపు చిహ్నమైన 'గోల్డ్ ఆఫ్ వింగ్స్'ను ఈ నెల మూడో తేదీన రియర్ అడ్మిరల్ జనక్ బెల్వీ చేతుల మీదుగా అందుకొని, అది సాధించిన తొలి మహిళగా గుర్తింపు పొందింది.ఇది ఆస్తా వ్యక్తిగతమైన ఘనత మాత్రమే కాదు, భారత రక్షణ దళాల్లో నారీ శక్తిని... మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా, 'మారిటైమ్ ఇండియా విజన్ – 2030' లక్ష్యాల దిశగా వేసిన గట్టి అడుగు కూడా. ఇక 'హాక్ ఏజేటీ' మీద కూడా శిక్షణ పొందిన తరువాత మిగ్29 కె ని నడపడానికి ఆస్తాకు పూర్తి అర్హత లభిస్తుంది. ఐఎన్ఎస విక్రాంత్, ఐఎన్ఎస విక్రమాదిత్య లాంటి విమాన వాహక నౌకల నుంచి ప్రయోగించే యుద్ధ విమానాలను నడిపిస్తూ... సరిహద్దుల భద్రతలో కీలక పాత్ర పోషించే అవకాశాన్ని ఆమె అందుకుంటుంది. "ఇది ఉద్వేగభరితమైన క్షణం. దేశ రక్షణలో భాగం కావడం గర్వంగా ఉంది" అంటున్న ఆస్తా... ఎంతోమంది యువతులకు స్ఫూర్తిప్రదాత అవుతుందనడంలో సందేహం లేదు.

# స్మార్ట్ కమ్యూనిటీ రేడియో

గ్రామీణ జీవితాల్లో మార్పు కోసం చిన్న ప్రయత్నంగా 15 ఏళ్ల క్రితం అర్చనాకపూర్ ప్రారంభించిన స్మార్ట్ కమ్యూనిటీ రేడియో... విశ్వసనీయ సమాచారం అందించడంతో పాటు ప్రతి సమస్యకు సహేతుకమైన పరిష్కారాన్ని సూచించే మాధ్యమంగా ఎదిగింది. వినోదం నుంచి విజ్ఞానం వరకూ రోజూ పధ్నాలుగు గంటల ప్రసారాలతో జనం కోసం జనమే నిర్వహించుకుంటున్న ఈ నెట్‌వర్క్ లక్షలాది జీవితాలతో పెనవేసుకుంది.
గర్భంతో ఉన్నప్పుడు ఉపవాసం చేయవచ్చా? మానేస్తే... నిర్ణీతమైన రోజుల్లో కచ్చితంగా ఉపవాసం పాటించాలనే సంప్రదాయానికి భంగం కలిగించినట్టా? కొనసాగిస్తే మరి తనకు, తనలోపల పెరుగుతున్న బిడ్డకు పోషణ ఎలా?... హరియాణాలోని ఒక గర్భిణిని ఈ ప్రశ్నలు సతమతం చేశాయి. తనకు దగ్గర్లో ఉన్న రేడియో కమ్యూనిటీ సభ్యులకు తన సందేహాన్ని ఆమె వివరించారు. వారు వెంటనే తమ రేడియోలో ఈ విషయాన్ని ప్రసారం చేశారు. కొద్దిసేపటికే స్థానిక మత పెద్ద స్పందించారు. "నిర్ణీతమైన రోజుల్లో ఉపవాసాలు తప్పనిసరి అయినప్పటికీ... గర్భిణులు దాన్ని పాటించకపోయినా అపచారం కాదు" అని స్పష్టం చేశారు. ఇదొక్కటే కాదు... ఆరోగ్య, వ్యవసాయ సమస్యలు, స్త్రీ–పురుష సంబంధాలు, గృహహింస, మహిళలపై వేధింపులు వాతావరణ మార్పులు, వివిధ కార్యక్రమాల్లో పౌర భాగస్వామ్యం... ఇలా ఎన్నో అంశాలకు 'స్మార్ట్ కమ్యూనిటీ రేడియో నెట్‌వర్క్' ఒక చర్చాస్థలి, పరిష్కార వేదిక. ఢిల్లీకి చెందిన అర్చనాకపూర్ స్థాపించిన ఈ నెట్‌వర్క్ వచ్చే సెప్టెంబర్‌కు పదిహేనేళ్ళు పూర్తి చేసుకోబోతోంది.అర్చనాకపూర్ ఒక సామాజిక కార్యకర్త, రచయిత, పుస్తక ప్రచురణకర్త, ఫిలిమ్ మేకర్. ఆమె, ఆమె బృందం హరియాణాలోని సుమారు వంద గ్రామాల్లో విద్య, జీవనోపాధికి సంబంధించి వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల్లో స్వచ్ఛందంగా పని చేసేవారు. అయితే... ప్రభుత్వ పాజెక్టుల్లో ఎన్జీవోల భాగస్వామ్యాన్ని అక్కడి ప్రభుత్వం రద్దు చేసింది. ఏది ఏమైనప్పటికీ గ్రామీణ ప్రజలకు సేవలందించాలనే సంకల్పంతో... 2010 సెప్టెంబర్‌లో 'రేడియో మేవాట్'ను ఆమె ప్రారంభించారు. "మేవాట్ (ప్రస్తుతం నెహ్ జిల్లా) సామాజికంగా, అక్షరాస్యతపరంగా... ఇలా అన్ని విధాలా వెనుకబడిన జిల్లా. సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలు ఎక్కువ. రోజులో సగం సమయం విద్యుత్ సరఫరాకు కూడా జనం నోచుకొనేవారు కాదు. ఆరోగ్యాలు అంతంతమాత్రమే. వారి జీవితాల్లో మార్పుకోసమే ఆ జిల్లాను ఎంచుకున్నాను" అని చెబుతారు అర్చన. మొదట్లో రెండు గంటల ప్రసారాలతో ఈ కమ్యూనిటీ రేడియో ప్రారంభమయింది. ఇప్పుడు రోజూ పధ్నాలుగు గంటల సేపు వివిధ స్థానిక అంశాలపై కార్యక్రమాలు జరుగుతున్నాయి. నెహ్ జిల్లాలోని 168 గ్రామాలకు చెందిన దాదాపు ఆరున్నర లక్షల మంది శ్రోతలు నిత్యం దీనితో మమేకం అవుతున్నారు.ఈ కమ్యూనిటీ రేడియో నెట్‌వర్క్ అన్ని కార్యక్రమాల్లోనూ ప్రజలు తమ అభిప్రాయాలు వెల్లడించవచ్చు. వీలైనంత వరకూ అన్ని గ్రామాల్లోనూ కమ్యూనిటీ మెంబర్స్ వీటిని నడుపుతారు. గ్రామాల్లోని సమస్యలను స్థానికులు చెబితే... వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి, వారి సమాధానాలను కూడా ప్రసారం చేస్తారు. నిరక్షరాస్యుల కోసం రేడియో ట్యూషన్ ఉంది. వయోధికులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను, అనుభవాలను వివరిస్తారు, సలహాలు ఇస్తారు. వైద్య సిబ్బంది ఆరోగ్యానికి సంబంధించిన వివిధ అంశాల గురించి, పిల్లల పెంపకం గురించి, గర్భిణులు, బాలింతలకు జాగ్రత్తల గురించి, నెలసరి సమస్యల పరిష్కారం గురించి, మానసిక ఆరోగ్యం గురించి వివరిస్తారు. గృహహింస, మహిళల పట్ల వేధింపులను కూడా ఇప్పుడు నిర్భయంగా చర్చించి, తగిన చర్యలు తీసుకుంటున్నారు. యువతకు పోటీ పరీక్షల గురించి, ఉద్యోగావకాశాల గురించి, రైతులకు వ్యవసాయ సంబంధమైన అంశాల గురించి సమాచారం అందిస్తున్నారు. పోషకాలతో కూడిన వంటల్లాంటి అంశాలు, కథలు, కవితలు, చిన్న నాటకాల్లాంటి సాంస్కృతిక



కార్యక్రమాలు సరేసరి. రోడ్లు, మంచినీరు, పారిశుధ్యం, పాఠశాలల్లో సౌకర్యాలు... ఇలా ఎన్నో సమస్యలు కమ్యూనిటీ రేడియో ద్వారా అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్ళి పరిష్కరించుకుంటున్నారు.
"ప్రస్తుతం పలు కేంద్ర ప్రభుత్వ శాఖలు, యునెస్కోతో పాటు అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్, గేట్స్‌ఫౌండేషన్ తదితర ప్రసిద్ధ సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో వారి సాయంతో ఎనభైకి పైగా రేడియో స్టేషన్లను నిర్వహిస్తున్నాం. మాకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ నుంచి రెండు జాతీయ పురస్కారాలు లభించాయి. యునెస్కో నుంచి ప్రత్యేక ప్రశంసలు లభించాయి. ఇది మాకు గర్వకారణంగా భావిస్తున్నా. 'రేడియో మేవాట్'ను మేము ప్రారంభించినప్పుడు సోషల్ మీడియా ఇంత విస్తృతంగా లేదు. ఇప్పుడు దాదాపు అందరి దగ్గరా స్మార్ట్ ఫోన్లు ఉన్నాయి. దానిలో అవాంఛనీయమైన, అశాస్త్రీయమైన విషయాలెన్నో కనిపిస్తున్నాయి. అక్షరాస్యత, అవగాహన కొరవడిన గ్రామీణులపై ఇవి దుష్ప్రభావం చూపుతాయి. ఇలాంటి సమయాల్లో... 'ఏది నిజం? దేన్ని నమ్మాలి?' అనే మీమాంసలో ఉన్నవారికి విశ్వసనీయమైన దారి చూపడం మన బాధ్యత. ప్రధాన మీడియా పట్టించుకోని ఎన్నో గ్రామీణ సమస్యలను మా కమ్యూనిటీ రేడియో వెలుగులోకి తెస్తోంది. ఒక వ్యవస్థను నేను ఏర్పాటు చేశాను. ఇప్పుడు కంటెంట్ రూపకల్పనతో సహ ప్రతి బాధ్యతను స్థానికంగా ఉన్న 'కమ్యూనిటీ మెంబర్స్' చూసుకుంటున్నారు. ప్రజల జీవితానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ మా నెట్‌వర్క్ ప్రతిబింబిస్తుంది.

# నేరేడు ప్రయోజనాలెన్నో



**1. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడతాయి:**
నేరేడు పళ్లలో ఉండే జాంబోలిన్, జాంబోసిన్ అనే ఫైటో కెమికల్స్ శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడంలో ఎంతో ఉపయోగపడుతుంది.

**2. రక్తపోటు నియంత్రణ:**
ఈ పండ్లలో ఉండే పొటాషియం ధాతువు రక్తపోటు స్థాయిని సమతుల్యం చేస్తుంది. హైబిపి ఉన్నవారు దీన్ని తీసుకోవచ్చు.

**3. గుండె ఆరోగ్యానికి కలసివచ్చే పండు:**
నేరేడు పండ్లలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇది గుండె జబ్బుల రిస్క్ తగ్గించడంలో ఉపయోగకరంగా ఉంటుంది.

**4. జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది:**
ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల పేగుల కదలిక బాగా జరుగుతుంది. ???? సమస్యలు తగ్గుతాయి.

**5. రోగనిరోధక శక్తిని పెంచుతుంది:**
విటమిన్ యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి కణాలను రక్షిస్తాయి.

**6. రక్తహీనతకు చెక్:**
నేరేడు పళ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది హీమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. అణిమితులైన వారికి ఇది మంచి ఆహార పదార్థం.

**7. ఎముకల ఆరోగ్యం:**
కాల్షియం, పొటాషియం అధికంగా ఉండటంతో ఎముకలు, దంతాలు బలంగా ఉండేందుకు సహాయపడతాయి.

**8.నోటిలోని ఇన్ఫెక్షన్లకు అడ్డుగోడ:**
నేరేడు పండ్లలోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోటి దుర్వాసన, మాడుపోక, గింగివిటిస్ లాంటి సమస్యలపై ప్రభావవంతంగా పనిచేస్తాయి.

**9. జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది:**
మాడు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన పోషకాలు ఇందులో ఉన్నాయి. మాడుపై ఇన్ఫెక్షన్లను తగ్గించి జుట్టు పెరుగుదలకి సహాయపడతాయి.

**10. చర్మం మెరిసేలా చేస్తాయి:**
నేరేడు పళ్లలోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని శుభ్రపరుస్తాయి. మచ్చలు తగ్గించి, సహజంగా చర్మాన్ని మెరిసేలా చేస్తాయి.




# ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు.. ఈ రోజు టాప్ స్టాక్స్




**ముంబై-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పన్నుల పెంపు పేరు చెప్పి బెదిరిస్తుండడంతో అంతర్జాతీయ మార్కెట్లు అప్రమత్తంగా కదలాడుతున్నాయి. ఈ రోజు ఆసియా మార్కెట్లన్నీ ఊగిసలాట ధోరణిలోనే కదులుతున్నాయి. అదే రీతిలో భారత స్టాక్ మార్కెట్లు కూడా ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్నాయి. లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. బ్యాంకింగ్ రంగం మాత్రమే లాభాలతో ఉంది. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. సోమవారం ముగింపు (83, 442)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 2 పాయింట్ల స్వల్ప పాయింట్ల నష్టంతో 83, 440 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 9 పాయింట్ల స్వల్ప నష్టంతో 25, 451 వద్ద కొనసాగుతోంది. ట్రంప్ పోకడలతో సోమవారం అమెరికా మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ట్రంప్ కొత్తగా 14 దేశాలపై సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11
హైదరాబాద్
బుధవారం
09 । జులై । 2025

## మొబైల్ వినియోగదారులకు అలర్ట్.. పెరగనున్న రీఛార్జ్ ప్లాన్స్ ధరలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇప్పటికే మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతున్నారా? అయితే మీకు మరింత బ్యాడ్ న్యూస్. ఈ ఏడాది డిసెంబర్ నాటికి జియో ఎయిర్‌టెల్ మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలు 10 నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ప్రముఖ బ్రోకరేజీ సంస్థ జెఫ్రీస్ అంచానా వేసింది. 2024 జులైలో టెలికాం సంస్థలు మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచాయి. ఏడాదిగా అవే ప్లాన్లు కొనసాగుతున్నాయి. మరో ఆరు నెలలో 5జీ నెట్‌వర్క్‌కు అనువుగా ధరల పెంపు ఉండొచ్చని జెఫ్రీస్ అంచానా వేస్తోంది.

మొబైల్ కనెక్షన్ల సంఖ్య ఈ ఏడాది మే నెల నాటికి 108 కోట్లకు చేరింది. గత 29 నెలల్లో ఇదే గరిష్ట స్థాయి. ఈ కనెక్షన్లలో రిలయన్స్ జియో మార్కెట్ వాటా 53 శాతం కాగా, ఎయిర్‌టెల్ మార్కెట్ షేర్ 36 శాతం. మే నెలలో రిలయన్స్ జియోకు 55 లక్షల మంది వినియోగదారులు అదనంగా పెరిగారు. అలాగే ఎయిర్‌టెల్‌కు 13 లక్షల మంది చందాదారులు జత కలిశారు. ఈ మేరకు వోడాఫోన్ ఐడియా నుంచి వినియోగదారులు భారీగా ఈ రెండు టెలికాం నెట్‌వర్క్‌లకు మారిపోయారు.

జియో, ఎయిర్‌టెల్ సంస్థలకు అదనంగా వినియోగదారులు పెరుగుతున్నందున ధరలు పెంచేందుకు ఇదే అనువైన సమయమని జెఫ్రీస్ అంచనా వేసింది. దీంతో ప్రస్తుతం ఉన్న ప్లాన్‌తో పోల్చుకుంటే 10 నుంచి 12 శాతం మేర ధరలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. వేగం, డేటా వినియోగం, సమయం ఆధారంగా ధరలను పెంచుతారని అంచనా వేస్తోంది.

## మరింత తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవలి కాలంలో ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం వెండి (ధరలు ప్రస్తుతం దిగి వస్తున్నాయి. గత వారం లక్ష రూపాయలను దాటేసిన బంగారం ప్రస్తుతం 98 వేలకు దిగి వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జులై 8న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 98, 280కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 90, 100కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 24 క్యారెట్ల బంగారం ధరం రూ.600 మేర, 22 క్యారెట్ల బంగారం ధర రూ.500 మేర తగ్గింది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 98, 430కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 90, 240కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 98, 280కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 90, 100కి చేరింది. వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)


హైదరాబాద్‌లో రూ. 98, 280, రూ. 90, 100
విజయవాడలో రూ. 98, 280, రూ. 90, 100
ఢిల్లీలో రూ. 98, 430, రూ. 90, 240
ముంబైలో రూ. 98, 280, రూ. 90, 100
వడోదరలో రూ. 98, 320, రూ. 90, 140
కోల్‌కతాలో రూ. 98, 280, రూ. 90, 100
చెన్నైలో రూ. 98, 280, రూ. 90, 100
బెంగళూరులో రూ. 98, 280, రూ. 90, 100
కేరళలో రూ. 98, 280, రూ. 90, 100
పుణెలో రూ. 98, 280, రూ. 90, 100

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)



హైదరాబాద్‌లో రూ. 1, 19, 900
విజయవాడలో రూ. 1, 19, 900
ఢిల్లీలో రూ. 1, 09, 900
చెన్నైలో రూ. 1, 19, 900
కోల్‌కతాలో రూ. 1, 19, 900
కేరళలో రూ. 1, 19, 900
ముంబైలో రూ. 1, 09, 900
బెంగళూరులో రూ. 1, 09, 900
వడోదరలో రూ. 1, 09, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 09, 900

## వింటేజ్ కాఫీ రూ.215 కోట్ల




## సమీకరణ

**హైదరాబాద్-నవభూమి:** ప్రిఫరెన్షియల్ పద్ధతిలో ఈక్విటీ షేర్లు, కన్వర్టబుల్ వారంట్ల జారీ ద్వారా రూ.215.76 కోట్ల సమీకరణకు బోర్డు సభ్యుల నుంచి ఆమోదం లభించిందని హైదరాబాద్‌కు చెందిన వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ (వీసీబీఎల్) సోమవారం వెల్లడించింది. అయితే, ఈ ఇష్యూకు షేర్‌హోల్డర్లతో పాటు ఇతర అనుమతులు ఇంకా రావాల్సి ఉందని కంపెనీ స్పష్టం చేసింది. ఈ ఇష్యూ ద్వారా సమీకరించనున్న నిధులను 5,000 ఎంటీపీఏ సామర్థ్యంతో ఫ్రీజ్ డ్రైడ్ కాఫీ ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగించనున్నట్లు తెలిపింది. అంతేకాకుండా ప్రీమియం కాఫీ విభాగంలో మెరుగైన మార్కెట్ వాటాను దక్కించుకునేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొంది. కాగా, కంపెనీకి చెందిన స్ప్రే డ్రైడ్ అండ్ అగ్లోమెరాటెడ్ కాఫీ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతమున్న 6,500 ఎంటీపీఏ నుంచి 2026

# దేశంలో అత్యంత సరసమైన 4-చక్రాల మినీ-ట్రక్ ఏస్ ప్రోను ఆవిష్కరించిన టాటా మోటార్స్






**హైదరాబాద్-నవభూమి:** భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు అయిన టాటా మోటార్స్ సరికొత్త టాటా ఏస్ ప్రోను ప్రారంభించడం ద్వారా కార్గో మొబిలిటీలో కొత్త మైలురాయిని సృష్టిస్తూ, చిన్న కార్గో మొబిలిటీలో పరివర్తన యుగానికి నాంది పలికింది. కేవలం 3.99 లక్షల సాటిలేని ప్రారంభ ధరతో, టాటా ఏస్ ప్రో భారతదేశంలో అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్. ఇది అసాధారణ సామర్థ్యం, సాటిలేని బహుముఖ ప్రజ్ఞ మరియు ఉన్నతమైన విలువను అందిస్తుంది.కొత్త తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన టాటా ఏస్ ప్రో పెట్రోల్, రెండు రకాల ఇంధనం మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభిస్తుంది – ఇది వినియోగదారులకు వారి వ్యాపార అవసరాలకు అనువైన ఉత్పాదనను ఎంచుకునే సౌలభ్యాన్ని అందిస్తుంది.దేశవ్యాప్తంగా ఉన్న టాటా మోటార్స్ 1250 వాణిజ్య వాహనాల అమ్మకాల టచ్‌పాయింట్లలో లేదా టాటా మోటార్స్ ఆన్‌లైన్ అమ్మకాల ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లీట్ వెర్స్‌లో కస్టమర్లు తమకు నచ్చిన ఏస్ ప్రో వేరియంట్‌ను బుక్ చేసుకోవచ్చు. టాటా ఏస్ ప్రో యాజ మాన్యాన్ని సౌకర్యవంతంగా చేయడానికి, టాటా మోటార్స్ ప్రముఖ బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలతో కలిసి పనిచేసి, త్వరిత రుణ ఆమోదాలు, సౌకర్యవంతమైన ఈఎంఐ ఎంపికలు, మెరుగైన నిధుల మద్దతుతో సహా విభిన్న కస్టమర్ అవసరాలకు అనుగుణంగా తిరుగులేని ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందిస్తోంది.ఏస్ ప్రోను ప్రారంభిస్తూ, టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ గిరీష్ వాఘ్ మాట్లాడుతూ, "టాటా ఏస్ ప్రారంభం భారతదేశంలో కార్గో మొబిలిటీని విప్లవాత్మకంగా మార్చింది. పురోగతి, అవకాశాల చిహ్నంగా ఇది గత రెండు దశాబ్దాలుగా25 లక్షలకు పైగా వ్యవస్థాపకులను విజయవంతంగా శక్తివంతం చేసింది. కొత్త తరం కలలు కనేవారి కోసం సరికొత్త టాటా ఏస్ ప్రోతో మేం ఈ వారస త్వాన్ని నిర్మిస్తున్నాం. సుస్థిరత్వం, భద్రత, లాభదాయకత కోసం రూపొందించబడిన ఏస్ ప్రో, వారి భవిష్యత్తును చూసుకోవ డానికి సిద్ధంగా ఉన్న ఔత్సాహిక వ్యవస్థాపకుల ఆశయాలను నెరవేర్చడానికి ఎక్కువ సంపాదన సామర్థ్యాన్ని అందిస్తుంది" అని అన్నారు.టాటా ఏస్ ప్రో గురించి టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ ఎస్‌సివీపీయూ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ పినాకి హల్దార్ మాట్లాడుతూ, "ప్రయోజనాత్మకమైన టాటా ఏస్ ప్రోను కస్టమర్ అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు. విభిన్న శ్రేణి ఉపయోగాలను తీర్చడానికి రూపొందించారు. ఇది లక్షల కిలోమీటర్లు విస్తరించిన వివిధ భూభాగాలు, వాతావరణ పరిస్థితులలో కఠినమైన పరీక్షలకు గురైంది. బహుళ-ఇంధన ఎంపికలు, అందుబాటు ధర, మెరుగైన డ్రైవింగ్ సామర్థ్యంతో, టాటా ఏస్ ప్రో విభిన్న వినియోగ సందర్భాలలో అత్యుత్తమ విలువను అందిస్తుంది. విశ్వసనీయమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మొబిలిటీ పరిష్కారాలతో వ్యవస్థాపకులు, చిన్న వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లడంలో టాటా మోటార్స్ యొక్క నిబద్ధతను బలోపేతం చేసేందుకు మా పోర్ట్‌ఫోలియోకు ఇది ఒక వ్యూహాత్మక జోడింపుగా ఉంది. పొడవైన తీరప్రాంతం, పోర్ట్ ఆధారిత వాణిజ్యం, పెరుగుతున్న ఎం ఎస్‌ఎంఈ పర్యావరణ వ్యవస్థతో ఆంధ్రప్రదేశ్, టాటా ఏస్ ప్రో శ్రేణికి ఆకర్షణీయమైన అనువైన ప్రాంతాన్ని అందిస్తుంది. ఫార్మాస్యూటి కల్స్, పాడి పరిశ్రమ, వ్యవసాయ-ఎగుమతులకు ప్రధాన కేంద్రాలు అయిన విశాఖపట్నం, నెల్లూరు, విజయవాడ వంటి నగరాలు వ్యవసాయం మొదలుకొని పోర్టు మరియు ఇంట్రా-సిటీ కారిడార్‌లలో ముమ్మరమైన లాజిస్టిక్స్ కార్యకలాపాలను చూస్తున్నాయి. ఈ ఇంధన-స్పృహ కలిగిన మార్కెట్లలో, టాటా ఏస్ ప్రో బై-ఫ్యూయల్ ఒక ఆదర్శవంతమైన ఉత్పాదనను అంది స్తుంది. రోజువారీ నిర్వహణ ఖర్చులను నమ్మదగిన పనితీరుతో సమతుల్యం చేస్తుంది మరియు రోడ్డు మీద గంటల తరబడి క్యాబిన్‌లో గడపడాన్ని సౌకర్యవంతమైందిగా, సురక్షితమైందిగా చేస్తుంది" అని అన్నారు.తూర్పు తీర ఆర్థిక కారిడార్‌లో భాగంగా, విజయవాడ, గుంటూరులతో పాటు అమరావతి యొక్క ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, రాష్ట్ర తదుపరి ఆర్థిక విస్తరణకు దారితీయడానికి సిద్ధంగా ఉంది. ఈ అభివృద్ధి చెందుతున్న వాణిజ్య, పరిపాలనా కేంద్రాల లో, శుభ్రమైన, అనుసంధానించబడిన, నమ్మదగిన చలనశీలత అవసరం తీవ్రంగా పెరుగుతోంది. ఫ్లీట్ ఎడ్జ్ కనెక్ట్ చేయబడిన వాహన ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించబడిన తన సున్నా-ఉద్గార కార్యకలాపాలతో, తక్కువ నిర్వహణ ఉనికితో ఎఫ్‌ఎంసీజీ, ఎల్పీజీ, కొరియర్ డెలివరీలో క్లోజ్డ్-లూప్ లాజిస్టిక్స్ డిమాండ్లను ఏస్ ప్రో ఈవీ తీరుస్తుంది. గ్రామీణ, సెమీ-అర్బన్ బెల్ట్‌లలోని సూక్ష్మ-వ్యవస్థాపకులకు టాటా ఏస్ ప్రో పెట్రోల్ వాణిజ్య యాజమాన్యంలోకి నమ్మదగిన మొదటి అడుగుగా పనిచేస్తుంది. ఇంధన -సమర్థవంతమైన ఇంజిన్, నాలుగు చక్రాల స్థిరత్వం, డ్రైవింగ్ సౌలభ్యం, స్టార్ గురు నెట్‌వర్క్ మరియు టాటా మోటార్స్ యొక్క సాటిలేని సేవ, మద్దతును అందిస్తుంది. రద్దీగా ఉండే పట్టణ వీధులలో ప్రయాణించినా లేదా పొడవైన వ్యవసాయ మార్గాలను దాటినా, ఏస్ ప్రో శ్రేణి ఆంధ్రప్రదేశ్ అంతటా వ్యాపారాలను ఎక్కువ సామర్థ్యం, భద్రత, విశ్వాసంతో కదలడానికి వీలు కల్పిస్తుంది.

## ఇ-పాన్ కార్డ్ డౌన్‌లోడ్.. మీకు ఈ-మెయిల్ వచ్చిందా?




**హైదరాబాద్-నవభూమి:** ఆర్థిక లావాదేవీలు నిర్వహించేందుకు పాన్ కార్డ్ తప్పనిసరిగా ఉండాలి. బ్యాంకులో డబ్బులు వేయాలన్నా, తీయాలన్నా పాన్ కార్డు చూపించాల్సిందే. ఇప్పుడు పాన్ కార్డు తీసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. అలాగే ఆదాయపు పన్ను శాఖ సైతం పాన్ కార్డులకు సంబంధించి ఎప్పటికప్పుడు కొత్త కొత్త సేవలు అందుబాటులోకి తెస్తోంది. ఆన్‌లైన్ ద్వారా ఇ-పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తోంది. మరి ఇ- పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ మీకు ఈ-మెయిల్ వచ్చిందా? తస్మాత్ జాగ్రత్త. ఈ తరహా ఈ-మెయిల్స్ వస్తే అప్రమత్తం కావాలి. సైబర్ నేరగాళ్లు మిమ్మల్ని తప్పుదోవపట్టించి బ్యాంక్ అకౌంట్ ఖాళీ చేయవచ్చు. ఈ-పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఈ-మెయిల్స్ పంపించదు. అలా వస్తున్న మెయిల్స్ నకిలీవని కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ఈ తరహా ఆర్థిక సమాచారానికి సంబంధించిన ఈ-మెయిల్స్, లింకులు, కాల్స్, ఎస్ఎంఎస్‌లకు స్పందించవద్దని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం తెలిపింది. పాన్ కార్డు ఉన్న వారికి కొన్ని సూచనలు చేసింది. అవేంటో తెలుసుకుందాం.

ఆదాయపు పన్ను శాఖ ఎప్పుడూ ఈ-మెయిల్ ద్వారా వ్యక్తిగత వివరాలు ఇవ్వాలని కోరదని తెలిపింది. పిన్ నంబర్లు, పాస్ వర్డ్స్, క్రెడిట్ కార్డుల నంబర్లు, బ్యాంక్ సహా ఇతర ఆర్థిక ఖాతాల వివరాలను యాక్సిస్ చేసే సమాచారం ఇవ్వాలని ఐటీ శాఖ కోరదని గుర్తుంచుకోవాలని సూచించింది. ఐటీ శాఖ అధికారులమని చెప్పుకొనే వ్యక్తుల నుంచి ఏదైనా ఈ-మెయిల్ వచ్చినా స్పందించవద్దని కోరింది. అలాంటి మెయిల్స్‌లో అటాచ్‌మెంట్లను ఓపెన్ చేయొద్దని, వాటిలో కంప్యూటర్ కి హాని కలిగించే కోడ్ ఉండొచ్చని సూచించింది. వీటి ద్వారా మీ కంప్యూటర్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.ఎస్ఎంఎస్, మెయిల్ ద్వారా ఏవైనా లింకులు వస్తే వాటిని క్లిక్ చేయొద్దని కేంద్రం తెలిపింది. అనుమానాస్పద ఈ-మెయిల్, ఫిషింగ్ వెబ్‌సైట్లలోని లింకులపై క్లిక్ చేస్తే బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉంటుంది. అలాగే వాటిల్లో అకౌంట్ నంబర్లు, క్రెడిట్ కార్డుల నంబర్లను ఎంటర్ చేయొద్దని తెలిపింది. అలాగే లింకులను మీ బ్రౌజర్‌లో సర్చ్ చేయొద్దనిసూచించింది. కంప్యూటర్లలో యాంటీ వైరస్ సాఫ్ట్ వేర్ వాడాలని, ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని కోరింది.

## ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారా? ఐటీ శాఖ గొప్ప నిర్ణయం.. ఇక నో టెన్షన్!





**హైదరాబాద్-నవభూమి:** మీరు ఐటీ రిటర్నులు ఫైల్ చేసేందుకు సిద్ధమవుతున్నారా? ఐటీఆర్ ఫైల్ చేసి రీఫండ్ కోసం వేచి చూస్తున్నారా? అయితే, ఈ విషయం మీరు కచ్చితంగా తెలుసుకోవాలి. ఐటీ రిటర్నుల్లో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు పరిష్కరించేందుకు ఆదాయపు పన్ను శాఖ గొప్ప నిర్ణయం తీసుకుంది. సరికొత్త సర్వీసెస్ అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి సెప్టెంబర్ 15, 2025 గడువుకు ముందుగానే 'టాక్స్‌అసిస్ట్' పేరుతో ఒక సహాయక సేవను ప్రారంభించింది. పన్ను చెల్లింపుదారులకు ప్రశ్నలు, నోటీసుల విషయంలో సహాయం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించింది. చెల్లింపుదారులకు ముఖ్యమైన నోటీసులు లేదా ఇతర పన్ను సంబంధిత చర్యల గురించి గుర్తు చేస్తూ సందేశాలు లేదా ఇమెయిల్‌లను పంపుతుంది. ఆదాయపు పన్ను శాఖ తాజా కార్యక్రమాన్ని వివరిస్తూ.. 'మీ అన్ని పన్ను సమస్యలకు మీ సహాయకుడిగా టాక్స్‌అసిస్ట్‌ను పరిచయం చేస్తున్నాము! ఇది శాఖాపరమైన సమాచారాన్ని తెలుసుకోవడానికి, మీ ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించడానికి, ముఖ్యమైన పన్ను గడువు తేదీలను గుర్తు చేయడానికి మీకు సహాయపడు తుంది. ఈ ప్రచారం మార్గనిర్దేశం చేయడానికి, మద్దతు ఇవ్వడానికి, సులభతరం చేయడానికి రూపొందించబడింది' అని ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం తెలిపింది.ఒక ఉదాహరణలో ఒక పన్ను చెల్లింపుదారుడు సెక్షన్ 80జి కింద తగ్గింపును క్లెయిమ్ చేసిన మూడు సందర్భాలను గుర్తు చేసింది. రాజకీయ పార్టీలు లేదా ఎలక్టోరల్ ట్రస్టులకు విరాళాలు ఇచ్చినందుకు పన్ను తగ్గింపులను అనుమతించే నిబంధన ఇది. 80జి సంబంధిత క్లెయిమ్‌లను నిర్వహించడానికి, స్పందించడానికి టాక్స్‌అసిస్ట్ పన్ను చెల్లింపుదారులకు ఎలా సహాయపడుతుందో చూపించడానికి ఆదాయపు పన్ను శాఖ ఈ దృశ్యాలను వివరించింది.తప్పుగా తగ్గింపు క్లెయిమ్ చేస్తే, టాక్స్‌అసిస్ట్ రిటర్న్‌ను సవరించమని లేదా అప్డేటెడ్ ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయమని, బకాయి పన్నులు, వడ్డీని చెల్లించమని లేదా ఏదైనా అదనపు రీఫండ్ తిరిగి ఇవ్వమని సలహా ఇస్తుంది. ఇలాంటి సమాచారాన్ని విస్మరిస్తే పరిశీలనకు లేదా జరిమానాలకు దారితీస్తుందని శాఖ హెచ్చరించింది. పన్ను చెల్లింపుదారుడు నకిలీ లేదా నిజాయితీ లేని రాజకీయ విరాళాలు చేయడం ద్వారా మోసపూరితంగా సెక్షన్ 80జి కింద తగ్గింపును క్లెయిమ్ చేస్తే, ఆదాయపు పన్ను శాఖ దానిని పన్ను ఎగవేతగా పరిగణి స్తుంది. అలాంటి సందర్భాలలో, చట్టపరమైన చర్యను నివారించడానికి టాక్స్‌అసిస్ట్ పన్ను చెల్లింపుదారుని ఆదాయపు పన్ను రిటర్న్‌ను సవరించమని లేదా నవీకరించబడిన రిటర్న్‌ను ఫైల్ చేయమని చెబుతుంది.పన్ను చెల్లింపుదారుడు చట్టబద్ధంగా రాజకీయ పార్టీకి విరాళం ఇచ్చినట్లయితే, ధ్రువీకరణ కోసం అవసరమయ్యే చెల్లుబాటు అయ్యే విరాళం రసీదులు, బ్యాంక్ లావాదేవీల రుజువును ఉంచుకోవాలని టాక్స్‌అసిస్ట్ సూచిస్తుంది. పన్ను చెల్లింపుదారుల సౌలభ్యాన్ని పెంచడానికి ఆదాయపు పన్ను శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నంలో ఇది ఒక భాగం. ఇక ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 158%దీజ% కింద నోటీసులు అందుకున్న వ్యక్తుల కోసం ఫారం ఆన్‌లైన్ సమర్పణ ప్రక్రియను కూడా శాఖ ప్రారంభించింది.

## ఏడాదిలో లక్షకు రూ.6 లక్షలు.. ఇప్పుడు 1 షేరుకు 10 షేర్లు ఫ్రీ..

**హైదరాబాద్-నవభూమి:** స్మాల్ క్యాప్ కేటగిరి, ఫైనాన్సియల్ సర్వీసెస్ సెక్టార్ సంస్థ ఇండో థాయ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ కీలక ప్రకటన చేసింది. కంపెనీ బోర్డు డైరెక్టర్స్ ఇటీవలే సమావేశమై స్టాక్ స్ప్లిట్ చేసేందుకు ఆమోదం తెలిపారు. తాజాగా స్టాక్ స్ప్లిట్ రికార్డు డేట్ నిర్ణయించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రకటనతో కంపెనీ స్టాక్ ఫోకస్ లోకి వచ్చింది. మరోవైపు గత ఏడాది కాలంలో ఈ స్టాక్ ఏకంగా 541 శాతం లాభాన్ని అందించింది. లక్ష పెట్టుబడి పెట్టిన వారికి రూ.6.41 లక్షలకుపైగా అందించింది. స్టాక్ స్ప్లిట్ తర్వాత రూ. 1830 లుగా ఉన్న షేర్ ధర రూ. 183 ల స్థాయికి దిగిరానుంది.కంపెనీ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం.. బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ చేసేందుకు ఆమోదం లభించింది. అంటే ప్రస్తుతం రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉన్న ఒక ఈక్విటీ షేరుని రూ. 1 ఫేస్ వ్యాల్యూ ఉండేలా 10 షేర్లుగా విభజించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. తాజాగా ఈ స్టాక్ స్ప్లిట్‌కి అర్హులైన వాటాదారులని నిర్ణయించేందుకు అవసరమైన రికార్డు తేదీని జూలై 18, 2025గా నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది.ఈరోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో ఇండో థాయ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ షేరు ధర స్వల్ప లాభంతో కొనసాగుతోంది. క్రితం రోజు 2.49 శాతం లాభంతో రూ. 1830 వద్ద ముగియగా.. ఈ రోజు ఈ వార్త రాసే సమయానకి రూ.1845 వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 2200.15 కాగా.. కనిష్ట ధర రూ. 236గా ఉంది. గత వారంలో ఈ షేరు 2 శాతం, గత నెల రోజులల్లో 3 శాతం లాభాన్ని అందించింది. గత ఆరు నెలల్లో 17 శాతం పెరిగింది. గత ఏడాదిలో ఈ షేరు 541 శాతం లాభాన్ని అందించింది. ఇక గత ఐదేళ్లలో చూస్తే 9819 శాతం మేర లాభాలు అందించింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.1 కోటి వరకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 2180 కోట్లుగా ఉంది.ఇండో థాయ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ స్టాక్ బ్రోకింగ్ సేవలతో పాటు ఇతర రకాల ఫైనాన్షియల్ సర్వీసులు అందిస్తోంది. ప్రస్తుతం ఈ కంపెనీ మధ్యప్రదేశ్ లోని ఇండోర్ ప్రధాన కేంద్రంగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ కంపెనీని 1995వ సంవత్సరంలో ప్రారంభించారు.

## లక్ష కోట్లతో ఫీజు రీయింబర్స్‌మెంట్ బ్యాంకు!



హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడంలో సర్కారు విఫలం కావడం, బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చాయి. రూ.లక్ష కోట్ల డిపాజిట్లతో ప్రత్యేకంగా బ్యాంక్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి సూచించాయి. ఈ డిపాజిట్లపై వచ్చే వడ్డీతో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయవచ్చని పేర్కొన్నాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్(ఫతి) ప్రతినిధులు సోమవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రత్యామ్నాయ ప్రణాళికపై ఫతి చైర్మన్ రమేశ్‌బాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇది స్వయం సమృద్ధి ఫీజు ఫండింగ్ స్కీమ్ అని, దీని ద్వారా సర్కారుపై పెద్దగా భారం పడబోదని, రూ.లక్ష కోట్లలో ప్రభుత్వ వాటా పరిమితమని, సీఎస్సార్, కార్పస్‌ఫండ్ వంటి ఇతర మార్గాల ద్వారానే ఎక్కువ నిధులు సేకరించవచని చెప్పారు. లక్ష కోట్ల డిపాజిట్లపై వచ్చే ఏడుశాతం వడ్డీతో ఫీజు రీయింబర్స్ చేయవచ్చని సూచించారు.

సీఎం చైర్మన్‌గా ట్రస్టు.. ప్రత్యేకబ్యాంక్

ఫతి తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వం రిజిస్టర్డ్ ట్రస్టును ఏర్పాటు చేయాలి. సీఎం చైర్మన్‌గా, ఆర్థికశాఖ మంత్రి ప్రధాన కార్యదర్శిగా, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి కోశాధికారిగా, ఇద్దరు మంత్రులు/ఎమ్మెల్యేలు /ఎమ్మెల్సీలు, ప్రతిపక్షపార్టీల నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు/ ఎమ్మెల్సీలు, విద్యాశాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖల కార్యదర్శులు, ఇద్దరు వర్సిటీల వీసీలు, ఇద్దరికి మించకుండా ప్రతిష్ఠత వ్యక్తులు, వందకోట్లకు పైగా విరాళమిచ్చిన దాతలు సభ్యులుగా ఉంటారు. ఈ ట్రస్టు ఆర్బీఐ అనుమతితో ప్రత్యేకంగా బ్యాంక్‌ను ఏర్పాటుచేయాలి. ఈ బ్యాంక్ విద్యార్థులు, విద్యారంగం కోసమే పనిచేస్తుంది. హైదరాబాద్‌లో ప్రధాన బ్రాంచి, జిల్లా కేంద్రాల్లో సబ్‌బ్రాంచీలను ఏర్పాటు చేయాలి. ఈ బ్యాంక్ ద్వారా విద్యారుణాలు, క్రెడిట్‌కార్డులు జారీచేయాలి. బ్యాంక్ నిర్వహణకు ఎస్‌బీఐ సహకారం తీసుకోవాలి. జాతీయ బ్యాంక్‌ల్లో పనిచేసి రిటైర్డ్ అయిన వారిని సిబ్బందిగా నియమించాలి.

నిధుల సమీకరణ ఇలా..

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులు, సీఎస్సార్ ఫండ్స్, కార్పస్‌ఫండ్, దాతల విరాళాలు, పూర్వ విద్యార్థుల విరాళాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల సీఎస్సార్ ఫండ్‌ను డిపాజిట్ల రూపంలో సేకరించాలి. ఉదాహరణకు రాష్ట్రంలో 6 వేల హాస్టళ్లున్నాయి. 500 మంది విద్యార్థులున్న ఒక్కో హాస్టల్ నుంచి రూ.10 లక్షలు, అంతకు మించితే రూ.15 లక్షలు ట్రస్టు బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలి. ఇతర రాష్ట్రాల వర్సిటీ ఆఫ్ క్యాంపస్‌లు, స్టడీ సెంటర్ల నుంచి రూ.15 లక్షలు కార్పస్ ఫండ్‌గా జమచేయాలి. రాష్ట్రంలో అన్ని రకాల స్కూళ్లు కలుపుకంటే 46,702 విద్యాసంస్థలున్నాయి. మరో 2,575 ఉన్నత విద్యాసంస్థలున్నాయి. వీటి నుంచి ఒక ఏడాదికి రూ. 5,557 కోట్లను కార్పస్‌ఫండ్ కింద సమీకరించవచ్చు.

సెస్సుల ద్వారా మరింత సేకరించాలి. మొత్తం అన్ని మార్గాల ద్వారా రూ.లక్షకోట్లు సమీకరించి బ్యాంక్‌లో డిపాజిట్ చేయించాలి. డిపాజిట్‌పై ఏడాదికి రూ.3వేల కోట్ల వరకు వడ్డీ వస్తుంది. ఈ నిధులతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించవచ్చు అని ఫతి సూచించింది. బ్యాంక్‌ను ప్రారంభించిన ఏడాదిలోపు స్వయ సమృద్ధి సాధించవచ్చని, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వమిచ్చే బడ్జెట్‌ను తగ్గించవచ్చని, క్రమంగా ఆర్థిక భారం లేని పథకంగా కొనసాగించవచ్చని పేర్కొన్నది. ఈ ప్రణాళిక అమలుపై ఉన్నతస్థాయి కమిటీ వేసి అధ్యయనం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు ఫతి వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో కార్యక్రమంలో సీఎస్ రామకృష్ణారావు, ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీధర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఫతి ప్రతినిధులు కేవీ రవికుమార్, రాందాస్, రవీందర్‌రెడ్డి,(గీతాంజలి) ప్రదీప్‌రెడ్డి, కొడాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ బుధవారం 09 । జులై । 2025

# శివశక్తి దత్తా మృతికి ఎ.పి. ఉపముఖ్యమంత్రి సంతాపం



శివశక్తి దత్తా మృతికి ఎ.పి. ఉపముఖ్యమంత్రి సంతాపం ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి తండ్రి, రచయిత, చిత్రకారులు శివశక్తి దత్తా మృతికి ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ, 'ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి తండ్రి, రచయిత, చిత్రకారులు శివశక్తి దత్తా కన్ను మూశారని తెలిసి చింతించాను. దత్తా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. కళలు, సాహిత్యంపై ఎంతో అభిమానం కలిగినవారాయన. తెలుగు, సంస్కృత సాహిత్యాలపై పట్టున్న దత్తా పలు చలనచిత్రాలకు గీత రచన చేశారు. పితృ వియోగంతో బాధపడుతున్న కీరవాణికి, ఆయన సోదరులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను' అని తెలిపారు. ఈ నెల 24న విడుదల కాబోతున్న పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు'కు కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

విశేషం ఏమంటే... చిత్రకారుడు, రచయిత అయిన శివశక్తిదత్తా సోలోగా 'చంద్రహాస్' మూవీని డైరెక్ట్ చేశారు. కానీ అంతకంటే ముందే... 1996లో తన సోదరుడు విజేంద్ర ప్రసాద్‌తో కలిసి 'అర్ధాంగి' అనే సినిమాను డైరెక్ట్ చేశారు. ఆనంద్, రవళి ఇందులో జంటగా నటించారు. ముందుగా పాటలు రాసుకుని, కంపోజ్ చేసుకుని, దానికి తగ్గట్టుగా కథను రాసుకున్నట్టు అప్పట్లో వారు తెలిపారు.'అర్ధాంగి' మూవీని వసుధా చిత్ర పతాకంపై ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమాకు ఎం.ఎం. కీరవాణి స్వరాలు సమకూర్చారు.

నవచిత్ర



# టైగర్ బ్యూటీ అల్టీమేట్ అందాల ఫోజ్

సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌తో నటిగా తెలుగు ప్రేక్షకులకు చేరువైన ముద్దుగుమ్మ దేవియాని శర్మ. ఈ అమ్మడు టాలీవుడ్‌లో తన సత్తా చాటడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. వచ్చిన ఏ ఒక్క అవకాశంను చేజార్చుకోకుండా ది బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంది. సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్‌లో స్కిన్ షో చేసేందుకు అవకాశం రాలేదు, అయినా కూడా నటిగా తన ప్రతిభను చూపించింది. పద్దతిగా కనిపించినా అందంగా కనిపించింది. మోడ్రన్ డ్రెస్‌లు వేయకున్నా కూడా చక్కని ఫిజిక్ కారణంగా చీర కట్టులోనూ ఆకట్టుకుంది. మెల్ల మెల్లగా సినిమాలు, సిరీస్‌ల్లో గుర్తింపు దక్కించుకుంటున్న ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఈమధ్య కాలంలో సోషల్ మీడియా ద్వారా దక్కిన గుర్తింపు కారణంగా హీరోయిన్స్‌గా ఆఫర్లు వస్తున్నాయి. అందుకే రెగ్యులర్‌గా దేవియాని శర్మ తన అందమైన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తూ ఉంటుంది. పలు స్కిన్ షో ఫోటోలతో పాటు, కొన్ని వీడియోలను సైతం ఈమె షేర్ చేస్తూ వస్తుంది. ఇప్పుడు కాకున్నా ఇంకొన్నాళ్లకు అయినా తన అందంను ఇండస్ట్రీ వర్గాల వారు గుర్తిస్తారని ఈమె నమ్ముతున్నట్లుగా ఉంది. అందుకే రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలతో ఇన్‌స్టాగ్రామ్‌లో హీట్ పెంచింది. ఈసారి చూపు తిప్పునివ్వకుండా అందమైన పిక్స్ ను షేర్ చేసింది. విజయ్ ఒక కాలు పూర్తిగా పైకి ఎత్తి తన మార్షల్ ఆర్ట్స్ విద్యను ఈ అమ్మడు ఫోటోల్లో చూపించింది. పెద్దగా స్కిన్ షో చేయకున్నా కూడా ఈ ఫోజ్‌కి అంతా ఫిదా అవుతున్నారు. బాబోయ్ మార్షల్ ఆర్ట్స్ ఎక్స్‌పర్ట్స్ కూడా ఈ స్థాయిలో కాలును అంతగా పైకి లేపలేరు కదా అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌తో ఎప్పటికప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తున్న ఈ అమ్మడు మరోసారి అందమైన ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా సోషల్ మీడియాలో చర్చనీయాంశం అవుతుంది. నెట్టింట వైరల్ అవుతున్న ఈ అల్టీమేట్ అందాల ఫోజ్‌కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇంత అందంగా ఉన్న దేవియాని శర్మకు దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. .



# అనుపమ సినిమా.. మోహన్‌లాల్‌ను నిందించారు..



కేంద్రమంత్రి, నటుడు సురేశ్ గోపి మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ నటించిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సెన్సార్ సమస్యతో ఈ సినిమాలకు ఇబ్బందులు ఎదురైన సంగతి తెలిసిందే! ప్రస్తుతం ఈ విషయంలో మాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ వివాదం గురించి తాజాగా నిర్మాత సురేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన 'ఎల్ 2: ఎంపురాన్' చిత్రాన్ని నిందించారు. ఆ సినిమా నుంచే పరిస్థితులు ఇలా మారాయని ఆయన అన్నారు. ఈ సమస్యలు అన్నింటికీ 'ఎల్ 2: ఎంపురాన్' సినిమానే అని ఆరోపించారు. "ఎంపురాన్' సినిమా విడుదల సమయంలో పలు వివాదాలు తెరపైకి వచ్చాయి. దీంతో సెన్సార్ బోర్డ్ దానిని మరోసారి సెన్సార్ చేయాల్సి వచ్చింది. అక్కడే అసలైన సమస్యలు మొదలయ్యాయి. అప్పటి నుంచి ప్రతి సినిమా విషయంలో సెన్సార్ బోర్డు కఠినంగా వ్యవహరిస్తోంది. ఎన్నో సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్నారు. దాని వల్లే ఈ సమస్య. ప్రస్తుతం ఈ టైటిల్ వివాదం న్యాయస్థానంలో ఉంది. టైటిల్‌లో జానకి అనే పేరు కొనసాగించవచ్చా? లేదా? అనేది న్యాయస్థానం నిర్ణయించనుంది. సరైన తీర్పు వస్తుందని ఆశిస్తున్నా" అని నిర్మాత జె.ఫణీంద్రకుమార్ అన్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే..థ్రిల్లర్ కథాంశంతో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా తెరకెక్కింది. సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుందనేది ఉప శీర్షిక. కోర్టురూమ్ డ్రామాగా సాగే ఈ సినిమాకు సెన్సార్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీతాదేవి మరో పేరు జానకి కావడం, సినిమాలో దాడికి గురైన మహిళా పాత్రకు ఆ పేరు పెట్టడం సమంజసం కాదని సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి తెలిపింది. సినిమా పేరు మార్చాలని కోరింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడంలో జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిర్మాతలు కోర్టును ఆశ్రయించారు. ఈ నెల 9న కోర్టు వాదనలు విననుంది. ప్రవీణ్ నారాయణన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఇందులో జానకిగా అనుపమ కనిపించనున్నారు. లాయర్‌గా సురేశ్ గోపి నటించారు.

# ఆ రోజు కోసం నిరీక్షణ

కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడం కాస్త ఇబ్బందిగా ఉందని, ఈ విషయంలో చాలా కష్టపడుతున్నానని చెప్పింది కన్నడ సోయగం రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామకు చేతినిండా సినిమాలున్నాయి. అవన్నీ భారీ చిత్రాలే కావడంతో కుటుంబ జీవితానికి ఏమాత్రం సమయం చిక్కడం లేదట. ముఖ్యంగా తన చెల్లితో కాలక్షేపం చేయడానికి వీలులేకుండా పోయిందని బాధపడిపోతున్నదీ భామ. సెలవు రోజుల్ని మీరు ఎలా గడుపుతారు? అనే ప్రశ్నకు రష్మిక మందన్న బదులిచ్చింది. 'చెల్లి నాకంటే 16 ఏళ్లు చిన్నది. గత ఎనిమిదేళ్లుగా కెరీర్‌లో బిజీగా ఉండటం వల్ల తనతో ఎక్కువ సమయం గడపలేకపోతున్నా. గత సంవత్సరకాలంగా మా ఇంటికే వెళ్లలేదు. స్నేహితులను కూడా కలవలేదు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఏదైనా టూర్‌కి ప్లాన్ చేస్తే తప్పకుండా నన్ను తీసుకెళ్లేవారు. ఇప్పుడు నేను బిజీగా ఉండటం వల్ల టూర్ల గురించి సమాచారం కూడా ఇవ్వట్లేదు. వీకెండ్స్‌లో కూడా పనిచేయడం బాధగా అనిపిస్తుంది. సెలవు తీసుకొని ఫ్యామిలీతో గడిపే సమయం కోసం ఎప్పుడూ ఎదురుచూస్తుంటాను' అని చెప్పింది రష్మిక మందన్న. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా' 'కుబేర' చిత్రాలతో భారీ విజయాలను సొంతం చేసుకున్న ఆమె.. ప్రస్తుతం 'థామ' 'ది గర్ల్‌ఫ్రెండ్' 'మైసా' అనే చిత్రాల్లో నటిస్తున్నది.




# నాని -కీర్తి సురేష్ హ్యాట్రిక్ ఎప్పుడు?



నేచురల్ స్టార్ నాని-కీర్తి సురేష్ కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరిది సక్సెస్ ఫుల్ కలయిక. ఇద్దరు జంటగా తొలిసారి నటించిన నేను లోకల్ భారీ విజయం సాధించింది. అటుపై దసరాతో మళ్లీ చేతులు కలిపారు. ఈ సినిమాతో ఏకంగా వంద కోట్ల క్లబ్లో కి చేరారు. తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన పీరియాడిక్ చిత్రం భారీ మాస్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాతో నాని క్రేజ్ మాస్ లో రెట్టింపు అయింది. కీర్తి కెరీర్ కి ఈ సినిమాలు గొప్ప సక్సెస్ ని అందించినవే. ఆ సినిమా ఫలితాలు ఆశించిన రేంజ్ లో రాలేదు. నానితో మాత్రం కీర్తికి కలిసొచ్చింది. ఈ నేపథ్యంలో ఇద్దరు హ్యాట్రిక్ చిత్రం ఎప్పుడు చేస్తారు? అన్న చర్చ అభిమా నుల్లో మొదలైంది. ఆ కాంబినేషన్ ని మరోసారి తెరపై చూడాలని ప్రేక్షకులు ఆశ పడుతున్నారు. మరి ఆ ఛాన్స్ ఏ దర్శకుడు తీసుకుంటాడో చూడాలి. ప్రస్తుతం లైనప్ లో ఉన్న నాని నటిస్తోన్న ఏ సినిమాల్లోనూ కీర్తి నటించలేదు. నాని నటిస్తోన్న ది ప్యారడైజ్ లో కృతి శెట్టి ఎంపికైంది. మరో నాయిక పేరు కూడా విని పిస్తుంది. ఈ సినిమా అనంతరం నాని ఏ డైరెక్టర్ తో పనిచేస్తాడు? అన్నది ఇంకా క్లారిటీ లేదు. ఆ డైరెక్టర్ అయినా హిట్ కాంబినేషన్ కి కలుపుతాడేమో చూడాలి. కీర్తి సురేష్ కూడా హీరోయిన్ గా బిజీగానే ఉంది. తెలుగు, హిందీ చిత్రాలు చేస్తోంది. అలాగే తమిళ్ లోనూ కొన్ని సినిమాలు చేస్తోంది. రివాల్వర్ రీటాకీర్తి నటిస్తోన్న తమిళ లేడీ ఓరియేంటెడ్ చిత్రం. రఘుతాత తర్వాత కోలీవుడ్ లోనే నటిస్తోన్న మరో ఉమెన్ సెంట్రిక్ చిత్రం కావడం విశేషం. నిజానికి అమ్మడికి కోలీవుడ్ కంటే టాలీవుడ్ లో మెరుగైన మార్కెట్ ఉంది. కానీ ఇక్కడ కంటే అక్కడే ఎక్కు వ అవకాశాలు అందుకోవడం విశేషం. ఇటీవలే కీర్తి సురేష్ నటించిన ఉప్పుకప్పురంబురిలీజ్ అయిన సంగతి తెలిసిందే. కానీ ఈ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ప్రస్తుతం కోలీవుడ్ లోనే కన్నైవెడిఅనే మరో సినిమా కూడా చేస్తోన్న సంగతి తెలిసిందే.

# బిగ్ బాస్ 9 లోకి ఆ జబర్దస్త్ కమెడియన్..?





బిగ్ బాస్ సీజన్ 9ని రెడీ చేసే పనుల్లో టీం రెడీ అవుతుంది. ఇప్పటికే బిగ్ బాస్ సీజన్ 9 లో కామన్ మ్యాన్ కి కూడా ఛాన్స్ ఇచ్చేలా ప్రోమో వదిలారు. 3 నిమిషాల వీడియోతో బిగ్ బాస్ అంటే ఇష్టం ఉండి అందులోకి వెళ్లాలని ఉన్న ఎవరైనా ఈ అవకాశాన్ని వాడుకో వచ్చు. ఐతే ఎంపిక చేసే విధానంలోనే చాలామందిని వడకట్టి తమకు కావాల్సిన క్వాలిటీస్ ఉన్న వారిని ఫైనల్ చేసి హౌస్ లోకి పంపిస్తారు. బిగ్ బాస్ సీజన్ 9 లో మొత్తం 18 మంది కంటెస్టెంట్స్ తో షో మొదలు పెట్టే ఆలోచనలో ఉన్న టీం కామన్ మ్యాన్ కేటగిరిలో ఈసారి ఒకరిద్దరు కాదు ఏకంగా 9 మందిని సెలెక్ట్ చేస్తారని టాక్. ఇక మరోపక్క 9 మంది సెలబ్రిటీస్ కూడా హౌస్‌లోకి వస్తారని తెలుస్తుంది. సీజన్ 9 బిగ్ బాస్ కంటెస్టెంట్స్‌ని కూడా ఇప్పటికే ఓకే చేశారని తెలుస్తుంది. ఇదిలా ఉంటే బిగ్ బాస్ సీజన్ 9లో జబర్దస్త్ కమెడియన్ ఒకరు వస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రతి సీజన్ బిగ్ బాస్ లో జబర్దస్త్ కమెడియన్‌ని ఒకరు కంపల్సరీగా ఉంటారు. ఐతే అక్కడ నుంచి వస్తే మళ్లీ జబర్దస్త్‌కి వెళ్లడం కుదరదని కొందరు చాన్స్ వచ్చినా రాలేదు. కానీ కొందరు మాత్రం జబర్దస్త్ ని వదిలి వచ్చారు. ఇప్పటికే అవినాష్, చలాకి చంటి, ఫైమా, టేస్టీ తేజా ఇలా జబర్దస్త్ నుంచి వచ్చి బిగ్ బాస్ హౌస్‌లో తమ కామెడీతో అలరించారు. ఇక ఇప్పుడు ఆ అవకాశాన్ని ఇమ్మాన్యుయెల్ అందుకుంటున్నాడని తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9లో ఇమ్మాన్యుయెల్ ఎంట్రీ దాదాపు కన్ ఫర్మ్ అంటున్నారు. జబర్దస్త్‌లో తన కామెడీతో ప్రేక్షకులను అలరిస్తూ వచ్చిన ఇమ్మాన్యుయెల్ పాపులారిటీ పెంచుకున్నాడు. ఇక బిగ్ బాస్‌కి వెళ్లి తన కామెడీతో ఆడియన్స్ ని ఆకట్టుకుని చివరి వారం వరకు ఉండాలని చూస్తున్నాడు. ఇంతకీ నిజంగానే జబర్దస్త్ నుంచి ఇమ్మాన్యుయెల్ బిగ్ బాస్‌కి వెళ్తున్నాడా.. అతను అక్కడ నుంచి ఇక్కడకు షిఫ్ట్ ఐతే మళ్లీ జబర్దస్త్ ఛాన్స్ అందుకుంటాడా లేదా అన్నది చూడాలి.

# కోర్ట్ శ్రీదేవి అప్పుడే అక్కడికి వెళ్లిందా?

నాని సమర్పణలో వచ్చిన 'కోర్ట్' ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో అందరికీ తెలిసిందే. ఆ సినిమా విడుదలైనప్పటి నుంచి హీరోయిన్‌గా నటించిన శ్రీదేవి గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. చిన్న వయసు అయినప్పటికీ చక్కగా నటించింది అంటూ చాలా మంది విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. కోర్ట్ సినిమాలోని జాబిల్లి పాత్రకు శ్రీదేవి సరిగ్గా సరిపోయిందని, ఆ పాత్రలో శ్రీదేవి కనిపించకుండా జాబిల్లి కనిపించిందని చాలా మంది ప్రేక్షకుల నుంచి రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియా ద్వారా కొంత గుర్తింపు దక్కించుకున్న శ్రీదేవి 'కోర్ట్' సినిమాతో ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకుంది. ముందు ముందు ఈ అమ్మడు స్టార్ హీరోయిన్‌గా పెద్ద సినిమాలు చేసే అవకాశం ఉందని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగు అమ్మాయిలకు టాలీవుడ్‌లో ఆఫర్లు తక్కువ ఉంటాయి. చాలా అరుదుగా మాత్రమే తెలుగు అమ్మాయిలు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌గా నిలబడ్డ సందర్భాలు ఉన్నాయి. ఆ అరుదైన హీరోయిన్స్ జాబితాలో ఖచ్చితంగా శ్రీదేవి ఉంటుంది అంటూ చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. కోర్ట్ సినిమా తర్వాత ఒకటి రెండు ఆఫర్లు వచ్చినప్పటికీ వాటిని శ్రీదేవి సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం అందుతోంది. ఇండస్ట్రీలో నిలిచి పోయే విధంగా ఉండాలనే ఉద్దేశంతో మంచి పాత్రల కోసం వెయిట్ చేసింది. టాలీవుడ్ నుంచి అలాంటి ఆఫర్ దక్కలేదు కానీ, కోలీవుడ్‌లో ఈ అమ్మడికి అలాంటి ఆఫర్ దక్కిందని తెలుస్తోంది. టాలీవుడ్‌లో కాకుండా కోలీవుడ్‌లో తెలుగు అమ్మాయిలకు ప్రాధాన్యత ఎక్కువ లభిస్తూ ఉంటుంది. అందుకే తెలుగు సినిమాల్లో కంటే తమిళ్ సినిమాల్లో నటించడం ద్వారా కెరీర్‌లో స్టార్‌డం దక్కించుకోవచ్చు. అందుకే కావచ్చు శ్రీదేవి తన తదుపరి సినిమాను తమిళ్‌లో చేస్తుంది. కేజేఆర్ హీరోగా రూపొందుతున్న రెండవ సినిమాలో శ్రీదేవి హీరోయిన్‌గా



ఎంపిక అయింది. నిర్మాతగానూ సినిమాలను నిర్మిస్తూ ఉండే కేజేఆర్ హీరోగా ఎంట్రీ ఇచ్చి చేస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు తాజాగా జరిగాయి. తమిళనాడు సాంప్రదాయాల ప్రకారం ఈ సినిమా పూజా కార్యక్రమాలను నిర్వహించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మినీ స్టూడియోస్ బ్యానర్‌లో రూపొందబోతున్న ఈ సినిమాకు రీగన్ స్టానిస్లాస్ దర్శకత్వం వహించబోతున్నాడు. జిబ్రాన్ సంగీతం అందించబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాతో కోలీవుడ్‌లో శ్రీదేవి మంచి పేరు తెచ్చుకుంటే మరిన్ని సినిమా ఆఫర్లు దక్కడం ఖాయం. కోలీవుడ్‌లో సినిమాలతో హిట్ సాధిస్తే తప్పకుండా టాలీవుడ్‌లోనూ ఈమెకు పెద్ద హీరోలతో నటించే అవకాశాలు వస్తాయి. తెలుగు అమ్మాయి అంజలి కోలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకున్న తర్వాత తెలుగు సినిమా ఇండస్ట్రీలో పెద్ద హీరోల సినిమాల్లో నటించే అవకాశం దక్కించుకున్న విషయం తెల్సిందే. అలాగే ఇప్పుడు శ్రీదేవికి రిపీట్ కానుందా అనేది చూడాలి.

# బ్రియాన్ లారా రికార్డును ఎందుకు బ్రేక్ చేయలేదంటే.. ముల్డర్ ఏం చెప్పాడో తెలుసా?



**బులవాయో-నవభూమి:** జింబాబ్వేతో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తాత్కాలిక కెప్టెన్ వియాన్ ముల్డర్ 367 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. త్రిశతకంతో ఆకట్టుకున్న ముల్డర్.. తృటిలో బ్రియాన్ లారా రికార్డును బ్రేక్ చేసే అవకాశాన్ని వదులుకున్నాడు. టెస్టుల్లో లారా అత్యధికంగా 401 రన్స్ చేశాడు. అయితే ఆ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉన్నా.. ముల్డర్ మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఎందుకు ఇన్నింగ్స్ డిక్లేర్ చేయాల్సి వచ్చిందో చెప్పిండు. బ్రియాన్ లారా మీద ఉన్న గౌరవం వల్లే తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసినట్లు చెప్పాడు. దక్షిణాఫ్రికా తన తొలి ఇన్నింగ్స్‌లో 626 రన్స్ చేయగా, ఫస్ట్ ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 170 రన్స్‌కే ఆలౌటైంది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 51 రన్స్ చేసింది. బ్రియాన్ లారా ఓ లెజెండరీ ప్లేయర్ అని, అతను 410 రన్స్ స్కోర్ చేశాడని, ఆ స్థాయి ఆటగాడి రికార్డును అలాగే ఉంచడం గౌరవప్రదంగా ఉంటుందని ముల్డర్ తెలిపాడు. ఒకవేళ మళ్లీ 400 రన్స్ స్కోర్ చేసే ఛాన్స్ వస్తే ఇలాగే చేయనున్నట్లు చెప్పాడు. తను తీసుకున్న నిర్ణయాన్ని కోచ్ శుక్రి కాన్‌రాడ్‌కు చెప్పినట్లు తెలిపాడు. తాను కూడా అదే చెప్పాడని, ఆ రికార్డు లెజెండ్ వద్దే ఉండనివ్వు అని, నా భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పలేం, కానీ బ్రియాన్ లారా రికార్డు ఆయన ఖాతాకే ఉంటే సరిపోతుందన్నాడు. గతంలో దక్షిణాఫ్రికా ప్లేయర్ హాసీమ్ ఆమ్లా అత్యధికంగా టెస్టుల్లో 311 రన్స్ చేశాడు. ఆ రికార్డును ముల్డర్ బ్రేక్ చేశాడు. 2012లో ఓవల్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమ్లా ఆ స్కోరు చేశాడు. ట్రిపుల్ సెంచరీ చేసిన రెండవ సౌతాఫ్రికా ప్లేయర్‌గా ముల్డర్ నిలిచాడు. అత్యంత వేగంగా త్రిశతకం చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ముల్డర్ 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయగా, వీరేంద్ర సెహ్వాగ్ 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ కొట్టాడు.

# కోహ్లీ ఫ్రెండ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు.. శిక్ష తప్పదా?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్ సెన్సేషన్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు స్టార్ పేసర్ యష్ దయాల్ చిక్కుల్లో పడ్డాడు. అతడిపై ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. తన మీద దయాల్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఘజియాబాద్‌కు చెందిన ఓ యువతి ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి గ్రీవెన్స్ పోర్టల్‌లో అతడిపై ఫిర్యాదు చేసిందా యువతి. దీంతో భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69 కింద కేసు నమోదు చేశారు పోలీసులు. వివాహం, ఉద్యోగం లాంటి తప్పుడు వాగ్దానాలతో మోసం చేసిన ఘటనల్లో ఈ సెక్షన్లను ఉపయోగిస్తారు. ఒకవేళ దయాల్ గనుక నేరం చేసినట్లు రుజువైతే మాత్రం అతడికి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. అలాగే జరిమానా కూడా కట్టాల్సి ఉంటుంది. ఈ కేసులో బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేసిన పోలీసులు.. ఇంకా యష్ దయాల్‌ను విచారించలేదు. త్వరలో అతడ్ని అరెస్ట్ చేస్తారని తెలుస్తోంది. ఆ తర్వాత బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని సమాచారం. కాగా, 2019లో దయాల్‌తో తనకు పరిచయం ఏర్పడిందని, సోషల్ మీడియా ద్వారా అతడ్ని కలిశానని ఫిర్యాదులో పేర్కొంది బాధితురాలు. అప్పటినుంచి తామిద్దరమూ సన్నిహితంగా ఉంటున్నామని, మ్యారేజ్ చేసుకుంటానని హామీ ఇచ్చాడని కంప్లయింట్‌లో రాసుకొచ్చింది బాధితురాలు. బెంగళూరు, ఢిల్లీ, ప్రయాగ్‌రాజ్ సహా కొన్ని ప్రాంతాలకు తీసుకెళ్లి తనతో శారీరక సంబంధాన్ని కొనసాగించాడని ఆమె ఆరోపించింది

నవక్రీడ

# అందుకే 400 వద్దనుకున్నా.. సౌతాఫ్రికా కెప్టెన్ సంచలన వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ-నవభూమి:** టెస్టుల్లో ఆడాలనేది చాలా మంది క్రికెటర్ల కల. ఒకవేళ అరంగేట్ర అవకాశం వస్తే అదరగొట్టాలని చూస్తారు. బ్యాటర్లైతే సెంచరీలతో చెలరేగాలని చూస్తారు. డబుల్ సెంచరీ కొడితే వారి ఆనందానికి హద్దులుండవు. ట్రిపుల్ సెంచరీ మార్క్‌ను అందుకుంటే కెరీర్ కంప్లీట్ అయినట్లు భావిస్తారు. ఇక క్వాట్రపుల్ సెంచరీ (400) చేస్తే ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతారు. అయితే సుదీర్ఘ ఫార్మాట్‌లో కేవలం వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా మాత్రమే ఈ ఫీట్ సాధించాడు. ఎంతో మంది స్టార్ బ్యాటర్లు దీన్ని తిరగరాయాలని అనుకున్నా దరిదాపుల్లోకి కూడా రాలేకపోయారు. అయితే సౌతాఫ్రికా సారథి వియాన్ ముల్డర్ మాత్రం 400 కొట్టే అవకాశం ఉన్నా వద్దనుకున్నాడు. అతడు ఎందుకిలా చేశాడో ఇప్పుడు చూద్దాం..'ఇది చాలా స్పెషల్ ఇన్నింగ్స్. నిజం చెప్పాలంటే నేను డబుల్ సెంచరీ కొడతానని కూడా ఎప్పుడూ అనుకోలేదు. నాకు అలాంటి డ్రీమ్స్ కూడా లేవు. అలాంటిది ఏకంగా ట్రిపుల్ సెంచరీ బాదడం చాలా సంతోషంగా ఉంది. ఈ నాక్ ద్వారా నా జట్టుకు చాలా ప్రయోజనం చేకూరింది. మ్యాచ్‌ను గెలిచే స్థితికి చేరుకున్నాం. సౌతాఫ్రికా ఆడటం మొదలు పెట్టిన కొత్తలో ఈ స్థాయిలో రాణిస్తానని అనుకోలేదు. అయితే సీనియర్ల నుంచి చాలా విషయాలు నేర్చుకొని నన్ను నేను ఎంతో మలచుకున్నా. దిగ్గజం బ్రియాన్ లారా కోసమే నేను 400 వద్దనుకున్నా. ఆయన రికార్డు చాలా ప్రత్యేకం.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**